RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



29 జనవరి 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:204

# ఎక్స్‌పీరియం పార్క్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:**తెలంగాణలో టెంపుల్ టూరిజం, హెల్త్ టూరిజం, ఎకో టూరిజం రంగాలు అభివృద్ధి చెందడానికి రాబోయే కొద్ది రోజుల్లో ఒక విధానం ప్రకటిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు.

ఐటీ, ఫార్మా, మౌలిక సదుపాయాలు, నిర్మాణ రంగాలతో పాటు టూరిజం రంగాలు రాష్ట్రంలో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. వీటిని అభివృద్ధి చేస్తే ఆదాయాన్ని పెంచుకోవడమే కాకుండా రాష్ట్రానికి ఒక గుర్తింపు, గౌరవాన్ని తెస్తాయని అన్నారు.

రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ దేవస్థానం మార్గంలోని ప్రొద్దుటూరు గ్రామంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకున్న ఎక్స్‌పీరియం పార్క్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు.

మంత్రి జూపల్లి కృష్ణారావు , కేంద్ర మాజీ మంత్రి, సినీ నటుడు చిరంజీవి , ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ , సీఎం రమేశ్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్యేలు కాలె యాదయ్య , మల్‌రెడ్డి రంగారెడ్డి తో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులను, దుశ్చర్ల సత్యనారాయణ ను సత్కరించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "రాష్ట్రంలో విద్యార్థినీ విద్యార్థులందరూ తమ తల్లి పేరుతో ఒక్కొక్క మొక్కను నాటి సంరంక్షించేలా కేంద్రం తీసుకున్న జుఎ ౹ావఎ మీఘ ఖవ ఛీఘఎ కార్యక్రమం తరహాలో ప్రభుత్వం త్వరలోనే ఒక విధానం తీసుకొస్తుంది.

తెలంగాణలో సహజ వనరులు ఉన్నా ప్రభుత్వాలు ఇప్పటివరకు హెల్త్, ఎకో, టెంపుల్ టూరిజం రంగాలపై దృష్టి సారించలేదు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అద్భుతమైన ఆలయాలు ఉన్నప్పటికీ టెంపుల్ టూరిజం అభివృద్ధి చెందలేదు.

దేవాలయాలను దర్శించుకోవాలంటే తమిళనాడుకు లేదా ఇతర రాష్ట్రాలకు, ప్రకృతి సంపద, సహజ వనరులను చూడాలంటే మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు, హెల్త్ టూరిజంలో మరెక్కడికో వెళుతున్న పరిస్థితులు ఉన్నాయి.

కవాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కావొచ్చు, నల్లమల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కావొచ్చు, కొల్లాపూర్ అటవీ ప్రాంతంలో కృష్ణా నదీ జలాలు ప్రవహిస్తున్న ప్రాంతం గానీ, అక్కడ మందిరాలు.. ప్రకృతి సహజ వనరులకు కొదవ లేదు. వాటికి ఇవ్వాల్సినంత ప్రాధాన్యతను ఇవ్వలేదు.

వికారాబాద్ ప్రాంతంలో ఎకో టూరిజం అభివృద్ధి



సాధించాలన్న లక్ష్యంతోనే దావోస్‌లో ఒక సంస్థతో ఒప్పందం చేసుకోవడం ద్వారా ప్రభుత్వం ఒక అడుగు ముందుకువేసింది.

ఎక్స్‌పీరియం పార్క్‌ను నిర్మించిన రామ్‌దేవ్ రావు గారిని అభినందిస్తూ, ఇది ఏడాది, ఏడాదిన్నర తర్వాత ఒక అద్భుతమైన పర్యాటక క్షేత్రంగా మారుతుంది. తద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి సాధించడానికి ప్రాతిపదికగా మారుతుంది."

## గ్రేటర్ లో మౌలిక సదుపాయాల కల్పనకు ఫోకస్

### మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**ఉప్పల్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, జనవరి 28: గ్రేటర్ లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఫోకస్ పెట్టినట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వెల్లడించారు. మంగళవారం ఉప్పల్ సర్కిల్ చిలుకా నగర్ వార్డు లో సుమారు రెండు కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మోడల్ గ్రేవ్ యార్డ్ ను డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ లతో కలిసి మేయర్ శంకుస్థాపన చేశారు.

అనంతరం చిలుకా నగర్ లోని పలు కాలనీల సమస్యల పై కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వివరించగా వాటిని డిప్యూటీ మేయర్, అధికారులతో కలిసి సమస్యలను పరిశీలన చేసిన మేయర్ అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా మేయర్ పిస్తా హౌస్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి తో పాటు అక్కడ ఉన్న ఖాళీ స్థలంలో పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బ్యాంకు కాలనీలో ఓపెన్ డ్రైనేజీ స్థానంలో బాక్స్ డ్రైనేజీ పనులకు అంచనా ప్రాతిపదికకు అనుగుణంగా నిధులు మంజూరు కాలేదని, ఇంతకు ముందు ప్రతిపాదించిన అంచనా మేరకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కోరగా, అవసరమైన నిధుల మంజూరుకు నివేదిక పంపాలని జోనల్ ఎస్.ఈ ని మేయర్ ఆదేశించారు.



చిలుకా నగర్ మెయిన్ రోడ్డు పోచమ్మ టెంపుల్ చౌరస్తా వద్ద బోడుప్పల్ మున్సిపాలిటీ నుండి స్ట్రామ్ వాటర్ డ్రైన్, ఇండస్ట్రియల్ స్ట్రామ్ వాటర్ ఓవర్ ఫ్లో నీరు కాలనీలోకి రావడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ వివరించి, ప్రధాన ట్యాంక్ లైన్ నిర్మాణం చేపట్టాలని కోరగా, మేయర్ పరిశీలన చేసి వాటర్ వర్క్స్ ఎండి తో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు. నాచారం చెరువు మత్తడి నుండి ఓవర్ ఫ్లో తో కాలనీలోకి చెరువు నీరు రావడంతో ఇబ్బందులు పడుతున్నట్లు మల్లికార్జున్ నగర్ కాలనీవాసులు మేయర్ కు విన్నవించగా వరద నివారణకు చర్యలు తీసుకోవాలని జోనల్ ఎస్ ఈ ని ఆదేశించారు.



అజాం పూర్ అలకపూరి నార్త్ కాలని వద్ద పార్కు అభివృద్ధి కి చర్యలు తీసుకుంటామని ఓపెన్ జిమ్ ఏర్పాటు తో పాటుగా వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులను ఆదేశించారు. మిస్టాట్ ఎన్ క్లేవ్ నాలా క్రాసింగ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గతంలో ఉన్న క్రాసింగ్ బ్రిడ్జి వరద నీరు నిలిచి దెబ్బతిన్న నేపథ్యంలో ఎత్తయిన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరారు. ఇందిరా నగర్ ప్రస్తుతం ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం తొలగించి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని మేయర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

మేయర్ వెంట డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, జోనల్ ఎస్ ఈ నిత్యానంద, ఉప్పల్ సర్కిల్ డి సి ఆంజనేయులు, జోనల్ జాయింట్ కమిషనర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ అగ్రశ్రేణి కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయి:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



వార్తా 2 లో



# విలేఖరులు కావలెను

ప్రజాబలం దినపత్రికకు తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో 119 అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

బ్యూరోచీఫ్ ఎ.శ్రీనివాస్ 9848384973

ప్రజాబలం దినపత్రిక కార్యాలయం రామ్‌నగర్ హైదరాబాద్.

# ప్రజాబలం

29 జనవరి 2025 బుధవారం


## ఆకాశవాణి తొలి స్వరకర్త

సుప్రసిద్ధ వాగ్గేయకారునిగా, స్వరకర్తగా, గీత రచయితగా, విజయవాడలోని ఆకాశవాణి సంచాలకులుగా రేడియో శ్రోతలకు చిరపరిచితులు. అయన తొలితరం సంగీత దర్శకుల్లో ఒకరు. ఆయన రచించిన వాగ్గేయకార చరిత్ర 20వ శతాబ్దంలో తెలుగులో వచ్చిన గొప్ప పుస్తకాల్లో ఒకటి. 1947 లో దేశం స్వాతంత్ర్యం పొందిన అర్థరాత్రి భారత ప్రధాని సుప్రసిద్ధ ప్రసంగం పూర్తవగానే రజనీ రచించి, స్వరపరచిన 'మాదీ స్వతంత్రదేశం, మాదీ స్వతంత్ర జాతి' టంగుటూరి సూర్యకుమారి గానం ఆసేతుహిమాచలం ప్రతిధ్వనించింది. తొలి స్వాంత్ర్య దినోత్సవం రోజున స్వయంగా రచించి స్వరపర్చిన "జయభేరి, వాయించు నగారా గీతం" మద్రాసు ఆకాశవాణి కేంద్రం నుంచి ప్రసారమయ్యాయి.

ఆ తర్వాత అర్థశతాబ్దం పైగా ఆయన తెలుగునాట లలిత సంగీతమనే ఒక నూతన గాన సంప్రదాయాన్ని సృష్టించి, పెంపొందించి, తానొక వాగ్గేయ కారుడిగా అవతరించడమే కాక, మరెందరో వాగ్గేయకారులకు మార్గదర్శకులుగా ఉన్నారు. 1920 జనవరి 29న పశ్చిమ గోదావరి జిల్లా నిడదోలులో రజనీకాంత రావు జన్మించారు. ఆయన తండ్రి బాలాంత్రపు వేంకటరావు ప్రసిద్ధి చెందిన వేంకట పార్వతీశ కవుల్లో ఒకరు కావడం విశేషం. 1940-41 ప్రాంతంలో ఇరవయ్యేళ్ల నాడు ఆల్ ఇండియా రేడియో సంస్థలో ఉద్యోగంలో చేరగా, నాటి నుండి రిటైరయ్యే వరకూ దేశంలోని వివిధ ప్రాంతాల్లోని కేంద్రాల్లో పనిచేసి 1978లో రేడియో స్టేషన్ డైరెక్టరుగా రిటైరయ్యారు.ఆకాశవాణిలో తొలి స్వరకర్తగా శ్రోతలను అలరించారు. విజయవాడ ఆకాశవాణి కేంద్రానికి జాతీయస్థాయి గుర్తింపు తెచ్చిన వారిలో రజనీకాంతరావు కీలకమైన వారు. అలాగే తొలితరం సంగీత దర్శకుల్లోనూ బాలాంత్రపు కూడా ఒకరు.రజనీ" అని పిలుచుకునే బాలాంత్రపు రజనీ కాంతరావు ఒక వ్యక్తి కాదు, ఆయన ఏదో ఒక కళకే పరిమితం కాదు. ఆయన ఒక రచయిత, వాగ్గేయ కారుడు, రేడియో కళాకారుడు, సినీ పాటల – మాటల రచయిత, సంగీత దర్శకుడు. సంగీతంలో , సాహిత్యంలో, ముఖ్యంగా కవిత్వంలో రజనీది ఒక ప్రత్యేక శైలి. సాధారణత్వం – సంక్లిష్టత, ప్రాచీనత – ఆధునికత, అచ్చ తెలుగు మాటలు – సంస్కృత భూయిష్ట సమాసాలు, అనేక పరస్పర విరుద్ధ విషయాలు అయన కవిత్వంలో పదబంధాల్లో చోటు చేసుకున్నాయి. ప్రయోగాలు – సంగీత రూపకాలు, యక్షగానాలు, నాటికలు, సంగీత శిక్షణ, ఉష‌శ్రీ గారి ధర్మ సందేహాలు, ఈ మాసపు పాట, బావగారి కబుర్లు, ఇంకా ఎన్నో కార్యక్రమాల రూపకర్త ఆయన. వీటికి సంబంధించిన రచనలు చేయడం, బాణీలు సమకూర్చడం ఒక ఎత్తు, వాటిని గాయనీ గాయకులతో, వాద్య బృందంతో నిర్వహించడం మరొక ఎత్తు, రేడియో కోసం రచయిత గుడిపాటి వెంకటాచలంను అయన చేసిన ఇంటర్వ్యూ ఈ నాటికి కూడా అపురూపమైనదిగా పరిగణిస్తారు. ఆలిండియా రేడియో లలిత సంగీత విభాగాన్ని తన ప్రతిభతో సుసంపన్నం చేశారు. రజనీ రచించి, స్వరపరిచిన అనేక కృతులు తెలుగు వారి సాంస్కృతిక, సంగీత రంగాల్లో నిలిచి పోయాయి. ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ తన సంగీతంలో లిరిసిజం రజనీ ప్రభావమేనన్నారు. లలిత సంగీతానికి, తెలుగు సాహిత్యానికి మధ్య సంబంధాన్ని నెలకొల్పి, దానికి రూపకల్పన చేసిన గొప్ప సంగీత కారులుగా ఘంటసాల వెంకటేశ్వరరావు, సాలూరి రాజేశ్వరరావులతో పాటు రజనీకాంతరావు తెలుగు సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు.ఠాగూర్ అకాడమీ రత్న – రవీంద్రనాథ్ ఠాగూర్ 150 జయంతి సందర్భంగా సంగీత నాటక అకాడమీ ప్రదానం, కళాప్రపూర్ణ – ఆంధ్ర విశ్వ విద్యాలయం 1981 లో బహుకరించిన గౌరవ డాక్టరేట్, కళారత్న అవార్డు – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007 లో ఇచ్చిన పురస్కారం, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం – 1961. ఆంధ్ర వాగ్గేయకారుల చరిత్ర ఉత్తమ పరిశోధనా గ్రంథానికి ,ప్రతిభా మూర్తి జీవితకాల సాఫల్య బహుమతి – అమెరికాలోని అప్పజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి పురస్కారం, నాథ సుధార్ణవ – మదరాసు మురళీరవళి ఆర్ట్ అకాడమీ, పుంభావ సరస్వతి, నవీన వాగ్గేయకార, 2008లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారాలు ఆయనకు లభించాయి. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, రజనీకాంతరావు 2018, ఏప్రిల్ 22 ఆదివారం రోజున మరణించాడు

## ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య నిష్ణాతులైన అధ్యాపకులతో బోధన

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి** కరీంనగర్ ప్రభుత్వ కళాశాలల్లో నిష్ణాతులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందుతోందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ఏర్పాటుచేసిన సోషల్ సైన్స్ ప్రదర్శనశాలను కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన ఫెరియో ఫెస్టా, కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ మహిళా కళాశాలలో 2700 మంది విద్యార్థినిలు అభ్యసించడం గొప్ప విషయం అన్నారు. వీరంతా విజయం సాధించి వివిధ రంగాల్లో స్థిరపడాలని, తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఆర్థికంగా బాగుంటేనే మంచి చదువు చదవగలమని భావనను విడనాడాలని అన్నారు. ప్రభుత్వ రంగంలో అన్ని రకాల సౌకర్యాలతో కూడిన విద్య అందుబాటులో ఉందన్నారు. జిల్లా యంత్రాంగం తరపున కళాశాలకు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఇంటర్ విద్యార్థులు ప్రభుత్వ మహిళా కళాశాల ప్రాంగణాన్ని సందర్శించేలా చూడాలని బాలికల అభివృద్ధి అధికారి కృపారాణిని ఆదేశించారు.

అనంతరం కళాశాలలో డిపార్ట్మెంట్ వారీగా ఏర్పాటు చేసిన తరగతి గదులను, ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శన ఆకట్టుకుంది. ఎన్. సి.సి విద్యార్థులు కలెక్టర్ కు గౌరవ వందనం చేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ప్రిన్సిపాల్ టీ.భాగ్యలక్ష్మి, ఎన్సిసి డాక్టర్ లెఫ్టినెంట్ ఆయేషా షేక్, అధ్యాపకులు, వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని విశ్వసించని గద్దర్‌కు పద్మ పురస్కారం ఎలా ఇస్తారు?

### రాజీవ్‌ను చంపిన వారికి పద్మ పురస్కారం ఇవ్వమంటారా రేవంత్? గద్దర్‌ను ఎల్‌టీటీఈ ప్రభాకరన్, నయీమ్‌తో పోల్చిన విష్ణువర్ధన్‌రెడ్డి..



అమరావతి జనవరి 28 ( తెలంగాణ ఉద్యమ నాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గద్దర్‌ను ఎల్‌టీటీఈ ప్రభాకరన్, నయీమ్‌తో పోల్చిన విష్ణువర్ధన్‌రెడ్డి.. రాజ్యాంగాన్ని విశ్వసించని గద్దర్‌కు పద్మ పురస్కారం ఎలా ఇస్తారు? అని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ పురస్కారాలకు తెలంగాణ నుంచి పలువురు ప్రముఖుల పేర్లతోపాటు గద్దర్ పేరును కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్స్ చేసింది. కానీ, కేంద్రం మాత్రం.. గద్దర్ తోపాటు ఎవరికీ అవార్డును ప్రకటించలేదు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర సర్కార్ సిఫార్స్ చేసిన ఒకరికీ కూడా అవార్డు ఇవ్వకపోవడంతో స్పందించిన సిఎం.. కేంద్రం తెలంగాణకు అన్యాయం చేసిందని మండిపడ్డారు.తెలంగాణ కోసం పోరాడిన గద్దర్ లాంటి వాళ్లకు అవార్డు దక్కకపోవడంపై సర్వత్రా చర్చ జరుగుతున్న నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల బీజేపీ నాయకులు గద్దర్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. గద్దర్ మావోయిస్టుకు చెందిన లీడర్ అని, గద్దర్ కుమార్తె కాంగ్రెస్‌లో ఉన్నారని, గద్దర్‌కు పద్మ పురస్కారం ఇవ్వాలా? అంటూ విష్ణువర్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. రాజీవ్‌ను చంపిన వారికి పద్మ పురస్కారం ఇవ్వమంటారా రేవంత్? అని అన్నారు.ఇక, కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా గద్దర్ కు పద్మ అవార్డు ఇవ్వమని తేల్చి చెప్పారు. ఆయన భావాజాలం ఏంది?.. ఆయన వల్ల ఎంతో బీజేపీ కార్యకర్తలను నక్సలైట్లు చంపారని.. అలాంటి వ్యక్తికి పద్మ అవార్డు ఇవ్వమని బండి సంజయ్ స్పష్టం చేశారు. దీంతో బీజేపీ నాయకులపై కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలతోపాటు తెలంగాణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మనం ప్రజా సేవకులం..ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం

**సమస్యల పరిష్కారమే మనందరి అజెండా కావాలి.**

**కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దు .**

**కొత్త చెరువు లో నిర్వహించిన సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి**




కొత్త చెరువు:28 ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాలకులు, అధికారులు కలిసికట్టుగా ప్రజా సేవకులుగా పనిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం మనం జవాబుదారీగా పని చేద్దామన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కోసం కార్యాలయం వద్దకు వస్తే వాటి పరిష్కారానికి తగిన మార్గం చూపాలే కానీ అదేపనిగా కార్యాలయం చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దని సూచించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న కొత్తచెరువు ప్రధాన పట్టణంగా మారింది. కొత్తచెరువు పట్టణంలో ప్రధాన సమస్యలైన డ్రైనేజీ సిసి రోడ్లు వీధిలైట్లు త్రాగునీరు ఇండ్ల స్థలాలు విద్యుత్ సమస్య ఎక్కువగా ఉన్నాయి. వీటి పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు ముఖ్యంగా కొత్తచెరువు ప్రజల రాక పోకలకు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం అసౌకర్యంగా ఉందని తెలిపారు వీటి స్థానంలో రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణం కోసం కేంద్ర రైల్వే సహాయం మంత్రి సోమన్న గారిని స్వయంగా ఈ ప్రాంతానికి పిలిపించి ప్రజల సమస్యను విన్నవించామన్నారు .అతి త్వరలో వాటి పరిష్కారానికి తగిన నివేదికలు వెంటనే ఇవ్వాలని సంబంధిత రైల్వే అధికారులకు మంత్రి సోమన్న గారు ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రజలకు వెల్లడించారు.

కొత్తచెరువు ప్రధాన పట్టణం కావడం వల్ల ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని, వీటికి పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకి విన్నవించారు.

కొత్తచెరువు పట్టణ మీదుగా రెండు జాతీయ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం టెండర్లు పిలిచిందని గుర్తు చేశారు తాడిపత్రి బత్తలపల్లి ధర్మవరం కొత్తచెరువు మీదుగా జగరాజుల పల్లి వద్ద జాతీయ రహదారికి అనుసంధానం కానుంది. అలాగే పావుగడ మడకశిర పెనుగొండ కొత్తచెరువు బుక్కపట్నం జాతీయ రహదారిలోకి మరో మార్గం అనుసంధానం కానుందని తెలిపారు. దీనివల్ల రోడ్ల విస్తరణతో పాటు ఈ ప్రాంతంలో ఫ్లై ఓవర్ వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయని తెలిపారు.

అక్రమ నిర్మాణాలు తొలగిస్తాం... కొత్తచెరువు పట్టణంలో ప్రధాన రోడ్లపై విస్తరించిన అక్రమ కట్టడాలతో పాటు పలు కాలనీ వీధుల్లో డ్రైనేజీలను ఆక్రమించిన వాటిని తక్షణం తొలగించాలని రెవెన్యూ, పోలీస్ సహకారంతో పంచాయతీ అధికారులు తొలగించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

## ప్రపంచ అగ్రశ్రేణి కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయి:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**తెలంగాణ ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానం, నిర్దిష్టమైన ప్రణాళిక కలిగి ఉన్న కారణంగా ప్రపంచ అగ్రశ్రేణి కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ ప్రభుత్వంపై విశ్వాసం, నమ్మకంతో పెట్టుబడులు పెట్టడం ద్వారా వ్యాపార విస్తరణతో పాటు ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడానికి ముందుకొచ్చిన సంస్థలకు ముఖ్యమంత్రి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు.

సింగపూర్‌తో పాటు ప్రపంచ ఆర్థిక సదస్సు దావోస్ వేదికగా పెట్టుబడులకు సంబంధించి కుదిరిన ఒప్పందాలపై ముఖ్యమంత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మీడియాకు వివరించారు. ముఖ్యమంత్రి తో దావోస్ పర్యటనలో పాల్గొన్న ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , జూపల్లి కృష్ణారావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ధనసరి సీతక్క , పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. ఓపెన్ యాక్సెస్ విధానంతో తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ఎనర్జీ పాలసీతో పెట్టుబడులను ఆకర్షించగలిగాం. డేటా సెంటర్లకు సంబంధించిన వాటిల్లోనే లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు ముందుకొచ్చాయి.

సాధారణంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే విధి విధానాలను బట్టి పెట్టుబడులు వస్తాయి. పెట్టుబడులకు అవసరమైన అనుమతుల విషయంలో తీసుకొచ్చిన సరళీకృత విధానాల వల్ల పెట్టుబడులతో ముందుకొచ్చారు. దాదాపు 1 లక్షా 80 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులను రాష్ట్ర ప్రభుత్వం ఆకర్షించింది.

పజా ప్రభుత్వం ఏర్పడిన 13 నెలల కాలంలో ఇప్పటివరకు సాధించిన విజయాల్లో ఈ పెట్టుబడుల సాధన విజయమే అత్యంత కీలకమైంది. కొందరు తెలంగాణ ప్రభుత్వం మీద, హైదరాబాద్ నగరంలో పెట్టుబడుల మీద అపోహలు, అనుమానాలు సృష్టిస్తూ విషప్రచారం చేస్తున్నారు. తద్వారా పెట్టుబడులను అడ్డుకోవాలని, రాష్ట్ర ఆర్థిక మూలాలను దెబ్బతీయాలను కుట్రలు పన్నారు. ఆయా కంపెనీలు తెలంగాణ ప్రభుత్వం పట్ల సంపూర్ణమైన విశ్వాసం ప్రకటించడంతో వారి కుట్రలు విఫలమయ్యాయి.

పెట్టుబడులకు వేగంగా అనుమతులు మంజూరు చేయడంతో పాటు అవసరమైన చోట భూ కేటాయింపులు గానీ, పరిపాలన అనుమతులు ఇవ్వడం ద్వారా గానీ ఆ సంస్థలను ప్రోత్సహిస్తాం. ఆ సంస్థల పెట్టుబడుల ద్వారా రాబోయే కాలంలో తెలంగాణ సమాజానికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందివ్వాలన్న ఆలోచన ప్రభుత్వానిది.

తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. భవిష్యత్తులో అత్యధిక ఆదాయం కలిగిన రాష్ట్రంగా మారాలి. వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీకి తీసుకెళ్లాలని నిరంతరం కృషి చేస్తున్నాం. భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం.

దావోస్ పర్యటనే కాకుండా సింగపూర్ ప్రభుత్వంతో కూడా స్కిల్స్ డెవలప్‌మెంట్‌లో ఒప్పందం చేసుకున్నాం. అది భవిష్యత్తులో మన సాంకేతిక నైపుణ్యాన్ని వేగంగా పెంపొందించడానికి ఉపయోగపడుతుంది. ఇవన్నీ కూడా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు.

అమెజాన్, సన్ పెట్రోకెమికల్స్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్ సీఎల్... ఇలా అనేక ప్రముఖ సంస్థలు ఒప్పందాలు చేసుకుంటే కొందరు లేకితనంతో అజ్ఞానంతో మాట్లాడుతున్నారు. ఆయా కంపెనీలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలపై ఎవరైనా వెరిఫై చేసుకోవచ్చు.

తెలంగాణకు పెట్టుబడులు వస్తున్నప్పుడు స్వాగతించడానికి ఇష్టం లేనివారు మౌనంగా ఉండండి. ఏ ఏ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నామో జాబితా, ఫోటోలు అన్నీ బహిరంగంగానే ఉన్నాయి. అటెన్షన్ సీకింగ్ డిజార్డర్ జబ్బుతో బాధపడుతున్న వారు చెబుతున్నది నిజమా. ప్రభుత్వం చెబుతున్నది నిజమా పరిశీలించుకోవచ్చు.

కీలకమైన ఈ నిర్ణయాలను యువతకు ముఖ్యంగా ప్రజలకు చేరవేయాల్సిన, చేరవేస్తున్న మీడియాకు ముఖ్యమంత్రి గారు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# గిరిజన జాతర నాగోబా నేపథ్యం

నాగోబా జాతర ప్రపంచంలోని అతి పెద్ద గిరిజన జాతరల్లో ఒకటి. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నాగోబా జాతరలో సర్పజాతిని పూజించడమే ఈ పండగ ప్రత్యేకత. ఈ అమావాస్య రోజు తమ ఆరాధ్య దైవమైన నాగోబా (శేష నారాయణమూర్తి) పురివిప్పి నాట్యమాడు తాడని గిరిజనుల నమ్మకం. అమావాస్య నాడు సరిగ్గా సాయంత్రం ఏడు గంటల నుంచి రాత్రి పన్నెండు గంటల మధ్య కాలంలో గిరిజన పూజారులకు తమ ఆరాధ్య దైవం ఆదిశేషువు కనిపిస్తాడనీ, వారందిం చే పాలు తాగి ఆశీర్వదించి అదృశ్య మవుతాడని గిరిజనులు విశ్వసి స్తారు. ఆదిమ గిరిజనుల్లో మేస్రం వంశీయుల ఆరాధ్యదైవం నాగోబా గోండుల దేవత. నాగోబా దేవాల యం ఆదిలాబాద్‌కు 40 కిలోమీటర్ల దూరంలో ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ దగ్గర కెస్లాపూర్ గ్రామంలో ఉంది. కెస్లాపూర్‌లో జరిగే ఈ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించింది. కెస్లాపూర్ జనాభా 400కు మించదు. కాని పండగ నాడు లక్షలాది మందితో అది జనా రణ్యంగా మారుతుంది. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 4 వరకు నిర్ణీత రోజుల పాటు గిరిజ నులు ఈ పండుగ జరుపు కుంటారు. ఏటా పుష్యమాస అమావాస్య రోజున జాతర ప్రారంభ మవుతుంది. నాగోబాను కొలిస్తే పంటలు బాగా పండుతాయని, శాంతి విరాజిల్లుతుందని, రోగాలు మటుమాయమ వుతాయని గిరిజనుల నమ్మకం. నాగోబా చరిత్రను గోండు గిరిజనులు రకరకాలుగా చెప్పు కుంటారు. పూర్వం మేస్రం కుటుంబానికి చెందిన నాగాయి మోతి రాణికి నాగేంద్రుడు కలలో కనిపించి సర్పం రూపంలో ఆమె గర్భాన జన్మిస్తానని చెప్పాడని, ఆ కల నిజమైందని గోండుల నమ్మకం. సర్పరూపంలోని నాగేంద్రునికి తల్లి అంటే రాణి తన తమ్ముడి కూతురు గౌరీతో వివాహం జరిపించింది. అత్త ఆజ్ఞ మేరకు గౌరి భర్తను బుట్టలో పెట్టుకొని గోదావరికి ప్రయాణం కాగా, ఒకచోట పాము ఉడుం రూపంలో కనిపించగా ఆ ఊరు ఉడుంపూర్రైందని చెపుతారు. ఆ తరువాత గౌరి ధర్మపురి వద్ద గోదావరిలో స్నానం చేయడానికి వెళ్లగా ఆమెను చూసి నాగేంద్రుడు మనిషి రూపంలోకి మారాడని, అయితే పేరు ప్రతిష్ఠలు కావాలో, సంప్రదాయం కావాలో తేల్చు కోమ నగా గౌరి సంప్రదాయాలను లెక్క చేయక పోవడంతో తిరిగి పాముగా మారాడని కథ. ఆ తరువాత ఉడుంపూర్ నుంచి గరిమెల వరకు అతనికోసం వెతికిన గౌరి గోదావరి లోనే సత్యవసి గుండంలో కలిసి పోయిందని, నాగేంద్రుడు ఆమె వెంట ఉంచిన ఎద్దు రాయిగా మారిందని భక్తుల విశ్వాసం.

ఆ తరువాత పెళ్ళి అయిన ప్రతి జంటకు నాగేంద్రుడి సన్నిధిలో పరిచయం చేయాలని (పేథికొరి యాక్) చెప్పి నాగేంద్రుడు కెస్లాపూర్ గుట్టల్లోకి వెళ్లిపోయాడని చెప్పుంటారు. అదే కెస్లాపూర్ గ్రామంగా మారి పోయింది. నాగేంద్రుడు వెళ్లిన గుట్ట వద్ద నాగోబా దేవాలయాన్ని నిర్మిం చారు. ప్రతి ఏటా పుష్య మాసం అమావాస్య రోజున నాగేంద్రుడు ప్రత్యక్షమ వుతాడని గిరిజనుల నమ్మకం. నాగోబా దేవతకు పూజలు మేస్రం వంశీయులే నిర్వహిస్తారు. మేస్రం వంశం కింద 22 తెగలు వస్తాయి. ఏడుగురు దేవతలను కొలిచే వారంతా మేస్రం వంశీయుల కిందికి వస్తారు. మడావి, మర్సకోల, పుర్క, మేస్రం, వెద్మ, పంద్రా, పుర్వేత ఇంటి పేర్లు గలవారంతా మేస్రం వంశంలో వస్తారు. వృత్తుల ఆధారంగా 17 శాఖలుగా చీలిన మోస్త్రం వంశస్థులలోని కటోడా దివాకర్ గారికి , ఘాడియా సంకేపాయిలర్ వాడే శాఖల వారు కేస్లాపూర్ జాతరకు 16 రోజుల ముందు పుష్యమాస పౌర్ణమికి ఒక రోజు ముందు తమ కులదైవాన్ని పుష్య అమావాస్య రోజున అభిషేకించడానికి పవిత్ర గోదావరి జలం తేవడానికి కాలినడకన బయలుదేరి వెళతారు. కేస్లాపూర్‌కు సుమారు వంద కిలో మీటర్ల దూరంలో ఉన్న కలమడుగు మండలం సమీపాన ఉన్న గోదావరి నదిలో హస్తమడుగు వరకు అరణ్యం గుండా నడచి వెళ్లి గోదావరి జలం కలశంతో తీసు కుంటారు. హస్తమడుగులో గిరిజనుల పూర్వులు స్నానం చేస్తుండగా నాగదేవత ప్రత్యక్ష మయి దర్శన మయిందనే నమ్మకంతో అక్కడి జలాన్ని పవిత్ర జలంగా గిరిజనులు భావిస్తుం టారు. పుష్య పౌర్ణమినాడు మేస్రం వంశీయులు 20 మంది గిరిజనులు వెంటరాగా కొత్త కుండలతో కడెం మండలం లోని గొడిసిర్యాల పరిసర ప్రాంతాల్లో ప్రవహిస్తున్న గోదావరి జలాన్ని తీసుకు వచ్చేందుకు బయలు దేరుతారు. దీంతో జాతర ప్రారంభమైనట్టే. ఆ జలాన్ని తీసుకు రావడానికి కెస్లాపూర్ నుంచి గోదావరి దాకా కాలినడకన 80 కిలోమీటర్లు వెళ్తారు. కెస్లాపూర్ చేరుకొని జాతర ప్రాంగణంలోని గిరిజనులు చెప్పుకునే ప్రాశస్త్యం గల మర్రిచెట్టు కింద విడిది చేసి అమావాస్య రోజు రాత్రి నాగోబాకు కొత్త కుండల్లో గోదావరి నుంచి తెచ్చిన నీళ్లతో అభిషేకం చేస్తారు. తరువాతే క్షీరాభిషేకం చేసి గిరిజన ఆచారాల మేరకు పూజలు నిర్వహిస్తారు. జాతరకు వచ్చే మేస్రం వంశీయులు వేలాది మంది ఉన్నా వారు వంట చేసుకునేది మాత్రం 22 పొయ్యిల మీదే. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రహరీ గోడ లోపల, గోడకు చుట్టూ దీపాలు వెలిగించేందుకు ప్రత్యేక అరలు (దుగుడు) ఉన్నాయి. ఆ దీపాల కాంతుల వెలుగులో 22 పొయ్యిల్లో మేస్రం వంశీయుల వంతుల వారిగా వంటలు చేసుకుంటారు. మిగితా జాతుల వారు ఎక్కడైనా వంట చేసుకోవచ్చు. ఇచ్చోడ మండలం సిరికొండలోని గుగ్గిల్ల వంశీయులు మాత్రమే నాగోబా కోసం కుండలు తయారు చేయడం ఆచారంగా వస్తోంది. పుష్యమాసంలో నెలవంక కనిపించిన తరువాత మెస్రం వంశీయులు ఎడ్ల బండ్లలో సిరికొండకు వస్తారు. అక్కడి గుగ్గిల్ల వంశస్థుడైన కుమ్మరి ఇళ్ళకు వెళ్లి, కుండలు తయారు చేయాలని కోరుతారు. వంటల కోసం రెండు పెద్ద కుండలు, (కాగులు), వాటిపై కప్పిపెట్టేందుకు పాత్ర (చిప్పలు), దీపాంతలు, నీటికుండలు కలిపి తయారీకి ఆర్డర్ ఇస్తారు. మేస్రం వంశీయులు ఈ కుండల్లోనే గంగా జలాన్ని తీసుకురావడమే కాకుండా, వంట చేసి జాతరలో భక్తులకు భోజనం పెడతారు. కేస్లాపూర్‌కు ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని ఇంద్రవెల్లిలో ఆగి, అక్కడ వెలిసిన ఇంద్రాదేవికి సామూహికంగా పూజలు జరుపుతారు. ఇక్కడి నుంచి కేస్లాపూర్ చేరి ఆలయానికి కొద్ది దూరంలో ఉన్న మర్రిచెట్టు కింద నాలుగు రాత్రులు, ఒక పాకలో మూడు రాత్రులు సామూహిక పూజలు జరిపి కేస్లాపూర్ మందిరానికి వాయిద్యాలతో ఊరే గిస్తూ తెచ్చి ఆలయం వద్ద ఉన్న మర్రి చెట్టుపై పవిత్ర జలకలశం భద్రపరిచి, పది కిలోమీటర్ల దూరం లోని సిరికొండ చేరుకుంటారు. సరిగ్గా పుష్య అమావాస్య రోజున కలశం భద్ర పరిచిన మర్రిచెట్టు దగ్గర బావినీరు మట్టి కలిపి ఒక పుట్టను తయారు చేసి ఆలయం పక్కన ఉన్న పూల మందిరాన్ని ఆ మట్టితో అలికి అమావాస్య అర్థ రాత్రి కలశంలో ఉన్న జలంతో ఆలయంలో ఉన్న నాగదేవతను అభిషేకిస్తారు. గోదావరి నదినుంచి తెచ్చిన జలంతో నాగోబా విగ్రహాన్ని శుభ్ర పరుస్తారు.

ఆలయాన్నంతా శుద్ధి చేస్తారు. బాజా భజంత్రీలతో ఆలయ ప్రాంగణంలో పూజా కార్యక్రమాలకు నిర్వహిస్తారు. ప్రత్యేక పూజ సమయంలో మొలకెత్తిన నవ ధాన్యాలను తెస్తారు. ఒక రాగి చెంబులో పాలను తీసుకుంటారు. నవ ధాన్యాలు, మొలకలు, పాలు అన్నిటికీ ఒక కొత్త రుమాలుతో కప్పి పుట్టపైన ఉంచుతారు. పుట్టమీది రుమాలు ‘పైకెత్తినట్లు’ కనిపిస్తే పూజా కార్యక్రమాలను ఆరంభిస్తారు. ఇప్పటికీ నాగ దేవుడు రాగి చెంబులోని పాలు తాగు తాడనే విశ్వాసం వారిలో ఉంది. మెస్రం వంశస్థుల్లో వివాహమైన నూతన వధువులను తప్పక కేస్లాపూర్‌లో నాగోబా దేవుని వద్దకు తీసుకెళతారు. ఆమె చేత ఆ దేవునికి పూజ చేయించి వధువును పరిచయం చేస్తారు. దీన్నే ‘భేటింగ్ కీయ్‌వాల్’ అంటారు. వధువులు ఇంటి నుంచి ఎడ్లబండి వెనుక వెదురు బుట్టలో పూజ సామాగ్రిని ఉంచుకుని, కాలినడకన బయలు దేరతారు. కేస్లాపూర్‌లోని నాగోబా గుడిని చేరుకుంటారు. పరిచయం చేయాల్సిన వధువులను ‘భేటి కొరియాడ్’ అని పిలుస్తారు. పూజలకు ముందు నాగోబా దేవుని దగ్గరకు వారిని తీసుకెళ్లి పరిచయం చేస్తారు. అక్కడి నుంచి శ్యాంపూర్ లోని (బోడుందేవ్) జాతర అయ్యాక ఎవరి గృహాలకు వాళ్లు వెళతారు. గతంలో మారుమూల గ్రామాలకు ఎలాంటి సౌకర్యాలు లేవు. నాగరి కులంటేనే ఆదివాసులు పరుగెత్తే వారు. గిరిజనుల వద్దకు అధికారు లెవరు వెళ్లేవారు కాదు. అప్పుడే భూమి కోసం, విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి కొమురం భీం మరణించాడు. ఈ సంఘటనతో ఉలిక్కిపడ్డ నిజాం ప్రభువులు గిరిజన ప్రాంతాల పరిస్థి తులు, గిరిజనుల స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు ప్రముఖ మానవ పరిణామ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హైమన్‌డార్ఫ్ ను ఆదిలాబాద్ జిల్లాకు పంపగా, కొండలు, కోనలు దాటి వచ్చే గిరిజనుల సమస్యలను తెలుసు కొని పరిష్కరించేందుకు జాతరలో దర్బార్‌ను ప్రొఫెసర్ 1942లో మొదట నిర్వహించాడు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. జాతర చివరి రోజున జరిగే ఈ దర్బార్‌కు గిరిజన పెద్దలు, తెగల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతూ ఉంటారు.

ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మండలం కెస్లాపూర్‌లో జనవరి 28 నుంచి 8 రోజుల వరకు నిర్వహించ నున్నారు. మెస్రం వంశీయుల పీఠాధిపతి వెంకట్‌రావ్ పటేల్, పెద్దలు చిన్ను పటేల్ ఆధ్వర్యంలో సంప్రదాయ పూజలు, కార్యక్ర మాలు, మెస్రం వంశీయులు నిర్వహించే మహా పూజలతో పాటు రోజువారీ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో వార్తాపత్రికలు!

ఉదయం తలుపులు తెరవగానే వార్తాపత్రిక శుభోదయం అంటూ ముడిచుకుపోయి పలకరిస్తుంది. ప్రతి రోజు ఉదయం వార్తల విందును వడ్డిస్తుంది. దినపత్రిక చూడని రోజు ఏదో తెలియని వెలితి వెంటాడుతుంది. వార్తాపత్రిక రాని వేళ మనసు నిలవదు, దినచర్య సజావుగా సాగదు. కాఫీ చప్పరిస్తూ పేపర్ చదివితే ఆ మజానే వేరు. దినపత్రిక ఉషోదయాన చదవడమనే అలవాటు ఉన్న వారు ఎందరో. ప్రజాస్వామ్య సౌధానికి, పార్లమెంటరీ వ్యవస్థకు 4వ పిల్లర్‌గా పిలువబడే మీడియా నేడు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నది. ఇలాంటి పలు రకాల మీడియాల్లో వార్తాపత్రికలు ప్రముఖంగా నిలబడుతూ ప్రతి దినం ప్రపంచ వార్తలను మన కళ్ల ముందు ఉంచుతాయి. దేశ గళాలుగా పత్రికలు నిలుస్తున్నాయి. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య పటిష్టమైన వారధిగా పత్రికలు సేవలు చేస్తున్నాయి. అవినీతిని బయట పెట్టడం, అక్రమార్కుల భరతం పట్టడం, సమ్మిళిత అభివృద్ధికి ఉత్ప్రేరకంగా నిలవడం, పేదల పక్షాన నిలబడి పోరాడడం లాంటి ప్రధాన కర్తవ్యాలను నిర్వహిస్తున్న వార్తాపత్రికల మనుగడను నేటి డిజిటల్ సాంకేతిక వేదికలు మసకబార్చుతున్నాయి. భావ ప్రకటన స్వేచ్ఛకు ప్రతిరూపంగా వార్తాపత్రికలు నిలవాలి. నేటి ఆధునిక భారతంలో వార్తాపత్రికలు ప్రభుత్వాలకు వంత పలకడం, ఏదో ఒక పక్షాల నిలిచి వార్తలను తమకు అనుకూలంగా రాయడం లాంటి పోకడలతో ప్రజల్లో వార్తాపత్రికల మీద ఉన్న సదాభిప్రాయాన్ని సన్నగిల్లేలా చేస్తున్నానే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. విలువలతో కూడిన నిష్పక్షపాత వార్తలను అందించే పత్రికలు రోజు రోజుకు తగ్గుతున్నాయనే అభిప్రాయం కూడా క్రమంగా బలపడుతున్నదని నిపుణులు, విశ్లేషకులు వాపోతున్నారు. మానవాళి ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, సామాజిక న్యాయాలు, ప్రభుత్వ పాలనలో మంచి చెడ్డలు, పౌరసమాజాన్ని జాగృత పరచడం, పౌరులకు అవసర సమాచార వితరణ లాంటి ప్రధాన భూమికలు నిర్వహిస్తున్న నేటి వార్తాపత్రిక ప్రాధాన్యాన్ని ప్రచారం చేయడంతో పాటు జర్నలిస్టులు, ఎడిటర్లు, పబ్లిషర్ల అమూల్య సేవలను ప్రస్తుతించడానికి ప్రతి ఏట 29 జనవరి రోజున మన దేశంలో “భారతీయ వార్తాపత్రికల దినోత్సవం(ఇండియన్ న్యూస్ పేపర్స్ డే)” నిర్వహించుట ఆనవాయితీగా మారింది. భారతదేశంలో తొలిసారి జేమ్స్ ఆగస్టస్ హెక్కీ నాయకత్వంలో “హిక్కీస్ బెంగాల్ గెజిట్” అనే వారపత్రిక కలకత్తా నుంచి 29 జనవరి 1780న వెలువడింది. ఈ వార్తా పత్రిక నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా వార్తలను ప్రజలకు చేర్చడంతో భయపడిన నాటి బ్రిటీష్ ప్రభుత్వం 1782లో దానిని రద్దు చేయడం కూడా జరిగింది. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య అనుసంధాన కర్తలుగా నిలవడం, భావప్రకటనా స్వేచ్ఛను కాపాడడం, అవినీతి అక్రమాలు జరుగకుండా ‘వాచ్‌డాగ్’ వలె పని చేయడం, పేదల పక్షపాతిగా నిలవడం, సమయానుకూలంగా ప్రపంచ వార్తలను మన ఇంటికి/కంటికి/మనసు లోతుల్లోకి చేర్చడం, ప్రజలను బలోపేతం చేయడం, ప్రభుత్వాలు నిర్ణయాలను తీసుకోవడంలో సహకరించడం, ప్రజల బతుకు వెతలను వేలెత్తి చూపడం, ప్రజలను చైతన్యవంతం చేయడం లాంటి అనేక ప్రధాన ప్రయోజనాలను కలిగిస్తున్న వార్తాపత్రికలు మానవాళి నిత్యజీవితంగా ఓ ప్రధానమైన భాగమై మన జీవితాలతో అవిభాజ్యమైన అనుబంధాలను కలిగి ఉన్నాయి. ఇలాంటి ప్రయోజనాలకు తోడుగా ప్రజలను విద్యావంతులుగా మార్చడం, చదివే కళను పెంచి పోషించడం, సమాచార జ్ఞాన నైపుణ్యాలను పెంచడం, పారిభాషిక పదకోశాలను పెంచడం, భాషపై పట్టు సాధించే సాధనాలుగా ఉపయోగం, సమకాలీన సమస్యలను లోతుగా విశ్లేషించడం, పౌరసమాజ మంచి చెడ్డలను బయట పెట్టడం, రహస్య చీకటి ఒప్పందాలను బయట పెట్టడం లాంటి పలు అదనపు ప్రయోజనాలను వార్తాపత్రికలు కలిగి ఉన్నాయి. పత్రికా స్వేచ్ఛయే ప్రజాస్వామ్యం అని, జర్నలిజం లేకుండా నిజమైన స్వేచ్ఛరాదని తెలుసుకుందాం. సమ్మిళిత సామాజిక అభివృద్ధికి పత్రికలు ఉత్ప్రేరకాలు అని, వార్తాపత్రికలు ప్రజలకు అమూల్య సేవకులని భావించాలి.

డిజిటల్ టెక్నాలజీ వరదలో సంప్రదాయ వార్తాపత్రికల ఆదరణ క్రమంగా కొట్టుకుపోతున్నది. ఆన్‌లైన్ పత్రికలు, సోషల్ మీడియా పోస్టింగ్స్‌తో పాఠకుల్లో వార్తాపత్రికల పట్ల దృష్టికోణం మారుతున్నది. క్షణాల్లో డిజిటల్ వేదికల్లో ప్రపంచ వార్తలు ప్రజలకు చేరుతున్నాయి. టీవీ చానెల్స్ 24 గంటల వార్తలతో పేపర్ చదవాలనే వాంఛ కూడా క్రమంగా తగ్గుతున్నది. వార్తాపత్రికల్లో ప్రకటనల రెవిన్యూ తగ్గడం, వినియోగదారుల అభిరుచులు మారడం, వార్తాపత్రికల మధ్య పోటీతత్వం పెరగడం, వార్తాపత్రికల ముద్రణ/నిర్వహణ ఖర్చులు పెరగడం, ప్రాంతీయ భాషలు పుట్టుకురావడం, డిజిటల్ వేదికలు ఏకీకరణ కాకపోవడం, వార్తాపత్రికపై నమ్మకాలు సన్నగిల్లడం, పర్యావరణ అంశాలు, ఎల్లో జర్నలిజం, కరోనా విపత్తు లాంటి సవాళ్ల నడుమ వార్తాపత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది, మారుతూనే ఉన్నది. రానున్న రోజుల్లో వార్తాపత్రిక మనుగడ సుసాధ్యం కావడానికి నిక్కచ్చి వార్తలను అందించడం, నాణ్యమైన సమాచారం చేరవేయడం, డిజిటల్ ఇంటిగ్రేషన్ సాధించడం, ప్రతిభావంతులైన నిజాయితీపరులు మాత్రమే విలేకరులుగా సేవలు అందించడం, తటస్థ పాత్రలో పత్రికలను నడపడం, పాఠకుల అభిరుచుల ఆధారంగా పత్రికల్లో సమయానుకూలంగా మార్పులు చేయడం, ప్రభుత్వాలు తమ ప్రకటనలతో ప్రోత్సహించడం, మెరుగైన ఖచ్చితమైన సమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం లాంటి చర్యలు తీసుకోవడం పత్రికా యాజమాన్యాలకు తప్పనిసరి అని గమనించాలి. వేగవంతమైన డిజిటల్ నరుడికి పేపరు చదివే ఓపిక సన్నగిల్లడంతో సంప్రదాయ వార్తాపత్రికల మనుగడ ప్రమాదకరంగా మారుతున్నది. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని “భారతీయ వార్తాపత్రికల దినోత్సవ” వేదికగా పౌర సమాజం పత్రికను ఆదరిస్తూ, అన్ని విషయాలను అంశాలను అవగాహన చేసుకుంటూ బాధ్యతగల పౌరులుగా నిలుద్దాం, మన వార్తాపత్రికలను మనమే కాపాడుకుందాం.

# దక్షిణ భారతదేశంలో సుప్రీం బెంచ్ అవసరమే!

భారత దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు, దేశంలో మూడంచెల న్యాయ వ్యవస్థ మనకి ఉంది, అందులో జిల్లా కోర్టులు, హైకోర్టులు, సుప్రీంకోర్టు, జిల్లా స్థాయిలో న్యాయం దొరకకపోతే, రాష్ట్ర హైకోర్టుకు అప్పీల్‌కు వెళ్ళవచ్చు, హైకోర్ట్‌లో న్యాయం దొరకపోతే అంతిమ న్యాయ స్థానం అయిన సుప్రీం కోర్టుకు వెళ్ళాల్సి వెళ్ళవచ్చు, ఇలా మూడు రకాలుగా మన దేశంలో న్యాయ వ్యవస్థ పని చేస్తుంది, అయితే సుప్రీం కోర్టుకు వెళ్ళాల్సి వస్తే ఢిల్లీకి వెళ్ళవలసి ఉంటుంది. అయితే ఎంతో మంది దక్షిణ భారతదేశ ప్రజలు సుప్రీం వెళ్ళాలంటే చాలా వ్యయ ప్రయాసలుతో కూడుకున్న పనిగా ఉంది అని చెప్పాలి. దేశ వ్యాప్తంగా జూనియర్ సివిల్ కోర్టు స్థాయి నుండి సుప్రీం కోర్టు వరకు ఏటా ఏటా పెండింగ్ కేసులు పెరిగిపోతున్నాయి, గత ఏడాదికి ఐదు కోట్లకు పైన కేసులు పెండింగ్ లోనే ఉన్నాయి, అందులో మ్ఫు ఏళ్లకు పైబడిన కేసులు హై కోర్టు మరియు జిల్లా స్థాయిలో లక్షన్నర పైనే ఉన్నాయి, ఇందులో భూమి, ప్రాపర్టీ సంబంధిత కేసులు 66 శాతం మేర ఎక్కువగా ఉన్నాయి,ఒక్క సుప్రీం కోర్టు లోనే 80 వెలకు పైనే పెండింగ్‌లో ఉన్నాయి, గత నాలుగేళ్లలో 14 వేలకు పైగా పెరిగాయి, ఇందులో ఎక్కువ శాతం సివిల్ నమోదు అవుతున్నాయి, దీనికి ప్రధాన కారణంగా జడ్జీల కొరత ఎక్కువగా కనిపిస్తుంది, ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ కక్షి దారులు తిరుగుతూనే ఉన్నారు. వాస్తవానికి సుప్రీం కోర్టులో కేసు వేయాలని ఎంతో మంది కక్షిదారులకు ఉంటుంది, కానీ సుప్రీం కోర్టు ఉన్నది మాత్రం ఢిల్లీలో, అయితే దక్షిణ భారతదేశ ప్రజలు ఢిల్లీకి వెళ్లి అక్కడ ఉన్న వకీల్ పట్టుకొని కేసులు వెయ్యాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం అని చెప్పాలి, ఎందుకంటే ఉదాహరణకు తమిళనాడు ప్రజలు వెళ్ళాలంటే తమిళనాడు నుండి, డిల్లీకి 2428 కిలోమీటర్లు ఉంది, అంటే దాదాపు ప్రయాణం విమానంలో వెళ్లిన ఖర్చు అధికంగా వస్తుంది, ఒకవేళ ట్రయిన్‌లో వెళ్లిన మూడు నుండి నాలుగు దినాలు కనీసం పడుతుంది, వెళ్లి అక్కడ ఉన్న న్యాయవాదులను సంప్రదించి అక్కడ ఉండి, అక్కడ వాతావరణం పడకపోవడం మరియు, మళ్ళీ వాయిదలకు తిరగాలంటే పుణ్య కాలం కాస్త పూర్తి అయిపోతుంది, కాబట్టి అదే తంతు దక్షిణ భారతదేశంలో ఉన్న రాష్ట్రాలకు తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, అదే విధంగా పడమర దిక్కున ఉన్న రాష్ట్రాలకు సైతం చాలా కష్టమైన పనే అని చెప్పుకోవచ్చు, అటు ఈశాన్య రాష్ట్రాల్లో కూడా సుప్రీం కోర్టుకు వెళ్ళాలంటే వాళ్లకు వ్యయా ప్రయాసలతో కూడుకున్న వ్యవహారం అని చెప్పవచ్చు. సుప్రీం కోర్టు మరొక బెంచ్‌ను దక్షిణాన పెడితే దక్షిణ భారతదేశ ప్రజలుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని చెప్పొచ్చు, అందులో హైదరాబాద్ కేంద్రంగా పెడితే దక్షిణాన ఉన్న కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, రాష్ట్రాల్లో ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది, అదేవిధంగా స్థానికంగా ఉంటారు కాబట్టి స్థానిక చట్టాలకు అవలలోకం చేసుకొని వెను వెంటనే తీర్పులు చెప్పే అవకాశం మెండుగా ఉంటాయి, గతంలో 2009లో 229వ ‘లా కమిషను రిపోర్ట్‘ కూడా రీజినల్ సుప్రీం కోర్టు బెంచ్ లు పెట్టొచ్చు అని ప్రతిపాదనలు చేసింది, అందులో హైదరాబాద్, కొలకత్తా, ముంబాయి, చెన్నై, లాంటి ప్రాంతాల్లో, రాజ్యంగేతర వంటి కేసులు వినడానికి పెట్టొచ్చు అని ప్రతిపాదనలు చేసింది, కాబట్టి సౌత్ లో బెంచ్ పెడితే సుప్రీం కోర్టులో ఉన్న కేసులు అన్నీ ఆయా బెంచ్ లకు వెళ్లి తీర్పులు వెంటనే రావటానికి ఆస్కారం ఉంటుంది, అదేవిధంగా స్థానికంగా ఎంతో మంది సుప్రీం కోర్టు వెళ్ళడానికి వీలు కలుగుతుంది, కాబట్టి దక్షిణ భారతదేశంలో మరో బెంచ్ పెట్టాలని కోరుకుందాం.

# మెజార్టీ రాజ్యసభ సభ్యులు బీజేపీలోకేనా

విజయవాడ, జనవరి 28, 2019లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయిన నాలుగైదు నెలల తరవాత చంద్రబాబు విదేశీ పర్యటనకు వెళ్లారు.ఆయన అలా వెళ్లడం ఆలస్యం ఇటు.. ఒక్క కనకమేడల రవీంద్ర తప్ప మిగతా రాజ్యసభ సభ్యులంతా బీజేపీలో విలీనమయ్యారు. వారు ఆషామాషీ వ్యక్తులు కాదు. చంద్రబాబుకు అత్యంత నమ్మకస్తులు అయిన సుజనా చౌదరి,సీఎం రమేష్, టీజీ వెంకటేష్ లాంటి వాళ్లు. వారిని చంద్రబాబే బీజేపీలోకి పంపించారని వైసీపీ నేతలు ఆరోపిస్తూ ఉంటారు. జగన్ కూడా పలుమార్లు అదే చెప్పారు. ఇప్పుడు సేమ్ అదే పరిస్థితి వైసీపీలో కనిపిస్తోంది. వైఎస్ జగన్ కుమార్తె గ్రాడ్యుయేషన్ కోసం లండన్ వెళ్లారు. విజయసాయిరెడ్డి హఠాత్తుగా రాజీనామా ప్రకటించారు. జగన్ తో మాట్లాడకుండా విజయసాయిరెడ్డి రాజీనామాలు చేసే అవకాశాలు లేవు. రాజ్యసభ సభ్యత్వంతో పాటు వైసీపీకి కూడా రాజీనామా చేశారు. అయితే తాను ఏ పార్టీలోనూ చేరనని వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. ఈ సందర్భంగా జగన్‌కు కృతజ్ఞతలు చెప్పారు అలాగే చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీ, అమిత్ షాల పేర్లను కూడా ప్రస్తావించడం ఆసక్తికరంగా మారింది. విజయసాయిరెడ్డితో వైఎస్ఆర్‌సీపీ ఎంపీల రాజీనామాలు ఆగే సూచనలు కనిపించడం లేదు. వైసీపీ తెర వెనుక రాజకీయాల్లో కీలకంగా మరికొందరు ఎంపీలు కూడా రాజీనామాలు చేస్తారని అంటున్నారు. మరో ఎంపీ అయోధ్య రామిరెడ్డి కూడా పదవికి రాజీనామా చేస్తారని అంటున్నారు. కానీ ఆయన తాను దావోస్‌లో ఉన్నానని వచ్చిన తర్వాత మాట్లాడతానని చెబుతున్నారు. రాంకీ గ్రూపునకు యజమాని అయిన అయోధ్య రామిరెడ్డి జగన్ కు అత్యంత సన్నిహితుడు. ఆయన కొన్ని కీలక జిల్లాల వైసీపీ బాధ్యతలు చూసుకుంటూ ఉంటారు. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి లండన్ లో ఉన్న సమయంలో విజయసాయిరెడ్డి రాజీనామా నిర్ణయం తీసుకోవడం వ్యూహాత్మకమేనని భావిస్తున్నారు. పదవి కాలం ఇంకా మూడేళ్ల వరకూ ఉన్నా హఠాత్తుగా ఎందుకు పదవులు వదులుకుంటున్నారన్నది చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే ఇప్పుడు చేసే రాజీనామాల వల్ల ఆ పదవులన్నీ కూటమికే దక్కుతాయి కానీ వైసీపీ ఖాతాలో పడే అవకాశం లేదు. ఇప్పటికే వైసీపీ నుంచి ముగ్గురు రాజీనామా చేశారు. ఆ ముగ్గురిలో ఇద్దరు బీజేపీలో చేరి మళ్లీ ఎంపీలయ్యారు. మరొకరు టీడీపీలో చేరినా రాజ్యసభ సీటు వద్దనుకున్నారు. దాంతో ఆ సీటును సానా సతీష్ కు ఇచ్చారు. ఇప్పుడు విజయసాయిరెడ్డి, రాజీనామా చేస్తే ఆ సీటు ఖచ్చితంగా కూటమి ఖాతాలోకి పోతుంది. అయినా ఆయన రాజీనామా చేస్తున్నారంటే.. అంతర్గతం తీసుకున్న నిర్ణయం మేరకు తీసుకున్నారని అనుకోవచ్చు. అదే నిజమైతే.. ఒకరిద్దరు తప్ప వైసీపీకి ?ందరు ఎంపీలు రాజీనామాలు చేసే అవకాశాలు ఉన్నాయి. విజయసాయిరెడ్డి రాజకీయాలకు దూరమని చెబుతున్నారు. వైఎస్ కుటుంబంతో, జగన్ తో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం కారణంగా ఆయన వేరే పార్టీలో చేరకపోవచ్చు . అయితే ఆయన చేరినా బీజేపీ చేర్చుకునే అవకాశాలు ఉండవు. ఎదుకంటే జగన్ అక్రమాస్తుల కేసులలో ఆయన సహ నిందితుడు. ఏ 2గా ఉన్నారు. ఇంకెవరైనా రాజీనామాలు చేసినా వారు బీజేపీలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. విజయసాయిరెడ్డి రాజీనామా ఖచ్చితంగా జగన్ కు తెలిసే జరిగి ఉంటుందని అంటున్నారు. లేకపోతే ఆయనకు చెప్పకుండా రాజీనామా చేసేంత పెద్ద కారణం ఉండబోదని అనుకుంటున్నారు. బీజేపీకి రాజ్యసభ సభ్యుల అవసరం ఉంది. వైసీపీకి బీజేపీ గుడ్ లుక్స్ లో ఉండటం చాలా అవసరం. లేకపోతే పార్టీని కాపాడుకోవడం కష్టమవుతుంది. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. చంద్రబాబు పార్టీని కాపాడుకున్నట్లే తన పార్టీని కాపాడుకోవాలని అనుకుంటున్నారని భావిస్తున్నారు. ఏది నిజమన్నది భవిష్యత్ పరిణామాలు చెబుతాయి.

# విజయసాయిరెడ్డి బాటలో అయోధ్య రామిరెడ్డి

గుంటూరు, జనవరి 28 విజయసాయిరెడ్డితో వైఎస్ఆర్‌సీపీ ఎంపీల రాజీనామాలు ఆగే సూచనలు కనిపించడం లేదు. వైసీపీ తెర వెనుక రాజకీయాల్లో కీలకంగా ఉండే మరో ఎంపీ అయోధ్య రామిరెడ్డి కూడా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లుగా మిడియా ప్రతినిధులకు సమాచారం ఇచ్చారు. ఆయన వచ్చే వారం రాజ్యసభ చైర్మన్ కు రాజీనామా లేఖ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాంకీ గ్రూపునకు యజమాని అయిన అయోధ్య రామిరెడ్డి జగన్ కు అత్యంత సన్నిహితుడు. ఆయన కొన్ని కీలక జిల్లాల వైసీపీ బాధ్యతలు చూసుకుంటూ ఉంటారు. ఆయన కూడా రాజీనామా చేస్తున్నారు. ఆయన బీజేపీలో చేరుతారా లేకపోతే పదవికి మాత్రమే రాజీనామా చేసి వైసీపీలోనే ఉంటారా అన్నదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి లండన్ లో ఉన్న సమయంలో వీరు ఇలా రాజీనామాల నిర్ణయం తీసుకోవడం ఆసక్తికరంగా మారింది. పదవి కాలం ఇంకా ఐదేళ్ల వరకూ ఉన్నా వీరు హఠాత్తుగా ఎందుకు పదవులు వదులుకుంటున్నారన్నది చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే వీరు ఇప్పుడు చేసే రాజీనామాల వల్ల ఆ పదవులన్నీ కూటమికే దక్కుతాయి కానీ వైసీపీ ఖాతాలో పడే అవకాశం లేదు. ఇప్పటికే వైసీపీ నుంచి ముగ్గురు రాజీనామా చేశారు. ఆ ముగ్గురిలో ఇద్దరు బీజేపీలో చేరి మళ్లీ ఎంపీలయ్యారు. మరొకరు టీడీపీలో చేరినా రాజ్యసభ సీటు వద్దనుకున్నారు. దాంతో ఆ సీటును సానా సతీష్ కు ఇచ్చారు. విజయసాయిరెడ్డి రాజకీయాలకు దూరమని చెబుతున్నారు. వైఎస్ కుటుంబంతో, జగన్ తో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం కారణంగా ఆయన వేరే పార్టీలో చేరకపోవచ్చు . అయితే ఆయన చేరినా బీజేపీ చేర్చుకునే అవకాశాలు ఉండవు. ఎదుకంటే జగన్ కేసులలో ఆయన సహ నిందితుడు. ఏ 2గా ఉన్నారు. ఆయనను బీజేపీ కూడా చేర్చుకునే అవకాశం ఉండదు. అందుకే ఆయన రాజకీయ సన్యాసం తీసుకున్నట్లుగా చెబుతున్నారు. అయితే అయోధ్య రామిరెడ్డి మాత్రం బీజేపీలో చేరుతారని అంటున్నారు. ఆయన మళ్లీ ఆ పార్టీ నుంచి ఎంపీగా ఎన్నికవుతారన్న ప్రచారం జరుగుతోంది. జగన్ మోహన్ రెడ్డికి ఈ రాజీనామాల అంశంపై స్పష్టత ఉందో లేదో వైసీపీ వర్గాలకు అంతు చిక్కడం లేదు. కుమార్తె గ్రాడ్యుయేషన్ డే కోసం వెళ్లిన ఆయన ఇంకా తిరిగి రాలేదు. ఎప్పుడు తిరిగి వస్తారో స్పష్టత లేదు. నెలాఖరులో వస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే విజయసాయిరెడ్డి రాజీనామా ఖచ్చితంగా జగన్ కు తెలిసే జరిగి ఉంటుందని అంటున్నారు. లేకపోతే ఆయనకు చెప్పకుండా రాజీనామా చేసేంత పెద్ద కారణం ఉండబోదని అనుకుంటున్నారు. ఏమైనా వైసీపీలో వ్యవహారాలు మాత్రం పూర్తి స్థాయిలో చర్చనీయాంశం అవుతున్నాయి.

# ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా సుజనా చౌదరి!

విజయవాడ, జనవరి 28, రాజకీయాల్లో ఏ నిర్ణయమైనా సరే అంత ఆషామాషీగా తీసుకోరు నాయకులు. నాన్నకు ప్రేమతో సినిమాలో చెప్పినట్టు బటర్‌ఫ్లై ఎఫెక్ట్ పాలిటిక్స్‌లో కచ్చితంగా ఉంటుంది. గల్లీ నుంచి ఢిల్లీ వరకు కీలక నేతలు తీసుకున్న నిర్ణయం వెనుకాల చాలా పెద్ద స్కెచ్ ఉంటుంది. అలాంటిదే విజయసాయి రెడ్డి రాజీనామా. ఇప్పుడు రాజీనామాతో తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ తన పావులు కదపబోతోంది. వైసీపీకి విజయసాయి రెడ్డి రాజీనామా చేశారు. తనకు రాజకీయాలతో సంబంధంలేదని ఇక వ్యవసాయం చేసుకుంటానంటూ స్టేట్‌మెంట్ ఇచ్చేశారు. ఎంపీ పదవికి కూడా రాజీనామా చేయడం అది ఆమోదం పొందడం జరిగిపోయింది.

ఈ రాజీనామా కేంద్రంగానే బీజేపీ ఎత్తులు పై ఎత్తులు వేస్తోందని సమాచారం. అటు ఆంధ్రప్రదేశ్‌లో ఇటు తెలంగాణలో కీలక నిర్ణయాలు తీసుకుటుందని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలిగా ప్రస్తుతం పురందేశ్వరి ఉన్నారు. ఆమె స్థానంలొ కొత్త అధ్యక్షుడిని నియమించాలని ఎప్పటి నుంచో కాషాయ నాయకత్వం యోచిస్తోంది. దీని కోసం అనేక సమీకరణాలను పరిశీలిస్తోంది. యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలా లేకుంటే సామాజిక లెక్కలు చూసుకొని అధ్యక్షుడిని ఖరారు చేయాలా అనే అంశంపై గత కొన్ని రోజులుగా చర్చలు సాగిస్తోంది. ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడి నియామకం విషయంలో చర్చలు సాగుతున్న టైంలోనే విజయసాయి రెడ్డి ఎపిసోడ్ తెరపైకి వచ్చింది. మొదటి నుంచి బీజేపీతో సన్నిహిత సంబంధాలు ఉన్న ఆయన సొంత పార్టీలో మూడు నాలుగేళ్లగా ఉక్కపోతకు గురవుతున్నారు. రాష్ట్రంలో అధికార మార్పిడీ జరిగిన తర్వాత వైసీపీలో ఆయనకు ఊపిరి ఆడని పరిస్థితి ఏర్పడింది. అందుకే బయటపడేందుకు చాలా ప్రయత్నాలు చేశారట. అలాంటి ప్రయత్నాల్లో పార్టీ మారడం కూడా ఒకటిగా చెబుతున్నారు. వైసీపీకి ముగ్గురు ఎంపీలు రాజీనామా చేసిన టైంలోనే విజయసాయి రెడ్డి కూడా రాజీనామా చేస్తున్నట్టు వార్తలు వచ్చాయి. ఆయన వీటిని ఖండించారు. కానీ అది నిజమేనని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. వైసీపీకి రాజీనామా చేసి బీజేపీలో చేరేందుకు చాలా విధాలుగా ప్రయత్నాలు చేశారట. అయితే విజయసాయిరెడ్డి లాంటి వ్యక్తి వైసీపీకి రాజీనామా చేసి బీజేపీలో చేరితే తీవ్రమైన విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుందని మిత్ర పక్షాలైన టీడీపీ, జనసేన అభ్యంతరం వ్యక్తం చేశాయిట. టీడీపీ అయితే విజయసాయి రెడ్డి ప్రయత్నాలకు పూర్తిగా రెడ్ సిగ్నల్ ఇచ్చింది. ఒకవేళ బీజేపీలో ఆయన చేరితే మూడు పార్టీల నేతలు, కేడర్‌తోపాటు రాష్ట్ర ప్రజల నుంచి కూడా విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని బీజేపీ అధినాయకత్వానికి వివరించారు. ఇది రాజకీయకంగా కూడా చాలా పెను ప్రభావం చూపుతుందని తెలిపారట. జరగబోయే పరిణమాలు వివరించారట. అందుకే ఆయన్ని చేర్చుకోకపోవడమే మంచిదని నచ్చజెప్పారని టాక్. ఆంధ్రప్రదేశ్‌లో రెండు మిత్ర పక్షాలతోపాటు, రాష్ట్రంలోని బీజేపీ నేతలు కూడా అందుకే అంగీకరించలేదు. ఆయన రాకతో ప్రజల్లో పలుచన అవుతాని కాంగ్రెస్‌కు ఛాన్స్ ఇచ్చినట్టేని గట్టిగానే చెప్పారని తెలుస్తోంది. దీన్ని పరిగణలోకి తీసుకున్న బీజేపీ అధినాయకత్వం పరిస్థితిని విజయసాయి రెడ్డికి వివరించింది. రాజీనామా చేసి సైలెంట్‌గా ఉండాలని కోరింది. పార్టీలో చేరికకు అంగీకరిస్తేనే తాను రాజీనామా చేస్తానంటూ చెప్పేశారు. ఎలాంటి లబ్ధి జరగనప్పుడు తాను ఆ సీటును కూటమికి ఎందుకు ఇవ్వాలనే ప్రశ్న ఆయన నుంచి వచ్చింది. విజయసాయి రెడ్డి రాజీనామాకు ఇలా పీటముడి పడటంతో బీజేపీ అధినాయకత్వం ఆలోచనలో పడింది. కీలకమైన జమిలీ ఎన్నిల బిల్లు ఆమోదం పొందే నాటికి రాజ్యసభలో మెజార్టీ సాధించాలని భావిస్తున్న ఆ పార్టీ అడుగులు ముందుకు పడకుండా పోయాయి. ఈ టైంలోనే లీడ్ తీసుకునేందుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి ముందుకు వచ్చారు. విజయసాయిరెడ్డిని ఒప్పించే బాధ్యతను తీసుకున్నారట. ఏ పార్టీలో చేరకుండా రాజీనామా చేసి సైలెంట్‌గా ఉండేలా విజయసాయిరెడ్డిని ఒప్పించడంలో సుజనా చౌదరి విజయవంతమయ్యారట. ఆయన ప్రోత్బలంతోనే విజయసాయిరెడ్డి రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఇలా చేసేందుకు ఆయనకు కీలకమైన హామీలు లభించాయనే టాక్ నడుస్తోంది. ఎవరి ఒత్తిడి, ఎలాంటి లబ్ధి లేకుండానే తాను రాజీనామా చేసినట్టు విజయసాయి రెడ్డి చెప్పిప్పటికీ తెరవెనుక పెద్ద మంత్రాంగమే నడిచిందని అంటున్నారు. ఇప్పుడు విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో బీజేపీ తమ పార్టీ అభ్యర్థిని నిలబెట్టనుంది. మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డికి ఈ సీటు కేటాయించనుంది. మరోవైపు విజయసాయి రెడ్డి కుమార్తె రాజకీయం అరంగేట్రానికి కూడా బీజేపీ ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. తెలంగాణ బీజేపీలో ఆమె త్వరలోనే చేరనున్నారు. దీనికి విజయసాయి రెడ్డి కూడా ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న సుజనాచౌదరికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించలేని పరిస్థితి ఉంది. అందుకే ఆయన్ని ఇప్పుడు ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా చేయబోతున్నారని తెలుస్తోంది. విజయసాయిరెడ్డితో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దినందుకు ఆయనకు అధ్యక్షపదవి బీజేపీ ఆఫర్ చేస్తోందని సమాచారం. ఈ వారంలో ఈ ప్రకటన ఉంటుందని అంటున్నారు. ఈ పదవి కోసం చాలా మంది పోటీ ఉన్నప్పటికీ సుజనా చౌదరి అయితే మిత్ర పక్షాలు కూడా ఓకే చెప్పారని సమాచారం. ఇదన్నమాట ఆంధ్రప్రదేశ్‌లో బటర్‌ఫ్లై ఎఫెక్ట్ రాజకీయాలు

# తిరుమలలో రథసప్తమికి ఘనంగా ఏర్పాట్లు

తిరుమల, జనవరి 28 ఫిబ్రవరి 04న తిరుమలలో మినీ బ్రహ్మోత్సవం తరహాలో జరగనున్న రథసప్తమిని నిర్వహించడానికి టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరిలతో కలిసి వివిధ విభాగాల అధికారులతో ఏర్పాట్లపై ఈవో శ్యామలరావు సమావేశం నిర్వహించారు.

భక్తులు గ్యాలరీలోకి ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఈవో సూచించారు. గ్యాలరీలలో ఉండే భక్తులకు సకాలంలో అన్నప్రసాదాలు, తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. అనంతరం అధికారులతో కలిసి నాలుగు మాడ వీధుల్లో ఏర్పాట్లను టిటిడి ఈవో పరిశీలించారు.

భక్తులకు కీలక సమాచారం :

రథసప్తమి రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు ఏడు వాహనాలపై మలయప్ప స్వామి వారు ఊరేగుతూ భక్తులను ఆశీర్వదించనున్నారు. ప్రతి సంవత్సరం శుక్ల పక్ష సప్తమి తిథిలో సూర్య జయంతి సందర్భంగా తిరుమలలో రథసప్తమిని ఘనంగా నిర్వహిస్తారు.

వాహనం వివరాలు:

- ఉ. 5.30 – 8 గం.ల వరకు (సూర్యోదయం) – సూర్య ప్రభ వాహనం
- ఉ. 9 – 10 గంటల వరకు – చిన్న శేష వాహనం
- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు – గరుడ వాహనం
- మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు – హనుమంత వాహనం
- మధ్యాహ్నం 2 నుండి 3 గంటల వరకు – చక్రస్నానం
- సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు – కల్పవృక్ష వాహనం
- సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు – సర్వభూపాల వాహనం
- రాత్రి 8 నుంచి 9 గంటల వరకు – చంద్రప్రభ వాహనం

రథసప్తమి సందర్భంగా పలు సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు

అష్టదళ పాద పద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ఎన్.ఆర్.ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, వికలాంగుల ప్రివిలేజ్ దర్శనాలను రద్దు చేశారు. తిరుపతిలో ఫిబ్రవరి 3 – 5 వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ చేయరు. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేశారు. బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఫిబ్రవరి 03న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించరు. ప్రత్యేక ప్రవేశ దర్శనం (టిక్కెట్లు ఉన్న భక్తులు వేచి ఉండకుండా ఉండేందుకు నిర్ణీత సమయంలో మాత్రమే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద రిపోర్ట్ చేయాలని టీటీడీ అధికారులు విజ్ఞప్తి చేశారు.

భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు పంపిణీ, నిఘా మరియుభద్రత, శ్రీవారి సేవకులు, పుష్పాలంకరణ , విద్యుత్ అలంకరణలు, ఇంజనీరింగ్ పనులు తదితర అంశాలపై శాఖలవారీగా ఈవో అధికారులకు సూచనలు జారీ చేశారు.

# చివరకు ఆ నలుగురేనా...

ఒంగోలు, జనవరి 28, వైసీపీ రాజ్యసభ సభ్యుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తుంది. అధికారం కోల్పోయిన 2024 లో 11 మంది వరకూ ఉన్న రాజ్యసభ సభ్యుల సంఖ్య ఇప్పుడు ఏడుకు చేరింది. నలుగురు సభ్యులు పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఇందులో తిరిగి ఇద్దరు తిరిగి రాజ్యసభకు ఎన్నికయ్యారు. మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్. కృష్ణయ్య, విజయసాయిరెడ్డి పార్టీకి రాజీనామా చేయగా అందులో బీద రవిచంద్ర టీడీపీ నుంచి, ఆర్. కృష్ణయ్య బీజేపీ నుంచి తిరిగి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీకి కేవలం పదకొండు స్థానాలు మాత్రమే ఉండటం, కూటమి పార్టీలకు అత్యధిక స్థానాలు ఉండటంతో రాజ్యసభ పదవి ఖాళీ అయితే అది కూటమి పార్టీల ఖాతాల్లో పడుతుంది.అయితే అధికారికంగా మనకు చూపుతున్న లెక్కలు ప్రస్తుతం వైసీపీకి ఏడుగురు సభ్యులు ఉన్నారని మాత్రమే కానీ, అనధికారికంగా ఆరు మాత్రమే లెక్కలు వేసుకోవాలి. వైసీపీ రాజ్యసభ సభ్యులుగా ప్రస్తుతం వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, పిల్లి సుభాష్ చంద్రబోస్, మేడా రఘునాధరెడ్డి, ఎస్. నిరంజన్ రెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీలు ఉన్నారు. పరిమళ్ నత్వానీ పేరుకు వైసీపీ రాజ్యసభ సభ్యుడే అయినప్పటికీ ఆయన అదానీకి అత్యంత సన్నిహితుడు కావడంతో రాజ్యసభలో బీజేపీకి మద్దతుగా నిలుస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. అంటే అనధికారికంగా ఆరుగురు రాజ్యసభ సభ్యులు మాత్రమే వైసీపీ విప్ ప్రకారం రాజ్యసభలో వ్యవహరించే అవకాశముంది.

అయితే వీరిలో పార్టీకి గట్టిగా ఉండేది నలుగురే కనిపిస్తున్నారు. అందులో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరంజన్ రెడ్డిలు మాత్రమే కొనసాగే అవకాశాలున్నాయని పార్టీ నేతలే లెక్కలు వేసుకుంటున్నారు. వైవీ సుబ్బారెడ్డి పార్టీ అధినేత వైఎస్ జగన్ కు బాబాయి కావడంతో ఆయన పార్టీని వీడే అవకాశాలు లేవన్న అంచనా ఉంది. అలాగే గొల్ల బాబూరావు కూడా తొలి నుంచి జగన్ కు ఆత్మీయుడు కావడంతో ఆయన కూడా వెళ్లే అవకాశాలు లేవు. ఆయన ఇటీవల తాను పార్టీని వీడేది లేదని చెప్పారు. పిల్లి సుభాష్ చంద్రబోస్ సయితం జగన్ కు అత్యంత సన్నిహితుడు. నమ్మకస్థుడు. ఆయన పార్టీ మారే అవకాశం లేదంటున్నారు. నిరంజన్ రెడ్డి న్యాయవాది కావడంతో ఆయన పార్టీని వీడే అవకాశాలు లేవు. జగన్ కేసులన్నీ ఆయనే చూస్తారు.ఆళ్ల అయోధ్య రామిరెడ్డి విషయంలో అనేక అనుమానాలున్నాయి. ఎందుకంటే ఆయన పారిశ్రామికవేత్త. కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న పార్టీతో సహజంగా వైరం పెంచుకోరు. అది తన వ్యాపారాలకు మంచిది కాదన్నది ఆయనకు తెలుసు. అందుకే ఇటీవల విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన వెంటనే అయోధ్యరామిరెడ్డి పేరు కూడా ప్రముఖంగా వినిపించింది. కానీ ఆయన దావోస్ పర్యటనలో ఉండటంతో అది ప్రచారమని తేలినా తర్వాత పార్టీని వీడేది ఆయనే అయిఉండవచ్చన్న నమ్మకం కూడా పార్టీ నేతల్లో ఎక్కువగా కనిపిస్తుంది. ఇక మేడా రఘునాధరెడ్డి పదవీ కాలం 2030 వరకూ ఉంది. ఆయన కూడా పార్టీలో ఉండే అవకాశాలు లేవంటున్నారు. మొత్తం మీద ఏపీలో సూపర్ సిక్స్ హామీల అమలు ఏమో కానీ సూపర్ సిక్స్ మాత్రం రాజ్యసభ సభ్యుల విషయంలో వర్కవుట్ అవుతుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, మేడా రఘునాధరెడ్డిల పదవీకాల మాత్రం 2030 వరకూ ఉంది. మిగిలినవారిలో వచ్చే ఏడాది కూడా వారి పదవీ కాలం పూర్తవుతుంది.

# ఢిల్లీ ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల నేతలకు బాధ్యతలు

తిరుపతి, జనవరి 28, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగు నేతలు కూడా ప్రచారం చేస్తున్నారు. ఢిల్లీలో గెలుపును బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇందు కోసం వివిధ రాష్ట్రాల నుంచి కీలక నేతల్ని , చురుగ్గా పని చేసేవారిని ఢిల్లీకి పిలిపించి వారికి బాధ్యతలు అప్పగించారు. అమిత్ షా వారితో సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారధితో పాటు ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి కూడా హైకమాండ్ పిలిపించిన వారిలో ఉన్నారు. వారందరికీ అమిత్ షా దిశానిర్దేశం చేశారు.ఢిల్లీలో అన్ని రాష్ట్రాల ప్రజలు ఓటర్లుగా ఉంటారు. తెలుగు వారు కూడా చాలా నియోజకవర్గాల్లో ఫలితాలను ప్రబావితం చేసే స్థాయిలో ఉన్నారు. ఆయా నియోజకవర్గాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు ప్రచారం చేస్తున్నారు. రాహతాస్ నగర్ నియోజకవర్గంలో విష్ణువర్ధన్ రెడ్డి తెలుగు ప్రజల్ని కలుసుకున్నారు.కర్ణాటక, మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే.. తెలుగు వారు ఎక్కువగా ఉంటే.. ఏపీ బీజేపీ నుంచి కీలక నేతలు వెళ్లి ప్రచారం చేస్తూ ఉంటారు. కొన్ని నియోజకవర్గాలకు ఇంచార్జులుగా ఉండి గెలుపు కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. ఢిల్లీ ఎన్నికల్లోనూ ఈ సారి మహారాష్ట్ర తరహాలో తెలుగు రాష్ట్రాల అగ్రనేతల్ని పిలిచి ప్రచారం చేయించే అవకాశం ఉంది. మహారాష్ట్రలో పవన్ కల్యాణ్ ప్రచారం చేశారు. ఢిల్లీలోనూ ఆయన ప్రచారం ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ప్రచారం చేయాల్సి ఉన్నా.. ఆయన సోదరుడి ఆకస్మిక మరణంతో క్యాన్సిల్ అయింది. ఈ సారి ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారంపై క్లారిటీ రావాల్సి ఉంది. ఎన్నికల ప్రచారం ఫిబ్రవరి మూడో తేదీ వరకూ ఉంటుంది.

# ట్రబుల్ షూటర్స్ కావలెను...

విశాఖపట్టణం, జనవరి 28, వైసిపి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ఆ పార్టీ ఇప్పుడప్పుడే గట్టెక్కే పరిస్థితుల్లో లేదు. గతంలో ఎన్నడూ లేని గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. 2014 ఎన్నికల్లో గౌరవప్రదమైన ప్రతిపక్ష స్థానాలు వచ్చాయి. దాదాపు అధికారానికి చేరువైంది. 2019లో అయితే ఏకపక్ష విజయం సొంతం చేసుకుంది. క్లీన్ స్వీప్ చేసింది. అపరిమిత విజయాన్ని పొందింది. 2024 లో మాత్రం అంతే అపరిమితమైన ఓటమిని మూటగట్టుకుంది. అయితే రాజకీయ పార్టీలకు గెలుపోటములు సహజం. అయితే నేతలు తారుమారు అవుతుండడం.. అస్సలు ఊహించని నేతలు పార్టీలు మారుతుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. ఫలానా నేత.. ఫలానా పార్టీకి మాత్రమే పరిమితం అన్నట్టు ఉండే తీరుకు ఇప్పుడు భిన్న పరిస్థితి ఏర్పడింది. సిద్ధాంతాలతో పని లేకుండా కేవలం అధికారం చుట్టూనే తిరిగే నేతల సంఖ్య ఎక్కువైపోయింది. అయితే ఈ విషయంలో మాత్రం తెలుగుదేశం పార్టీ బాధిత పార్టీ. కానీ ఇప్పుడు వైసీపీలో సైతం అదే పరిస్థితి ఏర్పడడం ఆందోళన కలిగిస్తోంది. విధేయత విషయంలో చంద్రబాబు కంటే.. జగన్ ను ఎక్కువ మంది నమ్ముతారు. కానీ జగన్ విధేయులైన నేతలే ఇప్పుడు ఆయనకు నట్టేట ముంచి వెళు_న్నారు. దీంతో వైసీపీకి గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి.జగన్ కష్టాల్లో ఉంటే ఇట్టే ఎంట్రీ ఇచ్చేవారు విజయసాయిరెడ్డి. 2014లో ప్రతిపక్షానికి జగన్ పరిమితం అయినప్పుడు జాతీయస్థాయిలో అన్ని పనులు చక్కబెట్టారు. బిజెపి పెద్దలను ఒప్పించారు మెప్పించారు. వారిని పొగడ్తలతో ముంచెత్తడానికి ప్రత్యేక సోషల్ మీడియా టీంనే నడిపారు. జగన్ కోసం కేంద్ర పెద్దలకు సాష్టాంగ నమస్కారాలు కూడా చేశారు. టిడిపి ఎన్ డి ఏ నుంచి బయటకు వెళ్లడానికి.. ఆ ప్లేస్ లో వైసీపీ రావడానికి కృషిచేసిన ఒకే ఒక నేత మాత్రం విజయసాయిరెడ్డి. జగన్ రాజకీయాల్లోకి రాక మునుపు.. వచ్చిన తర్వాత.. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. అధికారానికి వచ్చినప్పుడు.. తాజాగా ఘోర పరాజయం ఎదురైనప్పుడు.. ఇలా అన్ని సమయాల్లో జగన్ కు అండగా నిలబడ్డారు. ట్రబుల్ షూటర్ గా నిలిచారు. అటువంటి నేత పార్టీకి గుడ్ బై చెప్పడం నిజంగా లోటే.వాస్తవానికి జగన్ కు వైసీపీలో అత్యంత సన్నిహిత నేతలు చాలామంది ఉన్నారు. రాజకీయంగా విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధర్మాన ప్రసాదరావు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మేకపాటి రాజమోహన్ రెడ్డి.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది ఉన్నారు. వ్యాపార భాగస్వామ్యులుగా నిరంజన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు. ఇక రాజకీయ విధేయులుగా కొడాలి నాని, అంబటి రాంబాబు, పేర్ని నాని ఉన్నారు. కానీ ఎంతమంది ఉన్నా రాజకీయంగా మంత్రాంగం నడిపేవారు మాత్రం లేకుండా పోయారు. ఇప్పటివరకు ఆ పాత్రలో విజయసాయిరెడ్డి ఒదిగిపోయారు.ఇప్పుడు పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. కీలక రాజకీయ మంత్రంగం నడపాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో సంధి నడపాలి. అదే సమయంలో పార్టీలో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి. పార్టీ నుంచి కీలక నేతలు బయటకు వెళ్లకుండా ఆపాలి. కానీ ఆ పని చేసేవారు ఇప్పుడు వైసీపీలో కనిపించడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ పని చేయగల సమర్థత బొత్స సత్యనారాయణ కు ఉంది. కానీ ఆయన సైతం వేరే ఆలోచనతో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అత్యంత విధేయత కలిగిన నేత అయినా.. ఆయన సైతం పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నారు. ధర్మాన ప్రసాదరావు మౌనముని అవతారం ఎత్తారు. కొడాలి నాని కనిపించకుండా పోయారు. పేర్ని నాని అయితే నోరు మెదపడం లేదు.ప్రస్తుతం వైసీపీకిఅత్యవసరంగా ట్రబుల్ షూటర్ కావాలి. పార్టీలో వచ్చే సమస్యలను పరిష్కరించే వ్యక్తి కావాలి. అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపే నేత కావాలి. అంతకుమించి వైసిపి తో పాటు జగన్ కు ప్రయోజనం చేకూర్చే నేత కావాలి. పార్టీ పూర్వ వైభవానికి మనస్ఫూర్తిగా పనిచేసే నాయకుడు కావాలి. అయితే అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న తరుణంలో.. కూటమి ప్రభుత్వం దూకుడు మీద ఉన్న తరుణంలో.. కేంద్ర ప్రభుత్వం నిఘా ఉన్న తరుణంలో.. అటువంటి ట్రబుల్ షూటర్ దొరుకుతారా? అంటే వైసిపి వైపు నుంచి సమాధానాలు దొరకడం లేదు. మరి జగన్ తో పాటు వైసిపికి అండగా నిలిచే ఆ ట్రబుల్ షూటర్ ఎవరో భవిష్యత్తు తేలుస్తుంది.

# అందరికి ఇళ్లు.... స్కీమ్ డిటైల్స్...

తిరుపతి, జనవరి 28,ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన పథకాల్లో ఒకటి అందరికీ ఇళ్లు. ఈ స్కీమ్ పేరుతో ప్రభుత్వం జీవో జారీ చేసింది. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు మహిళల పేరుతో ఇవ్వనుంది సర్కార్. ఏజెన్సీల ద్వారా ఇళ్లు నిర్మించనుంది. స్థలం లేదా ఇల్లు పొందిన వారికి పదేళ్ల తర్వాత హక్కులు లభించనున్నాయి.ఒక్కసారి మాత్రమే ఇంటి స్థలం పొందేందుకు అర్హులు. ఆధార్, రేషన్ కార్డుకు ప్లాట్ అనుసంధానం చేయనుంది ప్రభుత్వం. రెండేళ్లలో ఇంటి నిర్మాణం పూర్తి చేసేలా కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.అందరికీ ఇళ్లు స్కీమ్ కి సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేసింది ప్రభుత్వం. ఈ స్కీమ్ కి ఎవరెవరు అర్హులు, లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారు తదితర అంశాలపై ప్రభుత్వం స్పష్టత నిచ్చింది.

మార్గదర్శకాలు ఇవే..

× పట్టణాల్లో ప్రభుత్వ స్థలం ఉన్న చోట 2 సెంట్ల చొప్పున కేటాయిస్తారు. అదీ ఆ ఇంటి మహిళ పేరుతోనే..

× పట్టణాల్లో ప్రభుత్వ భూములు లేని చోట ఏపీ టిడ్కో, యూఎల్బీ, ఇతర ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా నిర్మించి ఇవ్వాలని సర్కార్ నిర్ణయం..

× ఇంటి స్థలం, లేదా ఇల్లు పొందిన వారికి దానిపై పూర్తి హక్కులు.. కేటాయించిన నాటి నుంచి పదేళ్ల తర్వాతే లభిస్తాయి

× జీవితంలో ఒకసారి మాత్రమే ఇంటి స్థలం లేదా ఇల్లు పొందడానికి అర్హుడు

× పట్టా ఇచ్చిన రెండేళ్లలోగా లబ్ధిదారు ఇంటిని నిర్మించుకోవాలి..

× డూప్లికేషన్ లేకుండా ప్లాట్ ను ఆధార్, రేషన్ కార్డులకు లింక్ చేస్తారు..

# టిప్పర్ లారీలో మంటలు..డ్రైవర్ సురక్షితం

**రంగారెడ్డి రాజేంద్రనగర్ ప్రజాబలం ప్రతినిధి**శివరాంపల్లి 294 పిల్లర్ నెంబర్ వద్ద నడుస్తున్న టిప్పర్ లారీ లో మంటలు చెలరేగాయి. మంటలు చూసిన డ్రైవర్ టిప్పర్ లారీ ని రోడ్డు పక్కకు నిలిపి వేసి కిందకు దిగేసాడు. స్థానికులు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసారు. కంట్రోల్ కాకపోవడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, మంటలను అదుపు చేసారు.

# ఏడాది ముందే ముగిసిన చరిత్ర

నక్సల్ ఉద్యమం చివరి దశకు చేరుకుంది. 2026 మార్చి నాటికి వారి కథ ముగించేస్తాం" ఈ మధ్య కాలంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు ఇవి. కానీ జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అంతకంటే ముందే మావోయిస్టు ఉద్యమాన్ని అణిచేసే పనిలో కేంద్ర బలగాలు ఉన్నట్టు కనిపిస్తోంది. కొత్త ఏడాది వచ్చి 20 రోజులు పూర్తికాకముందే రెండు ఎన్‌కౌం టర్లలో 40 మంది మావోయిస్టులు మృత్యువాత పడ్డారు. తాజాగా జరిగిన ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో 16 మంది చనిపోయారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి, గుడ్సా లాంటి వాళ్ళు ఉన్నారు. ఇది మావోయిస్టులకు చావు దెబ్బగా చెప్పవచ్చు.కోబ్రా, అఖీఖఈ దళాలతో పాటు లొంగిపోయిన మాజీ నక్సలైట్స్‌కు శిక్షణనిచ్చి మావోయిస్టులపైకి ప్రయోగించడం భద్రతా దళాలకు ప్లస్ అయింది. దండకారణ్యంలోని అణువణువు తెలిసిన ఈ మాజీ నక్సలైట్లను ముందు పెట్టి భద్రత దళాలు వేట కొనసాగిస్తున్నాయి. దాదాపు 1000 మంది సైనికులు పన్నిన పద్మవ్యూహంలో 60 మంది మావోయిస్టులు చిక్కుకుపోయినట్టు సమాచారం. ఎటువైపు తప్పించుకోకుండా వారికున్న అన్ని దారులు మూసేయడంతో నక్సలిజం చిక్కుకుపోతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒకప్పుడు బలంగా ఉన్న మావోయిస్టులు ఇప్పుడు తుడిచిపెట్టుకుపోయారు. ఇక్కడ వారు చేసిన చివరి అతి పెద్ద ఆపరేషన్ అరకు ఎమ్మెల్యే కిడారు సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమా హత్యలే. ఇది జరిగి 7 ఏళ్లు దాటిపోయింది. ఆ ఘటన తర్వాత ఉత్తరాంధ్రలో పోలీసుల ఎదురుదాడి ఎక్కువ అవ్వడంతో యాఃలో మావోయిస్టులు ఖాళీ అయిపోయారు. ఆ హత్యలకు సూత్రధారి చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. ఒకప్పుడు కొన్ని ప్రాంతాల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన మావోయిస్టులు ఇప్పుడు నాయకులు లేక అల్లాడుతున్నారు. ఖీఇ, అజాద్ లాంటి వాళ్లు చనిపోయారు. గణపతి ఏమయ్యాడో తెలియదు. హిడ్మా అజ్ఞాతంలో ఉన్నాడు. మిగిలిన నాయకుల్లో కొందరు వృద్ధాప్యంతోనూ, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దీంతో మావోయిస్టులకి దిశానిర్దేశం చేసేవారు కరవయ్యారు. ప్రజల మద్దతు కోల్పోవడం. ఒకప్పుడు మావోయిస్టు ఉద్యమానికి పీడిత గ్రామాల మద్దతు ఉండేది. కాని ఇటీవల కాలంలో ప్రజలకు చట్టాలపై అవగాహన పెరగడం, ఎక్కడ ఏం జరిగినా ప్రభుత్వంలోని పెద్దల వరకు ఆ సమస్యను తీసుకెళ్లే అవకాశం ఉండడంతో అన్నలపై ఆధారపడాల్సిన అవసరం మారుమూల గ్రామాలకు కూడా లేకుండా పోయింది. దిశ లేని ప్రయాణం60 ఏళ్ల మావోయిస్టు ఉద్యమం చెప్పుకోవడానికి ఒకటి రెండు విజయాలు మినహా సాధించిందేమీ లేదనే అభిప్రాయం సామాన్యుల్లోకి వెళ్లిపోయింది. నేపాల్ లాంటి దేశాల్లో సైతం చివరికి తుపాకీ విడిచిపెట్టి ఓటింగ్ ద్వారా అధికారంలోకి రాగలిగారు వామపక్ష అతివాదులు. చాలా దేశాల్లో ఇదే పరిస్థితి ఉంది. మన దేశంలో మాత్రం మావోయిస్టు ఉద్యమానికి ఎండ్ పాయింట్ ఏంటి అన్నది వాళ్ల నాయకులే స్పష్టత ఇవ్వలేని పరిస్థితి ఉంది. పోలీసులు మావోయిస్టుల మధ్య జరుగుతున్న 60 ఏళ్ల రక్తపాతానికి అంతిమ అధ్యాయం ఏంటనేది ఎవరూ చెప్పలేరు. ఆగిపోయిన రిక్రూట్మెంట్లుఒకప్పుడు మావోయిస్టులు ఉన్నత విద్యాసంస్థల్లో చదివి నిరుద్యోగం, ప్రజా సమస్యల పట్ల ఆవేశం ఉన్న వారిని గుర్తించి తమ ఉద్యమంలోకి ఆహ్వానం పలికేవారు. కానీ ఇప్పుడు గ్లోబలైజేషన్ పుణ్యమా అంటూ ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా ఏదో ఒక రంగంలో ఉపాధి పొందే ఛాన్సెస్ ఎక్కువగానే ఉన్నాయి. దానికి తోడు సంప్రదాయ కోర్సుల స్థానంలో ఇంటర్మీడియట్ నుంచే ఎంసెట్ అని ఐఐటీ అని స్టూడెంట్స్‌కి చదువు తప్ప మరో అంశం మీద దృష్టి పెట్టేంత టైం దొరకడం లేదు. పోటీ ప్రపంచంలో పరిగెట్టడం మినహా అతివాద ఉద్యమంలోకి అడుగుపెట్టే అంత టైం లేదు. దానితో బాగా చదువుకున్న విద్యావంతులు మావోయిస్టుల్లోకి రిక్రూట్ కావడం లేదు వేటాడేస్తున్న భద్రతా దళాలుఒకప్పుడు ఏదైనా ఎన్కౌంటర్ జరిగితే దాని మీద వంద ఎంక్వయిరీలు, ప్రజాసంఘాల పోరాటాలను పోలీసులు ఎదుర్కోవాల్సి వచ్చేది. అది ఎదురు కాల్పుల్లో భాగంగా జరిగిందని వారి నుంచి వివరణ వచ్చేది. రాజకీయ పార్టీలు కూడా వాటిపై స్పందించడానికి పెద్దగా ఇష్టపడేవి కావు. కానీ ప్రస్తుతం మావోయిస్టులపై జీరో టోలరెన్స్‌తో ఉన్నామని లొంగిపోవడం లేదాచచ్చిపోవడం తప్ప మరొక ఆప్షన్ లేదని కేంద్ర హోంమంత్రి స్థాయిలో డైరెక్ట్‌గా చెప్పేస్తున్నారు. అందుకే భద్రతా దళాలు మరింత వేగంగా చొచ్చుకుపోతున్నాయి. పెరిగిన సాంకేతిక సహాయంపోలీసులు, భద్రతా దళాలకు గతంలో ఎన్నడూ లేనంత సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. ఇన్‌ఫ్రారెడ్, నైట్ విజన్ కెమెరాలు, డ్రోన్ల వినియోగం కేంద్ర బలగాలకు బాగా ఉపయోగపడుతున్నాయి. ముఖ్యంగా డ్రోన్ల సహాయంతో దట్టమైన అడవుల్లోనూ మావోయిస్టుల కోసం జల్లెడ పట్టేస్తున్నారు. మావోయిస్టులు మాత్రం ఇంకా చాలావరకు సంప్రదాయ ఆయుధాలతో పోరాడుతున్నారు. దీంతో భద్రతా దళాలదేపై చేయి అవుతోంది. అర్బన్ ఏరియా నుంచి కరువైన మద్దతు ఒకప్పుడు మావోయిస్టులకు అర్బన్ ఏరియాల్లో సైతం షెల్టర్స్ ఉండేవి. అలాంటి వాటిని ఉపయోగించుకునే గతంలో ఐపీఎస్ వ్యాస్, ఉమేష్ చంద్ర లాంటి ఆఫీసర్లను హత్య చేశారు నక్సలైట్లు. కానీ రాను రాను అర్బన్ ఏరియాల్లో మావోయిస్టులకు మద్దతు కరవైంది. షెల్టర్స్ మొత్తం పోలీస్ నిఘాలోకి వచ్చేశాయి. దానితో ఉన్న కొద్దిమంది నక్సలైట్లు రిమోట్ ఏరియాలకే పరిమితం అయిపోయారు. అలాంటి వారిని వివిధ శాఖల భద్రత దళాలు సంయుక్తంగా వేటాడుతున్నాయి. ఇవన్నీ చూస్తుంటే అమిత్ షా చెప్పినట్టు మావోయిస్టు సాయుధ ఉద్యమం క్లైమాక్స్‌కు చేరినట్టే కనిపిస్తోంది.

# కుంభమేళలో భారీగా స్నానాలు



న్యూఢిల్లీ, జనవరి 28, (న్యూస్ పల్స్) మహా కుంభమేళా 2025.. ఇప్పుడు అన్ని దారులు పవిత్ర ప్రయాగ్ రాజ్ వైపే.. భక్త జనసంద్రానికి తీరమా.. అన్నట్టుగా త్రివేణి సంగమం సకల జనుల సందడితో కిక్కిరిసిపోతుంది.. ఈ నెల 13న మొదలైన మహాకుంభమేళ వచ్చే నెల 26 వరకు కొనసాగుతోంది. విభుడు, దేవాదిదేవతలు దివి నుంచి దిగి వచ్చే అమృత కాలమే మహా కుంభమేళ. ఈ 45 రోజుల్లో ఏ రోజులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరాలు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. డే బై డే రద్దీ పెరుగుతోంది. ఇప్పటికే కోట్ల మంది భక్తులు స్నానం ఆచరించారు . ఇన్ని రోజులు ఒక లెక్క. ఈ నెల 29న పోటెత్తే రద్దీ మరో లెక్క. జనవరి 29 ఈసారి మహాకుంభమేళలో వెరీ వెరీ స్పెషల్. ఎందుకంటే ఆరోజు అద్వీతియమైన రోజు. బుధవారం మాఘమాస మౌని అమావాస్య మహిమాన్వితమైన సుదినం..మహాకుంభ మేళలో స్నానమాచరించడమే ఎంతో పుణ్యం. ఇక మాఘ మాస మౌని అమావాస్య కలిసొచ్చిన వేళ.. గంగా స్నానం చేస్తే మరెంతో పుణ్యం. దానాలు చేస్తే జన్మ ధన్యం అనేది భక్తుల విశ్వాసం.. మౌని అమావాస్య రోజున అందరూ షాహి స్నాన్ ఆచరిస్తారు..మౌని అమావాస్య ధ్యానానికి జ్ఞానానికి చిహ్నం. ఆరోజు మౌనంగా వుంటూ ..పరమేశ్వుడిని ధ్యానిస్తూ పవిత్ర గంగా స్నానంచేసి పితృదేవుళ్లకు నీరాజనాలు అర్పిస్తారు. తద్వారా పూర్వీకులకు సద్గతులు కలగడం సహా అందరికీ సకల శుభాలు కలుగుతాయంటారు పండితులు. మహాకుంభమేళానే ఎంతో మహిమాన్వితం. ఇక ఈసారి మౌని అమావాస్య కలిసిరావడం మరెంతో శుభప్రదం..ఇప్పటికే మహా కుంభ మేళాలకు కోట్లలో తరలి వస్తున్నారు భక్తులు.ఇక మాఘ మాస మౌన అమావాస్య ఒక్కరోజే పది కోట్లకు మంచి భక్తులు తరలి వస్తారనేది అంచనా. మౌన అమావాస్య కోసం భారత రైల్వే 150 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఎవరికీ ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా యూపీ సర్కార్ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.ఈసారి ప్రయాగ్ రాజ్‌లో యువతరంగాల జోరు వెల్లి విరుస్తోంది. ఎక్కడ చూసినా యువోత్సాహం కనిపిస్తోంది. పీఠాధిపతులు, సన్యాసులు, నాగా సాధువులు, పెద్దవాళ్లకు దీటుగా యువత కన్పిస్తున్నారు. భక్తిశ్రద్ధలతో కుంభమేళలో పాల్గొంటున్నారు. కుంభమేళాకు వస్తున్న యువత గురించి ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు.. దేశంలోని యువత తమ ఆచార సంప్రదాయాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడతాయన్నారు ప్రధాని. ఇక మౌని అమావాస్య కోసం దేశ విదేశాల నుంచి యువత ప్రయాగ్ రాజ్ పయనమైంది. జనవరి 29? బుధవారం.. మాఘమాస మౌని అమావాస్య?మహాకుంభ మేళ సందడి ఇక పక్కగా మరో లెవల్ కానుంది.

## ఢిల్లీలో గ్యారంటీ వార్

న్యూఢిల్లీ, జనవరి 28, (న్యూస్ పల్స్) ఢిల్లీ ఎన్నికల యుద్ధంలో గ్యారంటీ వార్ కొనసాగుతోంది. ఎన్నికల హామీల విషయంలో ఆప్, బీజేపీ ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. బీజేపీ మూడు మేనిఫెస్టోలు విడుదల చేసి ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎన్నో పథకాలను ప్రకటించింది. దీనికి కౌంటర్‌గా కేజ్రీవాల్ కూడా కొత్త ఎత్తుగడ వేశారు. ఇన్నాళ్లూ ఒక్కో పథకాన్ని ప్రకటిస్తూ వచ్చిన ఆమ్‌ఆద్మీ చీఫ్ కేజ్రీవాల్, పూర్తిస్థాయి మేనిఫెస్టోని ప్రకటించారు. 15 గ్యారంటీలను ఆయన ప్రకటించారు. యువతకు ఉద్యోగాలు కల్పించడమే మా తొలి ప్రాధన్యత అని అన్నారు కేజ్రీవాల్. ? మహిళా సమ్మాన్ యోజన కింద మహిళలకు నెలకు రూ.2100 ఇస్తామన్నారువాటర్ మాఫియాకు చరమగీతం పాడుతానని కేజ్రీవాల్ ప్రకటించారు. సీనియర్ సిటిజన్లకు సంజీవని యోజన పథకం అమలు చేస్తామన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, అంబేద్కర్ స్కాలర్‌షిప్ స్కీమ్, ఢిల్లీ మెట్రోలో 50% రాయితీ కల్పిస్తామని తెలిపారు. 24 గంటల పాటు ఉచిత మంచినీటి పథకం , యమునా నదిని కాలుష్య రహితంగా చేయడం.. ఢిల్లీ రోడ్లను బాగు చేయడం తమ ప్రధాన లక్ష్యమన్నారు మోదీ.యితే కేజ్రీవాల్ తీరుపై మండిపడ్డారు బీజేపీ నేతలు యమునా నది జలాలు విషతుల్యం కావడానికి ఆప్ పాలనే కారణమన్నారు. పంజాబ్‌లో అంబేద్కర్ విగ్రహం ధ్వంసానికి కేజ్రీవాల్ బాధ్యత వహించాలంటూ ఆందోళన చేపట్టారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు పొరుగున్న ఉన్న హర్యానా , యూపీ బీజేపీ ప్రభుత్వాలు కలుషిత జలాలను విడుదల చేస్తున్నాయని కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలు చేశారు.. ఈసీకి ఫిర్యాదు చేశారు. అయితే కేజ్రీవాల్ మరో కొత్త డ్రామా మొదలుపెట్టారని బీజేపీ విమర్శించింది.

# వేటాడుతున్న ట్రంప్...



న్యూయార్క్, జనవరి 28, (న్యూస్ పల్స్) అమెరికాలో అక్రమంగా ఉంటున్న వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తరువాత అమెరికాలో అక్రమ వలసదారులను తరిమేస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. చెప్పినట్లుగానే.. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటినుంచే ట్రంప్ తన వేటను మొదలు పెట్టాడు. పెద్దెత్తున ఇల్లీగల్ ఇమిగ్రేట్లను అరెస్టు చేస్తూ.. వారి దేశాలకు సంకెళ్లు వేసి మరీ ప్రత్యేక విమానాల్లో పంపిస్తున్నారు. ఈ క్రమంలో పలు దేశాలు ట్రంప్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కొలంబియా అధ్యక్షుడు అమెరికా సర్కార్ తీరుపై తిరగబడ్డాడు. మా దేశస్తులను సంకెళ్లు వేసి ప్రత్యేక విమానంలో పంపిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు.. అమెరికా నుంచి వలసదారులతో వెళ్లిన రెండు సైనిక విమానాలను ల్యాండ్ అయ్యేందుకు అనుమతి ఇవ్వలేదు. దీంతో కొలంబియా తీరుపై ట్రంప్ ఫైర్ అయ్యారు. ఆ దేశం నుంచి పంపే వస్తువులపై సుంకాలు పెంచుతామని, ఆంక్షలు విధిస్తామని హెచ్చరించడంతో కొలంబియా వెనక్కి తగ్గి విమానాలకు అనుమతిచ్చింది. మరోవైపు అమెరికాలోని ఇండియన్స్ ఉండే రాష్ట్రాల్లోనూ, చర్చ్ లు, స్కూళ్లలో, గురుద్వారాల్లోనూ అధికారులు తనిఖీలు చేస్తున్నారు.న్యూయార్క్, న్యూజెర్సీ రాష్ట్రాల్లోని గురుద్వారాల్లో యూఎస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్), ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ ఫోర్స్మెంట్ (ఐసీఈ), కస్టమ్స్ బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) సంస్థల అధికారులు సంయుక్తంగా దాడులు చేస్తున్నారు. ఆ రెండు రాష్ట్రాల్లోని గురుద్వారాలు సిక్కు వేర్పాటువాదులకు, అక్రమ వలసదారులకు అడ్డాలుగా మారిపోయినందుకే తనిఖీలు చేపుడుతున్నామని అమెరికా అధికారులు తెలిపారు. అయితే, గురుద్వారాల్లోకి సాయుధ అధికారులు, భద్రతా సిబ్బంది ప్రవేశించడంపై సిక్కు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ట్రంప్ ప్రభుత్వం చర్యలు గురుద్వారాల పవిత్రతను, సిక్కుల విశ్వాసాలను దెబ్బతీసేలా ఉందని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని సిక్కు అమెరికన్ లీగల్ డిఫెన్స్ అండ్ ఎడ్యుకేషన్ ఫండ్ ప్రకటించింది.అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన కొన్ని గంటలకే ఆ దేశంలోని అక్రమ వలసదారులపై డీహెచ్ఎస్ అధికారులు వేట మొదలు పెట్టారు. ఈ క్రమంలో గత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హయాంలో జారీ చేసిన గైడ్ లైన్స్ ను డీహెచ్ఎస్ రద్దు చేసింది. దీంతో ప్రార్థనా స్థలాలతో పాటు స్కూళ్లు, వైద్యశాలలు వంటి సెన్సిటివ్ ఏరియాల్లోకి సైతం ఐసీఈ, సీబీపీ, అధికారులు వెళ్లి తనిఖీలు చేపట్టేందుకు మార్గం సుగమం అయింది. తెలుగు ప్రజలు ఉండే రాష్ట్రాల్లో అమెరికా అధికారుల వేట కొనసాగుతుంది. దీంతో అక్రమంగా అమెరికా వెళ్లి ఆయా రాష్ట్రాల్లో తలదాచుకుంటున్న వారు భయంతో వణికిపోతున్నారు.వివిధ దేశాలకు చెందిన లక్షల మంది విద్యార్థులు ఎఫ్-1 వీసాలపై అమెరికాకు వెళ్లారు. అయితే, అక్కడ చదువు ఖర్చుల కోసం కళాశాలల బయట పార్ట్ టైం ఉద్యోగాలు చేసుకుంటున్నారు. తాజాగా ట్రంప్ సర్కార్ చర్యలతో వారంతా హడలిపోతున్నారు. మరోవైపు ట్రంప్ బాధ్యతలు చేపట్టిన వెంటనే దేశ దక్షిణ సరిహద్దు ప్రాంతాల్లో జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించారు. అక్రమ వలసదారులకు అడ్డుకట్ట వేయడానికి శాండియాగో, ఎల్ పాసోల్లో 15వేల మంది సైనికులను అమెరికా ప్రభుత్వం మోహరించింది.షికాగో, అరిజోనా, కాలిఫోర్నియా, కొలరాడో, జార్జియా, నెబ్రాస్కా, టెక్సాస్, రాష్ట్రాల్లోనూ స్పెషల్ ఆపరేషన్లు చేపట్టనున్నట్లు ఫెడరల్ అధికారులు తెలిపారు. డెన్వర్ లో 50 మందిని అరెస్టు చేశారు. వారిని నుంచి కొకైన్, హ్యాండ్ గన్స్, నగదు స్వాధీనం చేసుకున్నారు. అమెరికా వ్యాప్తంగా శని, ఆదివారాల్లో 1242 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్లు ఐసీఈ అధికారులు తెలిపారు

# వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం...

న్యూఢిల్లీ, జనవరి 28, ఇప్పటి వరకు విస్తృత అధికారాలతో వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటున్న వక్ఫ్ బోర్డును సంస్కరించేందుకు సిద్ధమైన కేంద్రం.. వక్ఫ్ సవరణ బిల్లుతో ముందుకు వచ్చింది. తొలుత ఈ బిల్లును దేశ పార్లమెంట్ లో ప్రవేశపెట్టారు. విపక్ష సభ్యుల డిమాండ్ తో బిల్లును అధ్యయనం చేసి సవరణలు సూచించేందుకు సంయుక్త పార్లమెంటరీ కమిటీ ముందుకు పంపించారు. సుదీర్ఘ విచారణ చేపట్టిన ఈ కమిటీ.. వక్ఫ్ సవరణ బిల్లుకు 14 సవరణలతో ఆమోదం తెలిపింది. దీంతో.. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు చర్చకు రానుంది. ఈ విషయాన్ని జేపీసీ కమిటీ ఛైర్మన్ జగదాంబికా పాల్ వెల్లడించారు.దేశ వ్యాప్తంగా వేలాది ఎకరాలను తమవిగా చెప్పుకుంటూ.. కొన్నాళ్లుగా వివాదాస్పదంగా వ్యవహరిస్తోంది వక్ఫ్ బోర్డు. అలహాబాద్ హైకోర్ట స్థలాన్ని తనదిగా ప్రకటించింది. అనేక హిందూ ఆలయాలు, క్రైస్తవ సంఘాల భూములతో పాటు ఏళ్లుగా ఇతరుల ఆధీనంలోని ఆస్తుల్ని తనవిగా ప్రకటించుకుంటోంది. ఈ విషయమై దేశంలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో.. వక్ఫ్ యాక్ట్ ? 1954, వక్ఫ్ (సవరణ) చట్టం 1984 లలో కొన్ని కీలక మార్పులు చేసేందుకు నిర్ణయించింది.చట్ట సవరణలో మార్పుచేర్పులు సూచించాల్సిందిగా కోరుతూ.. సంయుక్త పార్లమెంటరీ సంఘానికి సిఫార్సు చేశారు. తాజాగా.. ఈ బిల్లుపై పలు దఫాలుగా సమావేశమైన కమిటీ ముందుకు మొత్తంగా 44 సవరణలు వచ్చాయి. వాటిలో 14 సవరణలకు జేపీసీ ఆమోదించింది. మరో 26 సవరణలను పక్కన పెట్టేంసింది. సభ్యులు సూచించిన సవరణలన్నింటిపై ఓటింగ్ నిర్వహించగా.. మెజారిటీ ప్రాతిపదికన నిర్ణయం తీసుకున్నారు. కాగా విపక్షాలు సూచించిన సవరణలను సమర్థిస్తూ 10 ఓట్లు, వ్యతిరేకిస్తూ 16 ఓట్లు వచ్చాయి.. దాంతో అవి ఆమోదం పొందలేకపోయాయి.ఈ బిల్లుకు సవరణలు సూచించే విషయమై కమిటీలోనూ వాదనలు, ప్రతివాదనలు జరిగాయి. ఇటీవల నిర్వహించిన సమావేశంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన 10 మంది విపక్ష ఎంపీలు నిరసనకు దిగడంతో.. వారందరినీ ఓ రోజుంతా సస్పెన్షన్ చేయాల్సి వచ్చింది. దాంతో.. సస్పెండైన ఎంపీలంతా నిరనసలకు దిగారు. కమిటీ ఛైర్మన్ జగదాంబికా పాల్ సరిగా వ్యవహరించడం లేదని, కావాలనే పక్షపాతంగా వ్యవహరిస్తున్నారంటూ లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే తాజాగా విపక్ష పార్టీల నేతలు మరోసారి కమిటీ తీరుపై విమర్శలు చేస్తున్నారు. కేవలం అధికార కూటమి నేతల మార్పులకే చోటు లభించడం, విపక్ష పార్టీల సభ్యుల మార్పులకు తిరస్కరణ ఎదురుకావడాన్ని తప్పుబడుతున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ జరగలేదని ఆరోపించిన ఎంపీలు.. కమిటీ ఛైర్మన్ తమ వాదనలు వినలేదని, ఏకపక్షంగా వ్యవహరించారంటూ ఆరోపిస్తున్నారుఅయితే ఈ ఆరోపణలను వక్ఫ్ సవరణ బిల్లుపై ఏర్పాటైన జేపీసీ ఛైర్మన్ జగదాంబికా పాల్ తోసిపుచ్చారు. తనకు అప్పగించిన బాధ్యతల్ని సజావుగానే నిర్వహించానని, అంతా ప్రజాస్వామ్యబద్ధంగానే జరిగిందని అన్నారు. విపక్ష సభ్యులు చెబుతున్న దాంట్లో నిజం లేదన్నారు. అంతా నిబంధనల మేరకే నడుచుకున్నానని, కమిటీలో ఓటింగ్ నిర్వహించే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# అక్కడ పేషంట్ కేర్ సిబ్బందే వైద్యులు

**మహబూబాబాద్ ప్రజాబలం ప్రతినిధిజిల్లా** గూడూరు మండలం సామాజిక ఆరోగ్య కేంద్రంలో పేషంట్ కేర్ వైద్యులుగా మారి వైనం వెలుగులోకి వచ్చింది. క్రిమిసంహారక మందు సేవించి వచ్చిన రోగికి పేషంట్ కేర్ వైద్యం చేసిన సంఘటన తీవ్ర స్థాయిలో మండి పండారు స్థానికులు.

గూడూరు మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన తుర్రేం సునీల్ (29) కుటుంబ ఆర్థిక భారంతో పురుగుల మందు సేవించారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. ఆస్పత్రికి రాగానే డ్యూటీలో ఉండవలసిన వైద్యురాలు నవత డ్యూటీలో లేకపోవడంతో పేషెంట్ కేర్ మరియు నర్సు ఇద్దరూ కలిసి వైద్యం చేసిన సంఘటన చోటుచేసుకుంది.

ప్రాణాలు కాపాడమని ఆసుపత్రికి వస్తే ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడం మా యొక్క ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని రోగి బంధువులు ఆరోపించారు..

వీధుల్లో ఉండవలసిన డాక్టర్ నర్సంపేట నుండి అప్ అండ్ డౌన్ చేస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వైద్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రోగి బంధువులు డిమాండ్ చేశారు...

## రేవంత్ లెక్కేంటో...

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి జనవరి 28** మరో నాలుగేళ్లే ఖచ్చితంగా మరోసారి కేసీఆర్ సీఎం అవుతారని భారత రాష్ట్ర సమితి నేతలు అంటున్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వంపై పూర్తి స్థాయిలో వ్యతిరేకత పెరిగిందని రేవంత్ రెడ్డి ఇలాంటి పాలన నాలుగేళ్లు చేస్తే మరో పదిహేనేళ్లు ప్రజలు బీఆర్ఎస్‌కు అధికారం ఇస్తారని అంటున్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం.. తెలంగాణ ప్రజలు తనకు పదేళ్లు అధికారం ఖచ్చితంగా ఇస్తారని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. తన నమ్మకానికి ఆయన ఓ లాజిక్ కూడా చెబుతున్నారు. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. యువతకు ఉద్యోగాలు కల్పించేలా పదేళ్లకు సరిపడా ప్రణాళికలు వేయమని చెప్పానని దాని ప్రకారం ఏం కావాలన్నా చేస్తామన్నారు. ఐదేళ్లే అధికారం కదా పదేళ్లకు ప్రణాళికలు ఎందుకో కూడా రేవంత్ చెప్పారు. తెలంగాణ సమాజం ఎవరికైనా పదేళ్ల సమయం ఇస్తోందని రేవంత్ చెబుతున్నారు. చంద్రబాబు రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. తర్వాత వచ్చిన వైఎస్ఆర్‌కు కూడా రెండు సార్లు గెలిచారు. తర్వాత కేసీఆర్ కు కూడా టర్మలు చాన్సిచ్చారని.. ఆలా ఎవరు పదవి చేపట్టినా పదేళ్లు చాన్స్ ఇస్తున్నారు. ఇప్పుడు తనకు కూడా రెండు సార్లు చాన్స్ ఇస్తారని రేవంత్ అంటున్నారు. ఆ నమ్మకం తనకు ఉందంటున్నారు. రేవంత్ రెడ్డి చెప్పిన అంశం చూడటానికి బాగుంది. అయితే వారెవరికీ రెండో సారి కావాలని అధికారం ఇవ్వలేదు. వారి పాలనా తీరు చూసే ఇచ్చారని రాజకీయవేత్తలు గుర్తు చేస్తున్నారు. రాజకీయాల్లో లాజిక్కులకు చాన్స్ లేదు. గత మూడు సార్లు ఒక్కో పార్టీ రెండు సార్లు గెలిపించారని వచ్చే ఎన్నికలలోనూ మరోసారి కాంగ్రెస్ ను గెలిపించాలన్న రూలేం లేదని అంటున్నారు. గతంతో పోలిస్తే రాజకీయాలు మారిపోతున్నాయి.కేంద్రంలో ప్రభుత్వంపై అసంతృప్తి పెద్దగా పెరగకపోయినా రాష్ట్రాల్లో మాత్రం ప్రభుత్వాలపై అసంతృప్తి పెరగడానికి ఎంతో కాలం పట్టడం లేదు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి పదేళ్ల పాటు అధికారంలో ఉండాలన్న సంకల్పం ఉంది. రాజకీయాల్లో ఉన్న ఎవరికైనా అధికారాన్ని అందుకోవాలనే లక్ష్యం ఉంటుంది. అది అందుకున్న తర్వాత దాన్ని నిలబెట్టుకోవాలన్న ఆశయం ఏర్పడుతుంది. దానికి రేవంత్ రెడ్డి అతీతుడేమీ కాదు. ఆయనకు ఇంకా ప్లస్ పాయింట్ వయసు. యాభైల్లోనే ఆయన చేతికి సీఎం పీఠం వచ్చింది. కావాల్సినంత కష్టపడే ఓపిక ఉంటుంది. ఇప్పుడే ప్రభుత్వంపై అసంతృప్తి పెరిగిందని చెప్పడం కూడా తొందరపాటే. చివరి ఏడాదిలో జరిగే పాలనా పరమైన నిర్ణయాల ఆధారంగానే ప్రజలు ఎక్కువగా ఓటింగ్ ప్రయారిటీ తీసుకుంటారన్న అభిప్రాయం ఉంది.

# హైడ్రా అంటే నమ్మకం...

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి జనవరి 28,** హైదరాబాద్ డిజాస్టర్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్' ను ప్రజలు విశ్వసించారు. ఎందుకో తెలియదు కానీ.. దానికి ఫిర్యాదు చేస్తే తమ సమస్యకు వెంటనే పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు. అందుకే హైడ్రా అధికారులు నిర్వహించే ప్రజావాణికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుంది. ప్రతి సోమవారం ప్రజల నుంచి వినతులను స్వీకరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ నిర్ణయించిన తర్వాత హైదరాబాద్ పరిధిలో ఉన్న అనేక ఆక్రమణల గురించి సమస్యలు ఎక్కువగా హైడ్రా అధికారులకు అందుతున్నాయి. ప్రతి సోమవారం క్రమం తప్పకుండా ప్రజావాణి నిర్వహిస్తుండటంతో ప్రజలు కూడా వారిని నమ్మి అక్కడకు వచ్చి వినతులను సమర్పిస్తున్నారు. కొన్ని దశాబ్దాలుగా హైదరాబాద్ నగర పరిధిలో అనేక ఆక్రమణలు చోటు చేసుకున్నాయి. పోలీసులకు, రెవెన్యూ అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించకున్నా లాభంలేదు. వ్యక్తిగతంగా తమ భూములను ఆక్రమించారని కొందరు, నాలాలను, చెరువులను ఆక్రమించి నిర్మాణాలను చేపడుతున్నారని ఇలా అనేక రకాలుగా అక్రమాలు సాగుతున్నా అధికారులు పట్టించుకోలేదు. ఈ సమయంలో హైడ్రా రావడం, అది వేగంగా వెళ్లి బుల్ డోజర్ తో కూల్చివేతలను ప్రారంభిచండంతో ప్రజల్లో ఒక నమ్మకం ఏర్పడింది. మిగిలిన శాఖల అధికారులు చుట్టూ తిరిగే కంటే హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేస్తే ఆక్రమణలను తొలగిస్తారన్న నమ్మకం ఏర్పడింది. అందుకే ప్రతి సోమవారం జరిగే హైడ్రా ప్రజా వాణి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి తమ ఫిర్యాదులు అందచేస్తున్నారు. ఇప్పటి వరకూ వందలసంఖ్యలో ఫిర్యాదులు హైడ్రా అధికారులకు అందాయి. మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులపై కూడా కొన్ని ఫిర్యాదులు అందాయి. అయితే అందులో నిజానిజాలను పరిశీలించిన తర్వాత న్యాయపరమైన చిక్కులు ఏవీ లేకపోతే వెంటనే హైడ్రా అధికారులు రంగంలోకి దిగి కూల్చివేతలను ప్రారంభిస్తున్నారు. ప్రధానంగా నాలాలను, చెరువులను హైదరాబాద్ నగరంలో ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అదే సమయంలో వ్యక్తిగత సమస్యలు కూడా ఎక్కువగానే వస్తున్నట్లు హైడ్రా అధికారులు చెబుతున్నారు. కూడా హైడ్రా కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం జరుగుతుంది. ఉదయం పదిన్నర గంటలకు ఫిర్యాదులను నేరుగా ప్రజల నుంచి స్వీకరిస్తారు

# ఆర్టీసీ సమ్మె సైరన్...

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి జనవరి 28,** తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఆర్టీసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు సిద్ధమైన కార్మిక సంఘాలు.. 21 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసులను ఆర్టీసీ యాజమాన్యానికి అందించాయి.45 రోజుల్లోగా తమ సమస్యలను పరిష్కరించాలని లేకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలలైనా తమ సమస్యలు పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అటు, ఆర్టీసీ కార్మిక సంఘాల రాకతో పోలీసులు భారీగా మోహరించారు.తెలంగాణ ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత మరోసారి సమ్మె సైరన్ మోగబోతోంది. 21 డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మిక సంఘాలు ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు అందజేయడం జరిగింది. 21 డిమాండ్లను సమ్మె నోటీసుల్లో పేర్కొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 14 నెలలు అవుతున్నా తమ సమస్యలు పట్టించుకోవడం లేదని ఉద్యోగులు వాపోయారుఎలక్ట్రిక్ బస్సుల పేరుతో డిపోలను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు కార్మిక సంఘాల నేతలు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంతో పాటు వేతనాల పెండింగ్ బకాయిల సమస్యలను పరిష్కరించాలన్నారు. మొత్తం 21 డిమాండ్లతో ఆర్టీసీ యాజమాన్యానికి కార్మిక సంఘాల నేతలు నోటీసులు ఇచ్చారు.తెలంగాణ ఆర్టీసీలో కార్మిక సంఘాలకు గుర్తింపు లేదు. భవిష్యత్తులో ఆర్టీసీ కార్మిక సంఘాలు ఉండవంటూ చెప్పే ప్రయత్నం గతంలో జరిగింది. ఈ క్రమంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు యాజమాన్యానికి నోటీసులు ఇచ్చాయి. ఇప్పటికే ఆర్టీసీలో కార్మికులను గుర్తించాలంటూ కొన్ని యూనియన్లు లేబర్ కమిషన్ కు వెళ్లాయి. దానికి సంబంధించి హైకోర్టులో కొంత ఇష్యూ నడుస్తోంది.తాజాగా సుదీర్ఘ కాలం తర్వాత తెలంగాణ ఆర్టీసీలో 21 డిమాండ్ల సమస్య పరిష్కారానికి కార్మిక సంఘాలు నోటీసులు జారీ చేయడంపై యాజమాన్యం ఏ విధంగా ముందుకు వెళ్తుంది అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతానికి ఎండీ అందుబాటులో లేకపోవడంతో ఏడీ మునిశేఖర్ కి ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నాయకులు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది.ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో డిపోలను ప్రభుత్వం ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం చేస్తోందని కార్మిక సంఘాల నేతలు ప్రధానంగా చేస్తున్న ఆరోపణ. వీటితో పాటు గతంలో ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అప్పటి సర్కార్ కూడా నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన కార్యచరణ సిద్ధం చేయాలన్నది డిమాండ్. దీంతో పాటు 2021 పీఆర్సీ, 2017 పెండింగ్ వేతనాలు చెల్లించాలంటున్నారు. ఇక, ఆర్టీసీ కార్మికులు ఎవరైనా రిటైర్ అయితే అతడికి రావాల్సిన బకాయిలు రావడం లేదని.. వాటిని సత్వరమే రిలీజ్ చేయాలన్నది మరో ప్రధాన డిమాండ్.ఇదిలా ఉంటే ఎలక్ట్రిక్ బస్సుల ఆవిర్భావంతో డ్రైవర్ల ఉపాధి కోల్పోయే పరిస్థితి ఉందని కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో కొత్త బస్సులను కొనుగోలు చేయాలని.. ఉన్న డ్రైవర్లను కొనసాగించాలనే డిమాండ్‌ను కూడా కార్మికులు ప్రభుత్వం ముందు ఉంచారు. ఆర్టీసీ జేఏసీ యాజమాన్యానికి తమ డిమాండ్లు వివరించేలా స్పష్టమైన నోటీసు ఇచ్చారు. సమ్మె చేసే ఆలోచనలో ఉన్న కార్మిక సంఘాల నేతలు, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. అయితే ఈ సమ్మెకు ఆర్టీసీ ఉద్యోగులు పూర్తిగా మద్దతు ఇస్తారా లేదా అనేది తెలియాలంటే వేచి చూడాల్సిందే. అయితే వీరు గనుక ఈ సమ్మెకు మద్దతు ఇస్తే రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులు బంద్ అవుతాయి. అంతేకాదు ఉచిత బస్సు పథకం

# నాగోబా సందడి...



**అదిలాబాద్ప్రజాబలం ప్రతినిధి జనవరి 28,** ఆదిలాబాద్ లో అడవుల్లో ఆదివాసీ పండుగ సందడి మొదలైంది. ప్రత్యేక సంగీత వాయిద్యాలు మార్మోగుతున్నాయి. డోల్ డప్పులతో అడవుల జిల్లా గూడేలు ప్రతిధ్వనిస్తున్నాయి. ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా జాతరకు ముహూర్తం సమీపిస్తుండడంతో దేశం నలుమూలల నుంచి గిరిజనం అడవుల జిల్లా ఆదిలాబాద్ బాట పడుతున్నారు. సంస్కృతి సంప్రదాయాలను ప్రాణంలా చూసుకునే వేడుకతో సందడి మొదలైంది.గోదావరి, ప్రాణహిత, పెన్‌గంగ నదుల నడుమ ఆదిలాబాద్ అడవుల్లో జీవనం సాగిస్తున్న తొమ్మిది తెగల ఆదివాసీల సొంతం ఈ నాగోబా జాతర. గోండు, తోటి, పర్ధాన్, కోయా, కొలాం, అన్యద్, చెంచు, నాయక్‌పోడ్ తెగల తీరొక్క వాయిద్యాల వినసొంపైన సంగీతంతో ఇంద్రవెల్లి కేస్లాపూర్ మార్మోగుతోంది. పుష్యమాసం వచ్చిందంటే ఆ ధ్వని మరింత రెట్టింపై ఆకాశమంత విస్తరించిందా అన్నట్లు వినిపిస్తుంటే జంగుబాయి, నాగోబా, ఖాందేవ్ జాతరల్లో ప్రత్యేకంగా మోగుతున్న వాయిద్యాల శబ్దం విని తీరాల్సిందే. అందులో ప్రధానమైనవే పెప్రే, ధోలు, కాళికోం, గుమ్మెళ, పర్ర, వెట్టె, పెప్రె, తుడుం, డప్పు, పేటి. ఒక్కో తెగకు ఒక్కో వాయిద్యం అన్నట్లుగా తమ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ ఫరిడవిల్లుతోంది. ఆదిమ గిరిజన సంగీతం.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లోని ఆదివాసీ తొమ్మిది తెగల్లో కొలాం తెగ ప్రాచీనమైదని. వీరు ఆడే ఆట పాడే పాట భిన్నంగా ఉంటాయి. ఈ తెగ గిరిజనం డోలు, డప్పు, మృదంగం, గుమ్మెల, పిల్లనగ్రోవి వాయిద్యాలను వాయిస్తూ వాటికి అనుగునంగా నృత్యం చేస్తారు. పెళ్లిళ్లలో అయితే వేత, డెంసా అనే నృత్యాలను పోటీలుపడి చేస్తారు. ఇక నాయక్‌పోడ్ ఆడిపాడే తప్పెటగూళ్ల ఆటలు, రంజ, సన్నాయి, పిల్లనగ్రోవులు వాయిద్యాలు ఆకట్టుకుంటాయి. తోటి, పర్ధాన్ తెగ ఉపయోగించే కీకిరి వాయిద్యాన్ని తంత్రీలు, చర్మంతో కలిపి తయారు చేస్తారు. ఈ కీకిర వాయిద్యంతో కళాకారులు గోండు సంస్కృతికి చెందిన అన్సోరాని, సదర్బీడి వంటి కథలను కథాగానం చేస్తారు. ఆదివాసీలు ఉపయోగించే కొన్ని వాయిద్యాలు కేవలం పండుగలు, దేవతల కొలుపులు, జాతర కోసమే ఉపయోగిస్తారు. అటువంటి వాయిదాల్లో గుమేల, పర్ర, వెట్టె వంటి చర్మ వాయిద్యాలు. ప్రస్తుతం నాగోబా జాతర నేపథ్యంలో అడవుల్లో పండుగ సందడి మొదలైంది. పుష్య అమావాస్య రోజున నాగోబా జాతర ప్రారంభమవుతుంది. అర్ధరాత్రి వేళ గిరిజనులంతా కలిసి వెలుగు కోసం అన్వేషిస్తారు. తమ జీవితాల్లో వెలుగులు నింపాలని తమ ఆరాధ్య దైవం నాగోబాకు ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ జాతర 5 రోజులు సాగుతుంది. మూడో రోజు నిర్వహించే దర్బార్ సహా ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి.ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో క్రీ.శ 740లో పడియేరు శేషసాయి అనే నాగ భక్తుడు ఉండేవాడు. ఆయన నాగదేవతను దర్శించుకునేందుకు ఓసారి నాగలోకానికి వెళ్లాడు. నాగలో ద్వారాపాలకులు శేషసాయిని అడ్డుకున్నారు. అప్పుడు నిరుత్సాహంతో వెనుదిరిగిన శేషసాయి. పొరపాటున నాగలోకం ద్వారాలను తాకుతాడు. తమ తలుపులను సామాన్య మానవుడు తాకాడని తెలుసుకుని నాగరాజు ఆ6గహిస్తాడు. అప్పటి నుంచి ప్రాణభయంతో పండితుడిని కలిసి నాగదేవతను శాంతిపజేసే మార్గం చెప్పమని కోరతాడు.అప్పుడు పండితుడు ఏడు బిందెల్లో పెరుగు, నెయ్యి, తేకె, బెల్లం, పెసరపప్పు తదితర ఏడు రకాల నైవేద్యాలు సమర్పించి 125 గ్రామాల మీదుగా పయనిస్తూ పవిత్ర గోదావరి జలాలు తీసుకొచ్చి నాగరాజుకు అభిషేకం చేశాడు. తన భక్తిని మెచ్చుకున్న నాగరాజుకేస్లాపూర్‌లోనే శాశ్వత నివాసం ఏర్పరుచుకున్నాడు . ఆ ప్రాంతమే నాగోబా జాతరకు ప్రసిద్ధి. అప్పటి నుంచి ప్రతీ ఏడాది నాగరాజు విగ్రహానికి గిరిజనులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. జాతర చేస్తున్నారు.ఈ జాతరలో గుగ్గిల్ల వంశీయులు మాత్రమే కుండలు తయారు చేస్తారు. ఇది కూడా సంప్రదాయంలో భాగమే. గుగ్గిల్ల వంశీయులకు మెస్రం వశీయులకు మధ్య సంబంధాలు కొనసాగుతున్నాయి. పుష్యమాసంలో చందమామ కనిపించిన తర్వాత మెస్రం వంశీయులు గుగ్గిల్ల వంశస్తుల వద్దకు వెళ్లి కుండలు తయారు చేయమని చెబుతారు. వంటల కోసం పెద్ద కుండలు, కాగులు, వాటిపై పెట్టే పాత్ర, నీటి కుండలు కలిపి సుమారు 130కిపైగా తయారుచేస్తారు.వీటిలో గంగాజలం తీసుకొచ్చి వంట చేసి భక్తులకు భోజనం పెడతారు.ఈ జాతరలో మెస్రం వంశస్థులు ఎన్ని వేల మంది వచ్చినా వంటలు ఒడుకునేది మాత్రం 22 పొయ్యిల మీదనే. వీటిని ఎక్కడ పడితే అక్కడ పెట్టరు. కేవలం ఆలయ ప్రాంగణంలో మాత్రమే ఏర్పాటు చేస్తారు. ఇక్కడ ఉన్న ప్రహరీ లోపల గోడకు చుట్టూ దీపాలు వెలిగించేందుకు ప్రత్యేక అరలు ఉంటాయి. ఆ దీపాల వెలుగులో 22 పొయ్యిలమీద మెస్రం వంశీయులు వంతుల వారీగా వంటలు చేస్తారు.ఇక నాగోబా జాతరలో అత్యంత ముఖ్యమైనది దర్బార్. పూర్వం ఈ అడవిలోకి వెళ్లేందుకు ఎలాంటి సౌకర్యాలు లేవు. నాగరికులు అంటేనే ఆదివాసీలు భయపడేవారు. అక్కడి ప్రభుత్వ అధికారులు సైతం వెళ్లేవారు కాదు. అప్పుడే భూమి కోసం, భుక్తి కోసం విముక్తి కోసం కుమురంభీం నిజాం నవాబులతో పోరాడం చేసి వీరమరణం పొందాడు. దీంతో ఉలిక్కిపడిన నిజాం పాలకులు గిరిన ప్రాంత పరిస్థితుల గురించి తెలుసుకునేందుకు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్‌ను అక్కడికి పంపారు. ఆయన జాతరై దృష్టిపెట్టారు. కొండలు, కోనలు దాటి వచ్చి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరిచంకోవడానికి జాతరలో దర్బార్ ఏర్పాటు చేయాలని అనుకున్నాడు. అలా 1942 నుంచి దర్బార్ మొదలైంది. ఇప్పటికీ కొనసాగుతోంది.

# మలయాళ సీరియల్ ఆధారంగా మాధవీబాడీ మాయం...

## బ్లూరేస్ టెక్నాలజీతో సాక్ష్యాలు

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి జనవరి 28,** దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన మీర్‌పేట మాధవి హత్య కేసులో సంచనల విషయాలు వెలుగులోకి వచ్చాయి. మాజీ సైనికుడైన గురుమూర్తి తన భార్యను దారుణంగా హత్య చేయడమే కాకుండా అత్యంత పాశవికంగా శరీరా భాగాలను ఉడికించి మరీ మృతదేహం ఆనవాళ్లు లేకుండా చేశాడు. అయితే ఈ కేసులో పోలీసులు మరింత లోతుగా విచారించగా ఒళ్లు గగుర్పొడిచే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. కేసు నుంచి ఎలాగైనా తప్పించుకోవడానికి నిందితుడు మృతదేహం భాగాలను కుక్కర్‌లో కాకుండా హీటర్ సాయంతో విడతల వారీ ఉడికించాడని తెలిసింది. ఇందుకోసం అతను పొటాషియం హైడ్రాక్సైడ్ వాడినట్లు పోలీసులు గుర్తించారు.క్లూస్‌ను సేకరించేందుకు పోలీసులు అత్యాధునిక టెక్నాలజీ వాడినట్లు తెలిసింది. నిందితుడు గురుమూర్తి తన భార్య మృతదేహాన్ని మాయం చేసేందుకు ఎంతో తెలివిగా ప్లాన్ చేశాడు. మృతదేహాన్ని ముక్కలుగా నరికిన తర్వాత.. వాటిని ఉడికించడానికి పొటాషియం హైడ్రాక్సైడ్ ద్రావణంతో ఉడికించాడు. మృతదేహాన్ని నరికేందుకు కత్తి, చెక్క, మొద్దును కూడా వినియోగించాడని తెలిసింది. వీటిని ఎక్కడి నుంచి తీసుకొచ్చాడనే విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.నిందితుడు గురుమూర్తికి మాధవి బంధువుల అమ్మాయితో వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై దంపలు మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో ఇటీవల వారి బంధువుల ఇంట్లో జరిగిన వేడుకల్లో అత్తమామలు వ్యవహరించిన తీరు గురుమూర్తికి మరింత కోపం తెప్పించినట్లు తెలుస్తోంది. వివాహేతర సంబంధంతోపాటు అత్తమామలు చేసిన అవమానం మనసులో పెట్టుకున్న అతను తరచూ భార్యతో గొడవపడేవాడు. ఈ క్రమంలోనే సంక్రాంతి చేసుకునేందుకు భార్య, పిల్లలతో కలిసి నగరంలోని తన సోదరి ఇంటికి వెళ్లాడు. పిల్లలకు సెలవులు కావడంతో అక్కడే వదిలేసి జనవరి 14న భార్యను తీసుకుని ఇంటికి వచ్చాడు. ఆ మరుసటి రోజు రాత్రి భార్యతో గొడవపడిన గురుమూర్తి.. ఆగ్రహంతో తలపై బలంగా బాదడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.భార్య చనిపోయిందని నిర్ధారించుకున్న గురుమూర్తి.. ఎలాగైనా ఈ కేసు నుంచి బయటపడేందుకు మృతదేహం ఆనవాళ్లు లేకుండా చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో రాత్రంతా యూట్యూబ్‌లో వీడియోలు చూశాడు. మలయాళ క్రైమ్ థ్రిల్లర్ 'సూక్ష్మదర్శిని' వెబ్ సిరీస్ స్ఫూర్తితోనే హత్యలు చేసినట్టు పోలీసుల విచారణలో తేలింది. సూక్ష్మదర్శిని వెబ్‌సీరిస్‌లో దత్తత తీసుకున్న కుమార్తెను తల్లి, సోదరుడు చంపేస్తారు. ట్యాంకులో వేసి కెమికల్స్ పోసి డెడ్‌బాడీని కరిగించేస్తారు. ఆ నీళ్లను వాష్ రూమ్ ఫ్లష్ ద్వారా వదులుతూ ఉంటారు. అదే సీన్‌ను ఇక్కడ రిపీట్ చేసినట్టు తేలింది. జనవరి 16న మృతదేహాన్ని బాత్రూంలోకి తీసుకెళ్లి ముక్కలు చేశాడు. ఆ రోజంతా అదే పనిలో ఉన్న నిందితుడు.. రాత్రి వాటిని బకెట్లో వేసి హీటర్‌తో ఉడికించాడు. ఇందు కోసం పొటాషియం హైడ్రాక్సైడ్ ద్రావణాన్ని వినియోగించాడు. ఎముకలను పొడి చేసిన తర్వాత దాన్ని బాత్రూం ఫ్లష్ ద్వారా డ్రైనేజీలోకి పంపించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ దారుణాన్ని అతను మూడు రోజుల పాటు చేసినట్లు తెలిసింది. ఆ సమయంలో ఇంటి యజమాని తన కుటుంబంతో సహా బెంగళూరులో ఉన్నాడు. అలాగే పిల్లలు కూడా ఇంట్లో లేకపోవడంతో ఈ ఘాతుకం బయటికి రాలేదు. వివాహేతర సంబంధం పెట్టుకున్న యువతిని పెళ్లి చేసుకోవడం కోసమే ఇలా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆనవాళ్లు లేకుండా చేయడానికి నిందితుడు ఎంతగానో ప్రయత్నించినా మృతదేహాన్ని ముక్కలు చేసిన మొద్దు, గదిలోని వస్తువులపై మానవ అవశేషాలను పోలీసులు బ్లూరేస్ టెక్నాలజీ ద్వారా కనిపెట్టగలిగారు. దీంతో నిందితుడు పోలీసులకు చిక్కాడు. ఆనవాళ్లు దొరకవని గ్రహించిన పోలీసులకే సవాల్ చేశాడు. తాను నేరం చేసినా నిరూపించే సాక్ష్యాలు మీ వద్ద ఏం ఉన్నాయని పదే పదే ప్రశ్నించాడు. దాదాపు వారంరోజుల పాటు శ్రమించిన పోలీసులు చివరకు సాక్ష్యాలు సంపాదించగలిగారు.

# ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్సీ

**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధిజనవరి 28,**ఓ ల్యాండ్ కబ్జాపై విచారణ జరపాలంటూ ఎమ్మెల్సీ పెట్టిన ఓ కంప్లైంట్ కొత్త చర్చకు దారి తీస్తోంది. అక్రమ పట్టాల వ్యవహారంలో ధరణిని అడ్డు పెట్టుకుని ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేశారనుకుని ఎమ్మెల్సీ రాసిన లేఖ ఇప్పుడు రచ్చకు దారి తీసింది. ఎరక్కపోయి ఇరుక్కుపోయిందెవరు.? చివరికి బుక్కయ్యేదెవరు.?అనుకోకుండా..ఒక్కసారిగా తెరమీదకు వచ్చిన ల్యాండ్ స్కామ్. ఆరేళ్ల కింద జరిగిన భూఆక్రమణ బాగోతం. ఇప్పుడు సడెన్‌గా హాట్ టాపిక్ అయింది. జగిత్యాల సెంట్రిక్‌గా సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ వర్సెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నట్లుగా మారిపోయింది సీన్. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మధ్య పంచాయితీతో ఓ పెద్ద భూకుంభకోణం బట్టబయలైంది.అసైన్డ్ భూముల ఆక్రమణల వెనుక ఎమ్మెల్యే అనుచరులున్నారనే అనుమానంతో విచారణ జరపాలంటూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రాసిన లేఖ ఇప్పుడు రచ్చ లేపుతోంది. ఇందులో ఎమ్మెల్యే సంజయ్ అనుచరులు ఎవరూ లేకపోగా..మిగతా అన్ని పార్టీల నేతలు ఇరుక్కుపోయే పరిస్థితి వచ్చిందట.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ టార్గెట్‌గా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వాడిన అస్త్రం బెడిసి కొట్టిందన్న టాక్ వినిపిస్తోంది. ఎమ్మెల్యేను ఇరికించబోతే..ఇంకెవరెవరో ఇరుక్కుపోయే పరిస్థితి వచ్చిందన్న టాక్ పొలిటికల్ సర్కిల్స్‌లో నడుస్తోంది. ఎమ్మెల్యే సంజయ్ టార్గెట్‌గా వేసిన బాణం ఇప్పుడు ఆయనకి తప్ప అందరికి తగులుతుందట.జీవన్ రెడ్డి వేసిన బాణం తగిలి చాలామంది విలవిలలాడుతున్న పరిస్థితి. అయితే ఈ ప్రభుత్వ భూముల కబ్జాల వ్యవహారం మొదలైందే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనే చర్చ మొదలైంది. ఇదిప్పుడు జీవన్‌రెడ్డికే ఇబ్బందికరంగా మారుతోందట. గత ఆరేళ్లుగా కాంగ్రెస్ ఎమ్మెల్సీగా జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా సంజయ్‌లే ఉన్నారు. అయితే ఇప్పుడే ఈ వ్యవహారం ఎందుకు తెరపైకి జీవన్‌రెడ్డి తెచ్చారనే చర్చ జగిత్యాలో జోరుగా సాగుతోంది.జీవన్ రెడ్డి రాజేసిన భూపట్టాల వ్యవహారం కాస్త చాలా మంది నేతల పొలిటికల్ కేరీర్‌పై ప్రభావం చూపే అవకాశాలున్నట్లుగా చర్చ సాగుతుంది. జగిత్యాలకు దగ్గరలో ఉన్న నర్సింగపూర్ గ్రామ శివారులోని 437 సర్వే నంబర్‌లోని గల ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా రిజిస్టేషన్ చేయించుకున్నారనే అంశంపై విచారణ చేయాలంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ రాశారు. దీంతో ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు విచారణ చేపట్టారుప్రాథమికంగా ఇచ్చిన నివేదికలో వంద ఎకరాల ప్రభుత్వ భూమికి అక్రమంగా పట్టాలు వచ్చినట్లుగా అధికారులు చెబుతున్నారు. ధరణి పోర్టల్ ప్రారంభమైన మొదట్లో అక్రమంగా పట్టాలు చేసుకున్నట్లుగా అధికారులు గుర్తించారు. ధరణి పోర్టల్ వచ్చినప్పుడు బీఆర్ఎస్ తరపున సంజయ్ ఎమ్మెల్యేగా ఉండడంతో ఆయన హయాంలోనే అక్రమాలు జరిగాయనే ప్రచారం మొదలు పెట్టారట జీవన్ వర్గీయులు. భూ కుంభకోణం వ్యవహారం వెనుక ఎమ్మెల్యే హస్తం ఉందని భావించారు. కానీ అధికారుల విచారణలో బయటకు వచ్చిన పేర్లతో సంజయ్‌కి క్లీన్ చిట్ వచ్చినట్లు అయిందన్న చర్చ జరుగుతోంది .అక్రమంగా కబ్జాలు, రిజిస్ట్రేషన్ల వెనుక రాజకీయ నాయకులే కాదు, అధికారుల కుటుంబ సభ్యులు పేర్లు బయటపడ్డాయి. అయితే ఇక్కడే ఇంకో అసలు ట్విస్ట్ ఉందంటున్నారు ఎమ్మెల్యే సంజయ్. అసలు తాను రాజకీయాల్లోకి రాక ముందే రిజిస్ట్రేషన్లు జరిగాయంటూ.. పరోక్షంగా బాల్‌ని జీవన్ రెడ్డి కోర్టులో వేస్తున్నారు సంజయ్. అంటే జీవన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సయయంలో నర్సింగపూర్ భూములు కబ్జాకు గురయ్యాయేనేది ఎమ్మెల్యే సంజయ్ చెప్పకనే చెప్తున్నారు.జీవన్‌రెడ్డి ఆనాడు ఎందుకు స్పందించలేదు. ఇంత కాలం ఎందుకు సైలెన్స్‌గా ఉన్నారు. ఇప్పుడే ఎందుకు తెరపైకి తీసుకొచ్చారంటూ భూకబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలు ఫైర్ అవుతున్నారు. భూ కుంభకోణం వ్యవహారంలో సంజయ్ ఇరకాటంలో పడతారనుకుంటే..అది ఆయనకే కలిసి వచ్చినట్లు అయిందన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పుడు ఈ స్థలాన్ని ఎస్సీ, ఎస్టీలకు మంజూరు చేయించి క్రెడిట్ కొట్టేసే ప్లాన్ చేస్తున్నారట ఎమ్మెల్యే

# అక్రమ ప్రహరీ గోడను కూల్చివేసిన హైడ్రా

**అమీన్ పూర్ సంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి**అమీన్ పూర్ పెద్ద చెరువు సమీపంలో పెద్ద చెరువు దగ్గర నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన హైడ్రా అధికారులు ప్రహరీ వాల్ ను కూల్చివేసారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కి చెందిన ప్రహారీ గోడ గతంలో కూడా కూల్చివేసిన అధికారులు తిరిగి మళ్ళీ నిర్మించడం తో కూల్చి వేసారు. ఐలాపూర్ రాజగోపాల్ నగర్, బందంకొమ్ము ప్రాంతాల్లో స్థానికుల ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు విచారణ

# గ్యాస్ సిలిండర్ పేలి అగ్ని ప్రమాదం

ఇద్దరు మృతి నంద్యాల మండలం చాపిరేవుల లో తెల్లవారుజామున 4 గంటలకు ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలింది. ఘటనలో ఇద్దరు మృతి చెందారు. పేలుడు ధాటికి రెండు ఇళ్ళ పైకప్పులు కూలిపోయాయి. ఎనిమిది మందికి కాలిన గాయాలు అయ్యాయి. వారిని .ప్రభుత్వ సుపత్రి తరలించారు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. శిథిలాల కింద చిక్కుకొని మృతి చెందిన బాలుడు,వృద్ధురాలి మృతదేహాలను మూడు గంటలు శ్రమించి బయటకు తీసారు.

# గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి

**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి జనవరి 28,** తెలంగాణ పల్లెల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఫీవర్ మె?దలైంది. సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారా? అని ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. లీడర్లు గ్రామాల్లోనే మకాం వేసి మంచి, చెడులతో సంబంధం లేకుండా ప్రతి కార్యక్రమంలో పాల్గొని ఓటర్లతో మమేకమవుతున్నారు. మరికొందరైతే గ్రామానికి అది చేస్తాం.. ఇది చేస్తామని ప్రత్యేకంగా మేనిఫెస్టో సైతం రిలీజ్ చేస్తున్నారు. తమను గెలిపిస్తే.. గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై కీలక అప్డేట్ వచ్చింది.ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలనే దానిపై త్వరలోనే రేవంత్ ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోనుంది. ఈ మేరకు కొద్దిరోజుల్లో కేబినెట్ భేటీ నిర్వహించి ఎన్నికల కార్యాచరణపై చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా పథకాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించటానికి ఇదే సరైన సమయమని ఎమ్మెల్యేల నుంచి ప్రతిపాదన వచ్చినట్లు తెలిసింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తేలాల్సి ఉంది. కోర్టు ఆదేశాల మేరకు రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి నివేదికను సిద్ధం చేయగా.. త్వరలోనే సర్కార్‌కు సమర్పించనుంది.నివేదికపై చర్చించేందుకు కేబినెట్ భేటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భేటీలో కమిషన్ నివేదికను ఆమోదించి... ఆ తర్వాత హైకోర్టుకు సమర్పించే అవకాశం ఉంది. మరోవైపు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి బీసీ కమిషన్ నివేదికపై చర్చించి, రిజర్వేషన్లపై తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వ పంపించాలనే ప్రతిపాదన కూడా ఉంది. ఈ నేపథ్యంలో అన్ని కోణాల్లో చర్చించిన తర్వాతే పంచాయతీ ఎన్నికలపై ముందుకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. మె?త్తంగా ఫిబ్రవరి చివరి వారంలో నోటిఫికేషన్ వస్తుందని భావిస్తుండగా.. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇక గతేడాది ఫిబ్రవరి 1న సర్పంచ్‌ల పదవీ కాలం ముగియగా.. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది.

# మే 15 నుంచి సరస్వతి పుష్కరాలు

**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి జనవరి 28,** తెలంగాణలో సరస్వతి పుష్కరాలు జరగనున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలంగాణలో సరస్వతి పుష్కరాలు జరగుతుండటం విశేషం. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో ఈ సంవత్సరం మే నెలలో 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఈ సరస్వతి పుష్కరాలు నిర్వహించనున్నారు. ఈ పుష్కరాలను ఘనంగా నిర్వహించాలని ఆయా శాఖలను ప్రభుత్వం ఆదేశించింది. పుష్కరాల ఏర్పాట్ల కోసం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు దేవాదాయశాఖ రూ.25 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు దేవాదాయ శాఖ కమిషనర్ సోమవారం ఉత్వర్వులిచ్చారు. సరస్వతీ నది పుష్కరాలకు లక్షలాదిగా భక్తులు వచ్చే పరిస్థితుల నేపథ్యంలో భక్తులకు మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం తదితర పనులను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సురేఖ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్‌లను ఆదేశించారు.అన్ని శాఖలు సమన్వయంతో పనులు చేపట్టి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని మంత్రి సురేఖ సూచించారు. రాష్ట్ర ఏర్పాటయ్యే కంటే ముందు.. 2013లో వచ్చిన సరస్వతి నది పుష్కరాలను కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్వహించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తుచేశారు. స్వరాష్ట్రంలో గతంలో కంటే మిన్నగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా.. అత్యంత వైభవోపేతంగా సరస్వతి నది పుష్కరాలను నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.సరస్వతి పుష్కరం అనేది సరస్వతి నదికి జరిగే పండుగ. ఇది సాధారణంగా ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. సరస్వతి నదిని త్రివేణి సంగమం వద్ద ప్రవహించే "అంతర్వాహిని" (అదృశ్య నది)గా పరిగణిస్తారు. ఈ పుష్కరాన్ని బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించినప్పటి నుంచి 12 రోజుల పాటు ఆచరిస్తారు. ఇప్పటికే ఈ పుష్కరాల కోసం.. కాళేశ్వరం ఆలయ ముఖ్య అర్చకులు ముహూర్తాన్నినిర్ణయించి అందుకు సంబంధించిన లేఖను ప్రభుత్వానికి అందజేసినట్లు సమాచారం.2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలోపుష్కరకాలం ప్రారంభమవుతుందని.. మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని కాళేశ్వరం పుణ్యక్షేత్ర ఆలయ అర్చకులు వివరించారు. మే 15 నుంచి 26 వరకు పుష్కర కాలం ఉంటుందని వివరించారు. ఈ మేరకు పుష్కరాల నిర్వహణ తేదీలను రేవంత్ర రెడ్డి

## బొందిమడుగుల గ్రామంలో పశుఆరోగ్య శిబిరం ఏర్పాటు

## పశు ఆరోగ్య శిబిరంను ప్రారంభించిన అధికారులు,ప్రజా ప్రతినిధులు.




తుగ్గలి మండలం పరిధిలోని బొందిమడుగుల గ్రామంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మరియు పత్తికొండ నియోజకవర్గపు శాసనసభ సభ్యులు కేయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు బొందిమడుగుల గ్రామ సర్పంచ్ యండ చౌడప్ప,గ్రామ సర్పంచ్ సలహాదారులు సలీంద్ర ప్రతాప్ యాదవ్ నేతృత్వంలో పశువైద్యాధికారి డాక్టర్ వెంకటేష్,వారి మిత్ర బృందం మంగళవారం రోజున గ్రామంలోని రైతుల పశువులను పరిశీలించి పశువులకు ఆరోగ్య సంబంధమైన వైద్య సేవలు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సలహాదారులు సలీంద్ర ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో గల ఆవులు, ఎద్దులు,గేదెలకు,గొర్రెలకు,మేకలు మొదలైన పశువులకు ఆరోగ్య సమస్యలకై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పశు వైద్య శిభిరాలను ఈనెల 20వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తుండడంతో బొందిమడుగుల గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించడం సంతోషమని ఆయన తెలియజేశారు.పశువుల అనారోగ్య సమస్యలకు వైద్యాధికారులు చికిత్సను అందిస్తారని ఆయన తెలియజేశారు. గ్రామంలోని సన్న జీవుల నట్టల నివారణకు మందులు టీకాలు వేసి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని సర్పంచ్ సలహాదారులు ప్రతాప్ యాదవ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పశు సంవర్ధక సహాయకులు దాదా కలెందర్ బాషా, రవితేజ,జెవివో ఆంజనేయులు,గోపాల మిత్ర పూలరంగడు, జయన్న, రాజ గోపాల్,వినయ్,గ్రామ ప్రజలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు విద్యార్ధులను సన్నద్ధం చేయాలి



**సిద్దిపేట ప్రజాబలం ప్రతినిధి** జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక బద్ధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి విద్యాశాఖ అధికారులను ఆదేశించారుమంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మార్చి 21 నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులకు సిద్ధం చేయడం కోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లు, కేజీబీవీల ప్రత్యేక అధికారులతో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల వారిగా పదవ తరగతి పరీక్షలలో పూర్తిస్థాయిలో ఉత్తీర్ణత సాధించడం కోసం ఆయా పాఠశాలలు అనుసరిస్తున్న విధానం గురించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వివరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల మాదిరిగానే జిల్లా పదవ తరగతి పరీక్షలో ఈ సంవత్సరం కూడా పై భాగంలో నిలిచేలా ప్రణాళిక బద్ధంగా పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేకంగా చదివించాలని అన్నారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణకు ఇంకా నెలన్నర సమయం మాత్రమే ఉన్నందున ప్రతి ఒక్క విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థుల వెనుకబడి ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించి 100% ఉత్తీర్ణత తీసుకురావాలని అన్నారు. జనవరి మొదటి వారం వరకే సిలబస్ పూర్తి అయినందున ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక సమయం కేటాయించి చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులను ఒక ఉపాధ్యాయుడు దత్తత తీసుకొని చదివించాలని అన్నారు. అదనపు సమయాల్లో చదివిస్తున్నందున విద్యార్థులకు స్నాక్స్ కొరకు 25 లక్షల రూపాయలు అందిస్తానని వాటిని ఉపయోగించి విద్యార్థులకు స్నాక్స్ అందించాలని అన్నారు. అన్ని సబ్జెక్టులలో ప్రాక్టీస్ టెస్టులు నిర్వహించాలని విద్యార్థుల వారీగా టెస్టుల వారీగా అసైన్మెంట్ షీట్ అన్ని పాఠశాలలో ఉండాలని అన్నారు. అలాగే పిల్లల అభ్యసన స్థాయి విషయాన్ని పేరెంట్స్ కు తెలియజేసి పిల్లలు బాగా చదివేల వారిని కూడా ఇన్వాల్వ్ చేయాలని అన్నారు. అనాథలు మరియు నిరుపేద విద్యార్థుల పై వారి వ్యక్తిగత సమస్యలు ప్రభావం చూపకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అవసరమైతే ఇతర శాఖల సహకారం కూడా అందిస్తామని తెలిపారు. ఈ నెలన్నర రోజులు విద్యార్థులు ఆబ్సెంట్ కాకుండా చూడాలన్నారు. విద్యార్థులు స్వేచ్ఛ చదివే అవకాశం ఇవ్వాలని, వారికి పెట్టే ఆహారం కూడా పూర్తిస్థాయిలో తినేలా చూడాలని అన్నారు. విద్యార్థి జీవితంలో కీలకమైన ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తే భవిష్యత్తులో ఎప్పటికీ మిమ్మల్ని విద్యార్థులు గుర్తుంచుకుంటారని ఉపాధ్యాయుల కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాల ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలు , కేజీబీవీ లలో 10815 మంది విద్యార్థులు పదవ తరగతి చదువుతున్నారని వారందరూ పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ద్వారా పరీక్షకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లాలో ప్రైవేట్ స్కూళ్లలో 3309 మంది విద్యార్థులు 10 వ తరగతి చదువుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్ష సెక్రటరీ షౌకత్ అలీ, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మయ్య, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చాం.. అమలు చేశాం?

## రైతుల ఖాతాలో జమ అవుతున్న "రైతు భరోసా" అమౌంట్..

## రైతు సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట... ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి ప్రజాబలం ప్రతినిధి** ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం పాటుపడిందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలలో భాగంగా జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం నుంచి రైతుల ఖాతాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించిన డబ్బులను జమ చేస్తామని పేర్కొన్న రేవంత్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారమే సోమవారం నుంచి రైతు ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేస్తుందన్నారు. ఇందుకు సంబంధించి రైతన్నల ఖాతాల్లో డబ్బులు జమ అయినట్లు మెసేజ్లు వస్తుండడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు.బీఆర్ఎస్ చేసిన అప్పుకు సంబంధించి నెల నెల వడ్డీ చెల్లిస్తూనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోపక్క రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుబడి ఉందని ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# సేంద్రియ ఎరువులతో భూసారాన్ని పెంచుదాం

## అధిక దిగుబడులు సాధిద్దాం
## రసాయనిక ఎరువులు వద్దు....
## సేంద్రియ ఎరువులు ముద్దు ఆళ్లగడ్డ
## రసాయన ఎరువులు వద్దని..



సేంద్రియ ఎరువులు ముద్దని.. సేంద్రియ ఎరువులతోనే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని వినూత్న ఆగ్రోటెక్ ప్రతినిధులు అన్నారు. సోమవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలోని సిరివెళ్ల మండలం గోవిందపల్లి గ్రామంలో వినూత్న ఆగ్రోటిక్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్ ఏఎస్ఎం .మోహన్ కుమార్, ఎస్ ఓ. మస్తాన్ ,ఎఫ్ఎ వెంకన్న తదితరులు పాల్గొని రైతు సోదరులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు వాడటం వలన భూసారం దెబ్బతిని వాతావరణం కలుషితమవుతుందని వారు గుర్తు చేశారు. తద్వారా పంటలకు చీడపురుగులు పెరిగిపోయి దిగుబడి తగ్గిపోతుంది అని పేర్కొన్నారు సేంద్రియ ఎరువులో వాడటం వలన భూసారం పెరగడమే కాకుండా నాణ్యమైన అధిక దిగుబడులను సాధించవచ్చు అన్నారు అందువలన రైతులు సేంద్రియ ఎరువులు వాడాలని వినుత్న ఆగ్రోటెక్ ఎల్ఎల్ పీ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బిల్లా రాజేష్ యాదవ్ అన్నారు అదేవిధంగా రైతులు పండిస్తున్న వివిధ పంటలలో సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రైతు సదస్సు కార్యక్రమంలో నేటి వ్యవసాయంలో రసాయన ఎరువులు మరియు రసాయన మందులు వాడటం నానాటికి పెరిగిందన్నారు వీటి ప్రభావం వల్ల మనకు తెలియకుండానే భూమిలో ఉన్న జీవరాశులపై అధికంగా ఒత్తిడి పెరగడంతో పాటు అధిక రసాయన ఎరువులు వాడటం వల్ల భూమిలోని జీవరాశులలో అతి ముఖ్యమైన సముదాయమైన సూక్ష్మంగా జీవుల పైన పడి వాటి సంఖ్య తగ్గిపోతుంది అన్నారు తద్వారా గణనీయమైన మార్పులు భూమిలో సంతరించుకుని భూమికున్న సహజ గుణాలు మరియు ఆరోగ్య పరిస్థితి నానాటికి క్షమిస్తుందన్నారు తద్వారా రైతుకు పెట్టుబడి విషయంలో అధికమై భారం కూడా పడుతుందన్నారు వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్.బి సంస్థ గత రెండు సంవత్సరాలుగా సేంద్రియ జీవన ఎరువులు అందిస్తుందన్నారు సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గడంతో పాటు భూమి సారవంతంగా తయారవుతుందన్నారు

## కృష్ణకుమారికు డాక్టరేట్ అవార్డు...




డుంబ్రిగుడ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తున్న కమ్మిడి. కృష్ణ కుమారి కు చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారు విశాఖపట్నంలో డాక్టరేట్ అవార్డు అందించారు. కరోనా సమయంలో కూడా కృష్ణకుమారి ఆమె ప్రాణాలకు లెక్కచేయకుండా ఇతరుల కోసం సేవ చేయాలనే బలమైన సంకల్పంతో కాలినడకతో అనేక మారుమూల గ్రామాల్లో కరోనాకాలంలో అనేకమంది నిరుపేద గిరిజనులు ఆర్థికంగా పలు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఆమె ముందుకు వచ్చి అనేక సేవలు అందించారు. అలాగే సిఆర్టిగా విధులు నిర్వర్తిస్తూ చాలీచాలని వేతనాలతో ఆమె ఉన్నప్పటికి కూడా అందులో ఎంతో కొంత పేద కుటుంబాల కోసం ఖర్చు పెట్టడం ఆమె గొప్పతనం. వన్య ప్రాంతంలో అనేక సేవలు అందించిన కృష్ణకుమారి అభినందనలు తెలుపుతూ ఆమె చేసిన సేవలను గుర్తించి డాక్టర్ రెడ్ అవార్డు ఇవ్వడం జరిగిందని చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారు తెలిపారు.

## గ్రీష్మ పైన దాడి చేసిన నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలి

### ప్రభుత్వ వైద్య శాలలో చికిత్స పొందుతున్న గ్రీష్మను,పరామర్శించిన మహిళా సంఘాల నేతలు

పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండలంలోని గుత్తికొండ గ్రామ సమీపంలోని అడవుల్లో తమ్మిశెట్టి గ్రీష్మ పైన దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనజాగృతి మండలి వ్యవస్థాపాక అధ్యక్షురాలు పిడతల రమాదేవి, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పూనూరి కృష్ణ కుమారీ లు డిమాండ్ చేశారు. పిడుగురాళ్ల మండలంలోని గుత్తికొండ అడవుల్లోకి సోమవారం మల్లిఖార్జున అనే యువకుడు గ్రీష్మ ను తీసుకెళ్లి తీవ్రంగా కొట్టి గాయ పర్చాడు. ప్రస్తుతం గ్రీష్మ నరసరావుపేట ప్రభుత్వ వైద్య శాలలో చికిత్స పొందుతుంది. ఈ విషయం తెలుసుకున్న మహిళా సంఘాల నేతలు మంగళవారం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న గ్రీష్మను పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

ఈ సందర్బంగా మహిళ నేతలురమాదేవి, కంచరగుంట్ల సుజాత, పూనూరి కృష్ణ కుమారి లు మాట్లాడుతూ, గ్రీష్మకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి న్యాయం చెయ్యాలని కోరారు. ఇంతటి దుశ్చర్యకు పాల్పడిన నిందితుణ్ణి పోలీసులు కఠినంగా శిక్షించాలని కోరారు. గ్రీష్మ ఆరోగ్య పరిస్థితి గురించి అక్కడ వున్న వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నవతరం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షురాలు కంచరగుంట్ల సుజాత, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అండ్ ఎంపవర్మెంట్ మరియు రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఎగిజీక్యూటివ్ డైరెక్టర్ మరియు రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పూనూరి కృష్ణ కుమారి, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ పల్నాడు ప్రెసిడెంట్ షేక్ నుర్జాహాన్, ముస్లిం చైతన్య వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షకీలా, కే. రజని కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సినిమా






## ఇండస్ట్రీలో ఆ డైరెక్టర్‌దే హవా!



ఇండియన్ స్క్రీన్ మీద మోస్ట్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ ఎవరు అంటే టక్కున గుర్తొచ్చే పేరు రాజమౌళి. ఇప్పటి వరకు ఫెయిల్యూరే లేకుండా దూసుకుపోతున్న జక్కన్న మీద అభిమానుల కంప్లయింట్స్ కూడా చాలానే ఉన్నాయి. ఒక్కో సినిమాకు చాలా గ్యాప్ తీసుకుంటారని, హీరోలను ఏళ్ల తరబడి బ్లాక్ చేస్తున్నారని ఫ్యాన్స్ ఫీల్ అవుతున్నారు. అయితే ఆల్మోస్ట్ రాజమౌళి రేంజ్ సక్సెస్ రేటుతో ఒక్క కంప్లయింట్ కూడా లేని దర్శకుడు కూడా మన ఇండస్ట్రీలో ఉన్నారు. ఎవరు అనుకుంటున్నారా..? సంక్రాంతి బరిలో బ్లాక్ బస్టర్ హిట్ సినిమా సంక్రాంతికి వస్తున్నాం. వెంకటేష్ హీరోగా దిల్ రాజు నిర్మించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకుడు. షార్ట్ టైమ్‌లో లిమిటెడ్ బడ్జెట్‌తో రూపొందించిన ఈ మూవీ ఇండస్ట్రీ రికార్డులను తిరగరాస్తోంది. బడ్జెట్ పరంగా చూసుకుంటే ఈ సంక్రాంతికి ఇదే బిగ్గెస్ట్ హిట్ అంటున్నారు క్రిటిక్స్. పదేళ్ల కెరీర్‌లో ఎనిమిది సినిమాలు చేసిన అనిల్ రావిపూడి దాదాపు అన్ని సూపర్ హిట్సే ఇచ్చారు. ఒక్క ఎఫ్ 3 మాత్రమే బిలో యావరేజ్ రేంజ్‌లో పర్ఫామ్ చేసినా... నిర్మాతలకు నష్టాలు మాత్రం రాలేదు. ఆల్మోస్ట్ హండ్రెడ్ పర్సెంట్ సక్సెస్ రేటుతో ఇండస్ట్రీ రికార్డుల లెక్కలు మార్చేస్తున్నారు అనిల్. అనిల్ రావుపూడి ముఖ్యంగా హీరో ఇమేజ్, బాడీలాంగ్వేజ్‌కు తగ్గ కథలు, వాళ్ల మార్కెట్ తగ్గ బడ్జెట్‌లతో సినిమాలు చేస్తూ కొత్త స్టాండర్డ్స్ సెట్ చేస్తున్నారు. వరుస సక్సెస్‌లతో సూపర్ ఫామ్‌లో ఉన్న అనిల్‌తో సినిమా చేసేందుకు టాప్ స్టార్స్ కూడా రెడీ అంటున్నారు. ఆల్రెడీ మహేష్ బాబు, బాలకృష్ణ, వెంకీ లాంటి స్టార్స్‌తో సినిమాలు చేసిన అనిల్, నెక్ట్స్ మూవీని మెగాస్టార్‌తో ప్లాన్ చేస్తున్నారు. కమర్షియల్ సినిమాకు కామెడీ టచ్ ఇస్తూ అనిల్ చేసే మూవీస్ మెగా ఇమేజ్‌కు పర్ఫెక్ట్‌గా సూట్ అవుతాయంటున్నారు ఇండస్ట్రీ జనాలు. ఈ యంగ్ డైరెక్టర్ ఇండస్ట్రీలో పదేళ్ల జర్నీ పూర్తి చేసుకున్న సందర్భంగా మరిన్ని సక్సెస్‌ఫుల్ సినిమాలతో ఆడియన్స్‌ను అలరించాలని విష్ చేస్తున్నారు.

## గందరగోళంలో పవన్ ఫ్యాన్స్..!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న హరిహర వీరమల్లు సినిమా మార్చి 28 విడుదలకు సిద్ధమవుతుందని నిర్మాతలు ముందుగా ప్రకటించారు. కానీ, చిత్రీకరణ పూర్తయి ఆ రోజున విడుదల చేయడం కష్టమని విశ్వసనీయ వర్గాల ద్వారా వార్తలు వస్తుండడంతో సినిమా ఇండస్ట్రీలో కొత్త చర్చలకు తావిచ్చింది.పవన్ కళ్యాణ్ అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్న ఈ చిత్రంపై తాజాగా వచ్చిన ప్రచారం మరింత ఆందోళన కలిగించింది. నిర్మాతలు ఎటువంటి అధికారిక వాయిదా ప్రకటన చేయనప్పటికీ, చిత్ర ప్రమోషన్లు తక్కువగా ఉండడం, ఇతర పెద్ద ప్రాజెక్టులు ఇదే తేదీకి విడుదలకు సిద్ధం కావడం సందేహాలకు కారణమవుతోంది.తాజాగా బాబీ డియోల్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఔరంగజేబ్ పాత్ర పోస్టర్‌లో హరిహర వీరమల్లుకి మార్చి 28 తేదీని కన్ఫర్మ్ చేస్తూ చూపించారు. ఇది వాయిదా తీసే ప్రసక్తి లేదని సూచిస్తున్నట్టే కనిపిస్తోంది. కానీ, ఈ డేట్‌ను మరో పెద్ద ప్రొడక్షన్ సంస్థలు కూడా లాక్ చేయడం అభిమానులను గందరగోళంలోకి నెట్టింది. చిత్రం ప్రస్తుతం చివరి దశలో ఉంది. చిత్రీకరణ ముగించేందుకు పవన్ కళ్యాణ్ మరికొద్ది రోజులు డేట్లు ఇస్తే సరిపోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం మంగళగిరి ప్రాంతంలో ప్రత్యేకంగా నిర్మించిన సెట్లలో షూటింగ్ జరుగుతోంది. కానీ, పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యక్రమాలతో బిజీగా ఉండడం వల్ల డేట్లు సర్దుబాటు చేయడం ప్రధాన సవాలుగా మారింది. పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు తర్వాత ఓజి చిత్రంపై దృష్టి సారించాల్సి ఉంది. ఆ తర్వాత ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా ఉంది. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసిన తరువాత ఎక్కువ సమయాన్ని రాజకీయాల్లో గడపాలని ఆయన నిర్ణయించుకున్నట్టు సమాచారం. హరిహర వీరమల్లుకు సంబంధించిన అసలు పరిస్థితిపై క్లారిటీ కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఇదే సమయంలో ప్రమోషన్‌లో స్పీడ్ పెంచి అనుమానాలను తొలగించడం నిర్మాతల బాధ్యతగా మారింది. సినిమా మార్చి 28నే విడుదల అవుతుందా, లేదా అనే విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## అలా ఎవరూ చెప్పలేదంటూ..



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్ లో తెరకెక్కిన సినిమా గేమ్ ఛేంజర్. బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ, తెలుగమ్మాయి అంజలి హీరోయిన్స్ గా నటించారు. తమిళ నటుడు ఎస్ జే సూర్య ప్రతినాయకుడి పాత్రలో ఆకట్టుకున్నాడు. వీరితో పాటు శ్రీకాంత్, సునీల్, రాజీవ్ కనకాల, జయరాం తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. దిల్ రాజు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మించారు. భారీ అంచనాల మధ్య సంక్రాంతి కానుకగా జనవరి 10న గేమ్ ఛేంజర్ సినిమా రిలీజైంది. మొదటి రోజే రూ.180 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి రికార్డులు కొల్లగొట్టింది. అయితే లాంగ్ రన్ లో మాత్రం ఈ సినిమా పెద్దగా వసూళు రాబట్టుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో గేమ్ ఛేంజర్ రిజల్ట్ పై అంజలి స్పందించింది. ఈ మూవీలో పార్వతిగా అద్భుతంగా నటించిందీ తెలుగమ్మాయి. అంజలి నటనకు విమర్శకుల ప్రశంసలు వచ్చాయి. తాజాగా ఈ సినిమా రిజల్ట్ పై అంజలి ఆసక్తికర కామెంట్స్ చేసింది . ఆమె నటించిన మదగజరాజ జనవరి 31న రిలీజ్ కాబోతుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంటోన్న ఆమె ఇలా చెప్పుకొచ్చింది. ‘ ఓ నటిగా నేను నా రెస్పాన్సిబిలిటీని మాత్రమే తీసుకోగలను కదా. నన్ను నమ్మి నా పాత్రను డిజైన్ చేసినపుడు దానికి మనం 100 శాతం పని చేశామా లేదా అనేదే నా బాధ్యత. అక్కడితోనే నా పనైపోతుంది. మా సినిమాను జనాలు ఆదరించాలన్నది మా తపన. అందుకోసం ప్రమోషన్స్‌కు వెళ్తుంటాం. ప్రేక్షకులకు మా సినిమా చూడమని చెప్తాం. గేమ్ ఛేంజర్ చూసిన జనరల్ ఆడియన్స్ ఎవరూ కూడా సినిమా బాగోలేదని చెప్పలేదు. ఒక మంచి సినిమా చూసాం అని నాకు చెప్పారు. ఒక సినిమా బాగుండటం వేరు, మంచి సినిమా అనడం వేరు. గేమ్ ఛేంజర్ మంచి సినిమా నేను చాలా బాగా చేశాను అని చెప్పారు. అయినా గేమ్ ఛేంజర్ గురించి మాట్లాడాలంటే దానికోసం ప్రత్యేక ఇంటర్వ్యూ పెట్టాలి. ఎందుకనేది మీ అందరికీ తెలుసు’ అని చెప్పుకొచ్చింది అంజలి.

## ఇదొక రకమైన వేధింపు..



ఇండిగో విమానయాన సంస్థ ప్రవర్తించిన తీరుపై మంచు లక్ష్మీ మండిపడ్డారు. ఈ సంస్థలోని సిబ్బంది ప్రయాణికులతో ప్రేమగా ఉండరని, దురుసుగా ప్రవర్తించారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవలే తాను ఇండిగో విమానంలో ప్రయాణించగా.. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు చెప్పారు. తనపట్ల సిబ్బంది ఎంతో దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వరుస ట్వీట్లు పెట్టారు. ఆ సంస్థకు చెందిన ఫ్లైట్‌లో ప్రయాణించినప్పుడు సిబ్బంది తనతో దురుసుగా ప్రవర్తించారు. తన లగేజీ బ్యాగ్‌ను పక్కకు తోసేసినట్లు చెప్పారు. బ్యాగ్ ఓపెన్ చెయ్యడానికి కూడా అనుమతి ఇవ్వలేదని మండిపడ్డారు. సిబ్బంది చెప్పినట్లు వినకపోతే తన బ్యాగ్‌ను గోవాలోనే వదిలేస్తామని బెదిరించినట్లు చెప్పారు. ఇదో రకమైన వేధింపులు అంటూ ఫైర్ అయ్యారు. తన కళ్లెదుటే సెక్యూరిటీ ట్యాగ్ కూడా వేయలేదని.. ఒకవేళ ఏదైనా వస్తువు మిస్ అయితే సంస్థ బాధ్యత తీసుకుంటుందా..? అని ప్రశ్నించారు. ఈ విధంగా ఎయిర్‌లైన్స్‌ను ఎలా నడపగలుగుతున్నారు.? అంటూ నిలదీశారు. మరికొందరు ప్రయాణికుల విషయంలో కూడా ఇలానే చేశారని, ఇదొక రకమైన వేధింపు అని సంస్థపై ఆమె మండిపడ్డారు. కాగా, మంచు లక్ష్మి ఇండిగో సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేయడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలో కూడా సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. వారి పనితీరును విమర్శిస్తూ అసహనం వ్యక్తం చేశారు. తిరుపతి నుంచి హైదరాబాద్‌కు ప్రయాణిస్తున్న సమయంలో విమానంలో పర్సు మర్చిపోవడంతో ఇండిగో సిబ్బందిని సాయం అడగ్గా.. వారు స్పందించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో తాను 103 డిగ్రీల జ్వరంతో ఉన్నట్లు చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే.

## అఖండ 2పై స్పెషల్ ఫోకస్!



ఇప్పటి వరకు రీజినల్, ఇక మీదట నేషనల్ అంటున్నారు టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ. వరుస విజయాలతో సూపర్ ఫామ్‌లో ఉన్న బాలయ్య అప్ కమింగ్ సినిమాతో కొత్త టార్గెట్ సెట్ చేసుకున్నారు. ఆల్రెడీ రీజినల్ మార్కెట్‌లో తిరుగులేదని ప్రూవ్ చేసుకున్న నందమూరి హీరో, నెక్ట్స్ మూవీతో నార్త్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తున్నారు. సంక్రాంతి బరిలో డాకు మహారాజ్‌గా బిగ్ హిట్ అందుకున్న బాలయ్య, ఆల్రెడీ నెక్ట్స్ మూవీ పనులు స్టార్ట్ చేశారు. తన ఇమేజ్‌ను మార్చేసిన అఖండ సినిమాకు సీక్వెల్‌గా రూపొందుతున్న అఖండ 2 తాండవంలో నటిస్తున్నారు. ఈ సినిమాతో నార్త్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తున్నారు నందమూరి హీరో. అఖండ తొలి భాగంలో అఘోరా పాత్రతో పాటు ఫ్యామిలీ సెంటిమెంట్ మీద కూడా ఎక్కువగా ఫోకస్ చేశారు. ముఖ్యంగా బాలయ్య అభిమానులు కోరుకునే మాస్ యాక్షన్, పంచ్ డైలాగులు అఖండలో పుష్కలంగా ఉన్నాయి. అందుకే ఆ సినిమా అంత పెద్ద విజయం సాధించింది. ఇప్పుడు సీక్వెల్ విషయంలో ఈ ఎలిమెంట్స్‌తో పాటు మరికొన్ని యాడ్ చేయబోతున్నారట.అఖండ 2తో నార్త్ మార్కెట్ మీద ఫోకస్ చేస్తున్న బాలయ్య, ఆ ఆడియన్స్‌ను దృష్టిలో పెట్టుకొని కథా కథనాలు సిద్ధం చేస్తున్నారు. సినిమా షూటింగ్‌ను కూడా మహాకుంభమేళాలో ప్రారంభించిన యూనిట్, అక్కడి ప్రేక్షకులకు నచ్చే రేంజ్‌లో మాస్ యాక్షన్ ఎలిమెంట్స్‌ను యాడ్ చేస్తున్నారు. మామూలుగానే బాలయ్య, బోయపాటి కాంబో మీద ఓ రేంజ్ అంచనాలు ఉంటాయి. ఇప్పుడు అఖండకు సీక్వెల్ అనేసరికి ఆ అంచనాలు డబుల్ అయ్యాయి. అందుకే అభిమానుల ఎంత హై ఎక్స్‌పెక్ట్ చేసినా... అంతకు మించి ఉండేలా అఖండ 2ను ప్లాన్ చేస్తున్నారు నందమూరి నటసింహం.

## ఓటిటిలోకి ‘సంక్రాంతికి వస్తున్నాం’



సంక్రాంతి బ్లాక్ బస్టర్ మూవీ ‘సంక్రాంతికి వస్తున్నాం’ ఓటిటిలోకి వచ్చేసేందుకు సిద్ధమైంది. 2025 సంక్రాంతి బరిలో అసలైన బ్లాక్ బస్టర్ గా ‘సంక్రాంతికి వస్తున్నాం’ మూవీ నిలిచింది. సంక్రాంతి బరిలో ఫ్యామిలీ ఎంటర్టైనర్ కు ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని మరోసారి రుజువైంది. వెంకటేష్ హీరోగా, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా తెరకెక్కిన ఈ మూవీలో నరేష్, సాయికుమార్, మురళీగౌడ్, వీటీవీ గణేష్, ఉపేంద్ర లిమాయే తదితరులు ప్రధాన పాత్రలు పోషించగా, డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించాడు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. కేవలం రెండు వారాల్లో దాదాపు రూ.230 కోట్లు రాబట్టి అసైన్ విక్టరీ అందుకుంది. ప్రస్తుతం థియేటర్స్ లలో ఇంకా హౌస్ ఫుల్ కలెక్షన్ల తో రాణిస్తున్న ఈ మూవీ ఓటిటి లోకి వచ్చేందుకు సిద్దమైనట్లు తెలుస్తుంది. ఈ సినిమా ఓటీటీ హక్కులను జీ 5 సొంతం చేసుకుంది. అయితే ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం జీ 5 ఓటీటీ ఫ్లాట్‌ఫామ్ ‘సంక్రాంతికి వస్తున్నాం’ చిత్రాన్ని ఫిబ్రవరి ప్రథమార్థంలో స్ట్రీమింగ్ చేయాల్సి వస్తుంది. ఇంకా థియేటర్‌కు జనాలు వస్తుండటంతో ఓటీటీ విడుదల తేదీలో మార్పు చేయమని నిర్మాతలు ఓటీటీ సంస్థను రిక్వెస్ట్ చేస్తున్నారట. దీనికి సంబంధించిన చర్చలు కూడా జరుగుతున్నాయి. అయితే జీ 5 మాత్రం అందుకు ఒప్పుకోవడం లేదట. ముందుగా అనుకున్న ఒప్పందం ప్రకారమే స్ట్రీమింగ్ చేస్తామని చెప్పడంతో నిర్మాత ‘దిల్’రాజు, ఎలాగైనా ఓటీటీ స్ట్రీమింగ్ తేదీని మార్చాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు వినికిడి.



# క్రీడలు



## ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులోకి సిరాజ్!



గత రెండేళ్లలో టీమిండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో మహ్మద్ సిరాజ్ ఒకరు. ముఖ్యంగా మహ్మద్ షమీ, జస్ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో టీమిండియా బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహించాడు హైదరాబాదీ స్టార్ బౌలర్. ఈక్రమంలోనే గత రెండేళ్లలో 42 ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 71 వికెట్లు పడగొట్టాడు సిరాజ్. ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేసిన భారత జట్టులో హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ కు చోటు దక్కలేదు. అంతే కాకుండా ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్ నుంచి కూడా అతడిని తప్పించారు. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ముందే మహ్మద్ సిరాజ్ కు టీమిండియాలోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీలో జస్ప్రీత్ బుమ్రా ఆడడం అనుమానాస్పదంగానే ఉంది. వెన్నునొప్పి చికిత్స కోసం అతను న్యూజిలాండ్ వెళ్లనున్నట్లు తెలుస్తోంది. దీనిని పరిశీలించిన తర్వాత, బుమ్రాకు ఎక్కువ విశ్రాంతి ఇవ్వాలా వద్దా అనేది నిర్ణయం తీసుకోనున్నారు. బుమ్రాకు మరింత విశ్రాంతి అవసరమని న్యూజిలాండ్ మెడికల్ రిపోర్ట్ సూచిస్తే ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు నుంచి అతడు తప్పుకోవడం ఖాయం. అతనికి బదులు మహ్మద్ సిరాజ్ జట్టులోకి ఎంపికయ్యే అవకాశం ఉందని కూడా సమాచారం. బ్యాకప్ ప్లేయర్‌ని సిద్ధం చేయాలని ఇప్పటికే ఆదేశాలు అందాయని, బుమ్రా 100% ఫిట్‌గా లేకుంటే, ఛాంపియన్స్ ట్రోఫీకి మహ్మద్ సిరాజ్‌ను పంపాలని సెలక్షన్ కమిటీ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఫిబ్రవరి 19 నాటికి జస్ప్రీత్ బుమ్రా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదని తేలితే, ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు నుంచి అతనిని తొలగించే అవకాశాలున్నాయి. అతని స్థానంలో అనుభవం దృష్ట్యా మహ్మద్ సిరాజ్ జట్టుకు ఎంపికయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీనిపై మరికొన్ని రోజుల్లో ఫుల్ క్లారిటీ రానుంది. కాగా టీమిండియా మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్ చోప్రా కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.

## సిరీస్‌పై టీమిండియా కన్ను..



భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన 5 మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా తొలి మ్యాచ్ లో టీమిండియా ఘన విజయం సాధించింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆ తర్వాత చెన్నై వేదికగా జరిగిన రెండో టీ20లో టీమిండియా 2 వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయాన్ని నమోదు చేసింది. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా మంగళవారం (జనవరి 28) మూడో మ్యాచ్ జరగనుంది. రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియం వేదికగా జరిగే ఈ మ్యాచ్ సిరీస్‌లో నిర్ణయాత్మక మ్యాచ్ కానుంది. ఎందుకంటే 5 మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లను టీమిండియా కైవసం చేసుకుంది. ఇప్పుడు రాజ్‌కోట్‌లో కూడా భారత జట్టు గెలిస్తే 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది. సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే ఇంగ్లండ్ తప్పక గెలవాలి. దీంతో మూడో టీ20 మ్యాచ్ ఇంగ్లిష్ జట్టుకు డూ ఆర్ డై మ్యాచ్. దీంతో రాజ్‌కోట్ వేదికగా జరగనున్న మూడో టీ20 మ్యాచ్‌లో ఇరు జట్ల నుంచి హోరా హోరీ పోరును ఆశించవచ్చు. నిరంజన్ షా మైదానంలో జరగనున్న 3వ టీ20 మ్యాచ్‌లో టాస్ ప్రక్రియ భారత కాలమానం ప్రకారం సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌ను కూడా స్టార్ స్పోర్ట్స్ ఛానెల్‌లో వీక్షించవచ్చు. అలాగే, డిస్నీ హాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో ఉచిత లైవ్ స్ట్రీమింగ్ ఉంటుంది. కాగా ఈ కీలక మ్యాచ్ కోసం ఇంగ్లండ్ జట్టు ఇప్పటికే తమ ప్లేయింగ్ ఎలెవన్ ను ప్రకటించింది. మొదటి రెండు మ్యాచ్‌ల మాదిరిగానే, ఇంగ్లండ్ ఇప్పటికే మూడవ మ్యాచ్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌ని ప్రకటించింది. కానీ, ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఇంగ్లండ్ జట్టు అదే 11 మంది ఆటగాళ్లను చెన్నైలోనూ, రాజ్‌కోట్‌లోనూ ఆడించాలని నిర్ణయించుకుంది. నిజానికి తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆ జట్టు బ్యాటింగ్ విభాగం పూర్తిగా విఫలమైంది. ముఖ్యంగా ఓపెనర్లిద్దరూ ఎలాంటి అద్భుతమైన ప్రదర్శనను కనబరచడంలో ఇబ్బంది పడ్డారు. అందుకే మూడో మ్యాచ్‌కి ఇంగ్లండ్ బ్యాటింగ్ విభాగంలో మార్పు వస్తుందని భావించారు. అయితే ఇంగ్లండ్ జట్టులో ఎలాంటి మార్పులు లేవు.

## జస్ప్రీత్ బుమ్రా, స్మృతి మందనలకు ప్రతిష్టాత్మక ఐసీసీ అవార్డు



భారత మహిళా బ్యాటర్ స్మృతి మందానకు 2024 ఐసిసి వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు దక్కింది. గత ఏడాది వన్డే క్రికెట్‌లో మందాన అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. 2024లో ఆమె రన్‌మెషీన్‌లా స్కోర్ చేసింది. కేవలం 13వన్డేల్లో 747 పరుగులు చేసింది. భారత జట్టు విజయాల్లో బ్యాటర్ మందాన కీలక పాత్ర పోషించింది. జూన్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో ఇండియా 3-0 తేడాతో గెలవడంలో కీలకంగా నిలిచింది. అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో.. తుది వన్డేల్లో సెంచరీతో చెలరేగింది. డిసెంబర్‌లో ఆస్ట్రేలియాతో పెర్త్‌లో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసి తన సత్తా చాటిందామె. మహిళ వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో .. మందానా కొత్త స్టాండర్డ్‌ను నెలకొల్పింది. ఓ క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా నిలిచింది. 2024లో ఆమె 13మ్యాచుల్లో 747 రన్స్ చేసింది. దీంతో మహిళల వన్డేల్లో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ మందానా.. టాప్ స్కోరర్‌గా నిలిచింది. లౌరా వోల్వార్డ్ 697, టమ్మీ బీమౌంట్ 554, హేలే మాథ్యూస్ 469 రన్స్‌తో ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు. మందానా 57.86 సగటు, స్ట్రయిక్ రేట్ 95.15గా ఉంది. గత ఏడాది మందానా.. నాలుగు వన్డే సెంచరీలు నమోదు చేసింది. మహిళల క్రికెట్‌లో ఇదో కొత్త రికార్డు. 2004లో వన్డేల్లో వందకుపైగా బౌండరీలను బాదింది. వీటిల్లో 95ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉన్నాయి.

## షమీ ఫిట్‌గానే ఉన్నాడు కానీ..



మహ్మద్ షమీ ఫిట్‌గా ఉన్నప్పటికీ, ఇంగ్లండ్‌తో జరిగే టీ20ఐ సిరీస్‌లో ఆడకపోవడం గురించి అనుమానాలు వ్యక్తమయ్యాయి. కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు వెల్లడించారు. షమీకి ఫిట్‌నెస్ సమస్యలు లేవని కోచ్ సితాన్షు కోటక్ స్పష్టం చేశారు, కానీ ప్రణాళిక ప్రకారం ఆడడం లేదు. భవిష్యత్తులో షమీకి సరైన ప్రణాళికతో తిరిగి జట్టులో భాగం కావాలని కోచ్-కెప్టెన్ నిర్ణయించారు. భారత క్రికెట్ జట్టు పేసర్ మహ్మద్ షమీ ఇటీవల ఇంగ్లండ్‌తో జరుగుతున్న టీ20ఐ సిరీస్‌లో ఆడకపోవడం పట్ల కొంతమంది అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే, షమీకి ఎలాంటి ఫిట్‌నెస్ సమస్యలు లేవు అని భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ స్పష్టం చేశారు. ఆయన ఆరోగ్యం గురించి ఎలాంటి సందేహాలు లేకపోయినా, షమీని ఆడించడంపై నిర్ణయం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షించారని కోటక్ తెలిపారు. 2023 నవంబర్‌లోని %ాణ×% ప్రపంచ కప్ ఫైనల్ నుండి భారత్ తరపున ఆడిన షమీ, ప్రస్తుతం జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో పాల్గొనేందుకు ఎంపికయ్యాడు. 34 ఏళ్ల షమీ, తన ఫిట్‌నెస్‌పై ఎలాంటి ప్రశ్నలు లేవని కోటక్ అన్నారు. అయితే, "ఆడటం లేదా ఆడకపోవడం గురించి నేను సమాధానం ఇవ్వగలను కానీ," అని కోటక్ చెప్పారు. ఫిబ్రవరి 19న ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీ వంటి ముఖ్యమైన ఈవెంట్‌లకు ముందు షమీకు సరైన ప్రణాళికను రూపొందించేందుకు కెప్టెన్ సూర్యకుమార్, కోచ్ గౌతమ్ బాధ్యత వహిస్తారని ఆయన తెలిపారు. గతేడాది ఫిబ్రవరిలో షమీకి చీలమండ శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో, అతను ఆస్ట్రేలియా టెస్ట్ జట్టులో చేరాలని కోరినప్పటికీ, కాస్త సమయం తీసుకుని తిరిగి పూర్తి ఫిట్‌నెస్‌ను సాధించలేకపోయాడు. ఇదే సమయంలో, అతను దేశీయ క్రికెట్‌లో మంచి ప్రదర్శన కనబర్చాడు, కానీ అంతర్జాతీయ ఫార్మాట్‌లో ఆడేందుకు పూర్తి స్థాయిలో ఫిట్‌గా ఉండకపోవడం కారణంగా మొదటి రెండు టీ20లలో ఎంపిక కాకపోయాడు. కొంతమంది విమర్శకులు షమీ ఫిట్‌నెస్‌పై సందేహాలు వ్యక్తం చేసినప్పటికీ, కోటక్ షమీ ఆరోగ్యం పై పూర్తిగా సానుకూలంగా స్పందించారు. "షమీ ఫిట్‌గా ఉన్నాడు, కానీ ఎందుకు ఆడలేదు అనేది కోచ్-కెప్టెన్ నిర్ణయం," అని కోటక్ పేర్కొన్నారు. మహమ్మద్ షమీ ఇండియా తరపున అత్యంత అనుభవం కలిగిన పేసర్‌గా పేరు పొందాడు. అతని గొప్ప ఆటతీరు, కీలక సమయాల్లో బౌలింగ్ చేసిన నైపుణ్యం భారత క్రికెట్ జట్టుకు అనేక విజయాలను అందించింది. గతంలో, షమీ అనేకసారి కీలక మ్యాచ్‌లలో జట్టు విజయం కోసం తన గొప్ప పేస్ బౌలింగ్‌ను ప్రదర్శించాడు. అయితే, ఇటీవల షమీ ఆరోగ్యం కారణంగా కొన్ని సందేహాలు చెలరేగాయి. కానీ కోచ్ కోటక్ స్పష్టం చేసినట్లుగా, అతని ఫిట్‌నెస్‌కు ఎలాంటి సమస్యలు లేవని, క్రికెట్‌లో తిరిగి ఒత్తిడి వర్క్లోడ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు సరైన ప్రణాళిక ఇప్పటికే ఉంది.

## టీ20 నుంచి సంజూ శాంసన్ ఔట్



భారత్ వర్సెస్ ఇంగ్లండ్ జట్ల మధ్య మూడో టీ20ఐ మ్యాచ్ రాజ్ కోట్‌లో జరగనుంది. అయితే, ఈ మ్యాచ్ నుంచి టీమిండియా స్టార్ ప్లేయర్ సంజూ శాంసన్ తప్పుకోవచ్చని తెలుస్తోంది. అందుకు గల కారణాలు ఓసారి చూద్దాం. ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత జట్టు 2-0 ఆధిక్యంలో నిలిచింది. టీమ్ ఇండియా తన మొదటి రెండు మ్యాచ్‌లను గెలుచుకుంది. ఇప్పుడు భారత జట్టు మరో మ్యాచ్ గెలిస్తే సిరీస్ కూడా గెలుచుకుంటుంది. సిరీస్‌లో ఇరు జట్ల మధ్య మూడో మ్యాచ్ జనవరి 28 మంగళవారం రాజ్‌కోట్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో కూడా కొన్ని మార్పులు కనిపించవచ్చు. అయితే, ఈ మ్యాచ్ నుంచి సంజూ శాంసన్‌ను తొలగించే ఛాన్స్ ఉంది. ఒకవేళ సంజూ శాంసన్‌ను తొలగిస్తే మరికొందరు ఆటగాళ్లకు ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం లభించే అవకాశం ఉంది. శివమ్ దూబే, రమణదీప్ సింగ్ వంటి ఆటగాళ్లు జట్టులో ఉన్నారు. ఒకవేళ సంజూ శాంసన్‌ను తొలగిస్తే ఈ ఆటగాళ్లకు ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం లభించే అవకాశం ఉంది. దీంతో టీమిండియా బెంచ్ స్ట్రెంగ్త్ కూడా చెక్ పెట్టనుంది. శివమ్ దూబే, రమణదీప్ ఎలా రాణిస్తున్నారో తెలుసుకునే అవకాశం టీమ్ మేనేజ్‌మెంట్‌కు లభిస్తుంది.సంజూ శాంసన్ ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌ల్లో అంతగా రాణించలేదు. తొలి మ్యాచ్‌లో శుభారంభం అందించినా పెద్ద ఇన్నింగ్స్‌గా మలచలేకపోయాడు. ఆ తర్వాత రెండో మ్యాచ్‌లో పూర్తిగా ఫ్లాప్ అయ్యాడు. ఇటువంటి పరిస్థితిలో, సంజూ శాంసన్‌ని తొలగించి, అతనికి కొంత అవకాశం ఇవ్వాలి. తద్వారా అతను ఎందుకు నిరంతరం ఫ్లాప్ అవుతున్నాడో తనను తాను విశ్లేషించుకునే అవకాశం ఉంది.

## నా జాబితాలో టాప్-5 భారత క్రికెటర్లు



టీమిండియా మాజీ సెలెక్టర్, కోచ్ వెంకటేష్ ప్రసాద్ ఆదివారం తన టాప్-5 భారతీయ క్రికెటర్ల జాబితాను తాజాగా సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ జాబితాలో అతను ఆధునిక క్రికెట్ దిగ్గజాలుగా చెప్పుకునే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, ధోనీ, జస్ప్రీత్ బుమ్రా వంటి ఆటగాళ్లను చేర్చలేకపోయారు. ఎందుకంటే.. అతని అభిప్రాయంలో ప్రస్తుత కాలంలో కొంతమంది ఆటగాళ్లు నిపుణులుగా నిలిచినా, గత కాలంలో ఆటగాళ్లకు ప్రాధాన్యం ఇవ్వడం చాలా అవసరమని ఆయన భావిస్తున్నారు. ప్రసాద్ తన జాబితాను సోషల్ మీడియా వేదికగా జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో వివరించారు. వెంకటేష్ ప్రసాద్ తన జాబితాలో తొలి నాలుగు స్థానాలను సచిన్ టెండూల్కర్, కపిల్ దేవ్, సునీల్ గవాస్కర్, అనిల్ కుంబ్లేలకు ఇచ్చారు. వీరు భారత క్రికెట్ చరిత్రలో టాప్ ఆటగాళ్లని ఆయన పేర్కొన్నారు. అయితే ఐదవ స్థానంలో రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్, గుండప్ప విశ్వనాథ్ ల పేర్లను వెంకటేష్ ప్రసాద్ సంయుక్తంగా ఉంచారు. వీటితోపాటు ప్రసాద్ అనేక ప్రశ్నలకు కూడా సమాధానమిచ్చారు. ఒక అభిమాని అతనిని ఆధునిక కాలంలో గొప్ప ఆటగాళ్ల గురించి అడిగితే అందుకు విరాట్ కోహ్లీ, బుమ్రా పేర్లను చెప్పాడు. మరొక అభిమాని అతని ఫేవరెట్ ప్లేయర్ల గురించి అడిగితే, ప్రసాద్ తన అభిమాన ఆటగాళ్లను వివిధ ఫార్మాట్లలో పేర్కొన్నారు. టెస్టు క్రికెట్లో ఆస్ట్రేలియాకు చెందిన ట్రావిస్ హెడ్‌ను, వన్డేలో విరాట్ కోహ్లీని, టీ20లో హెన్రిచ్ క్లాసెన్‌ను తన ఫేవరెట్ ఆటగాళ్లుగా ఎంపిక చేశారు. వెంకటేష్ ప్రసాద్ భారత జట్టుకు ఆడిన తర్వాత కూడా సెలెక్టర్, కోచ్‌గా కూడా పనిచేశారు. ఆయన భారతదేశం తరపున 33 టెస్టులు, 161 వన్డే మ్యాచ్‌లు ఆడారు. 123 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లలో కర్నాటక జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ప్రసాద్, భారత క్రికెట్ చరిత్రలో తన ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. ప్రసాద్ తన టాప్-5 క్రికెటర్ల జాబితాలో ఆధునిక దిగ్గజాలకు చోటు ఇవ్వకపోవడం, క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే గత కాలంలో ఆటగాళ్లకు ప్రాధాన్యం ఇవ్వడం చాలా అవసరమనేది ప్రసాద్ భావన.

# తూప్రాన్ షిర్డీ సాయిబాబా ఆలయ ఆవరణ లో ఉచిత మేఘా ఆరోగ్య వైద్య శిబిరం.

**30వ తేదీ గురువారం నాడు హై కోర్ట్ సీనియర్ న్యాయవాది డాక్టర్ ఏవి స్వామి ఆధ్వర్యంలో**

**వికలాంగులకు ట్రై సైకిళ్ళు, వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ**



**తూప్రాన్, జనవరి, 28 ప్రాజబలం ప్రతినిధి :-** తూప్రాన్ పోలీస్ స్టేషన్ ముందు షిర్డీ సాయిబాబా ఆలయ ఆవరణ లో ఈ నెల 30 గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత మేఘా ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇందులో వికలాంగులకు ట్రై సైకిళ్ళు, వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ చేస్తున్నట్లు తూప్రాన్ శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ చైర్మన్, నాచారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్, గజ్వేల్, తూప్రాన్ మున్సిపల్ లీగల్ అడ్వైజర్, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం సౌత్ ఇండియా డైరెక్టర్,

హై కోర్టు న్యాయవాది డాక్టర్ ఏవి వెంకటస్వామి ఆధ్వర్యంలో అర్.వి.ఎం హాస్పిటల్ సౌజన్యం తో కలిసి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుముకుంట నర్సారెడ్డి, తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ ముదిరాజ్, రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యనిర్వాక అధ్యక్షులు తాజామాజీ సర్పంచ్ చిట్కూల మహిపాల్ రెడ్డి లు హాజరైతున్నారని తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, టానిక్ లు అందిస్తామని తెలిపారు. అందంగా గుండే జబ్బు లు ఉన్నవారికి ప్రత్యేక టెస్ట్ లు, కిడ్నీ సమస్యలు ఉన్నవారికి స్కానింగ్ లు నిర్వహిస్తామని తెలిపారు. వంటిమామిడి దగ్గర లక్ష్మక్కపల్లిలో అర్.వి.ఎం ఆసుపత్రిలో ఈ.హెచ్.ఎస్ సౌకర్యం కలదనీ, నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్సలు అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. మరిన్ని వివరాలకు హాస్పిటల్ మేనేజర్ మంచినీళ్ళ లక్ష్మణ్, గణేష్ రెడ్డి లను సంప్రదించాలని సూచించారు.



# తెలంగాణ రాష్ట్ర సిక్లగర్ (సింక్కుల)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా సర్దార్ రంజీత్ సింగ్


**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 28 :** తెలంగాణ రాష్ట్ర సిక్లగర్ సింక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా సర్దార్ రంజీత్ సింగ్ ఏకాగ్రీవంగా ఎన్నిక మంగళవారం హైదరాబాద్ లోని కిసాన్ బాగ్ ఆశా సింగ్ బాగ్ గురుద్వారా సాహెబ్ (గుడి)వద్ద తెలంగాణ సిక్లిగర్ (సిక్కుల)నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ నూతన కమిటీ అధ్యక్షునిగా సర్దార్ ఆనంద్ సింగ్ కలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లక్షెట్టిపేట కు చెందిన సర్దార్ రంజీత్ సింగ్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ సమావేశంలో తెలంగాణ 33 జిల్లాల నుంచి జిల్లా సమితి అధ్యక్షులు హాజరయ్యారు.

# వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

## పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్





**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 28:** డిజిటల్ క్లాసులలో వచ్చే ఇంగ్లీషు విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా ఉండేలా చూసుకోవాలని హెడ్ మాస్టర్ కు సూచిస్తూ, పదవ తరగతి విద్యార్థులు బాగా చదువుకొని వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం భోదించారు.

మంగళవారం మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టరు గౌతం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ డిజిటల్ తరగతులను పరిశీలించి అందులోని ఇంగ్లీషు విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా ఉండేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ కు సూచించారు. అనంతరం పిల్లలతో ముచ్చటిస్తూ సిలబస్ పూర్తయిందా అని, ఎలా చదువుతున్నారని విద్యార్థులను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. సిలబస్ లోని ఒక గణిత సమస్యను విద్యార్థులకిచ్చి చేయమని తెలుపగా, విద్యార్థులు సమస్యను చేసి కలెక్టరుకు చూపించారు. కలెక్టరు విద్యార్థులను అభినందించి బాగా చదువుకోవాలని సూచించారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, వంటగది, డైనింగ్ హాల్ ను తిరిగి పరిశీలించారు. అవసరమైన సలహాలను సూచనలను హెడ్ మాస్టర్ కు కలెక్టరు సూచించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్నాక్స్ అందించాలని ఆదేశించారు. ల్యాబ్ లోని పరికరాలను పరిశీలించి, వినియోగంలో లేని వాటిని రిప్లేస్ చేయించాలని సూచించారు. లైబ్రరీలో చదువుతున్న విద్యార్థులలో కొంత మంది చదువుతున్న ఇంగ్లీషు పాఠాన్ని తెలుగులో చెప్పమనగా, విద్యార్థులు చదివి అర్థవంతంగా వివరించగా కలెక్టరు సంతోషించి వారికి పెన్నులను బహుకరించారు. అనంతరం ప్రక్కనే ఉన్న అంగన్వాడీని సందర్శించి ఎంతమంది చిన్నారులున్నారని, వారి హాజరు రిజిష్టరును కలెక్టరు పరిశీలించారు. ఏవిధంగా చిన్నారులకు చదివిస్తున్నారని, వారికి అందించే భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. వెంటనే అక్కడే ఉన్న వెటర్నరీ ఆసుపత్రిని కలెక్టరు వెటర్నరి డాక్టరును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి నూతన్ కల్ లోని పల్లె దవఖానాను కలెక్టరు తనిఖీ చేసారు. పల్లె దవఖానాను పేద ప్రజలకు ఉపయోగపడేలా ఔట్ పేషంట్స్ శాతాన్ని పెంచాలని కలెక్టరు గౌతం ఆదేశించారు. పల్లె దవఖానాను పరీలించి, పల్లె దవఖానాను పేద ప్రజలకు ఉపయోగపడేలా ప్రచారం చేసి, ఔట్ పేషంట్ శాతాన్ని పెంచాలని డాక్టరుకు సూచించారు. పల్లె దవఖానాను పరిశీలించి ప్రతిరోజు ఔట్ పేషంట్స్ ఎంత మంది వస్తారు, గ్రామంలో జనాభా ఎంత అని డాక్టరు, ఎఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. రోజుకు సుమారుగా 35 మంది ఔట్ పేషంట్స్ వస్తారని డాక్టర్ తెలుపగా, ఓపిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. దవఖానాలోని రిజిష్టర్లను కలెక్టరు పరిశీలించి తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో డిఈఓ విజయలక్ష్మి, డిఎం అండ్ హెచ్ఓ రఘునాథ స్వామి, జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత, ఎంఆర్ఓ శైలజ, ఎంపిడిఓ వసంత లక్ష్మి, జెడ్ పి సిఈఓ కాంతమ్మ,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 28:** జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రోడ్లు మరియు భవనాల అధికారి, జిల్లా రవాణా అధికారి, ట్రాఫిక్ అదనపు డిసిపి, ఎసిపి సైబరాబాద్, కూకట్‌పల్లి, మేడ్చల్, మునిసిపల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో రహదార్లపై జరుగుతున్న ప్రమాదాలు మరియు వాటిని తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించడం జరిగినది. జిల్లాలో రహదార్లపై ప్రమాదాలు తగ్గించడానికి ట్రాఫిక్ పోలీసు వారితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్లను మరియూ ఇతర వాటాదారులను చైర్మన్ ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన పెంచడం కొరకు జనవరి నెలలో రోడ్డు భద్రత మాసోత్సవాలు జరుపుతున్నామని తెలిపారు.

# రక్షణపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 28 :** మందమర్రి ఏరియా రక్షణపై ఉన్నతాధికారులతో మంగళవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్లో మందమర్రి ఏరియా జి.ఎం జి. దేవేందర్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ అధికారి రఘు కుమార్, ఏరియా ఏ.ఎస్.ఓ. రవీందర్ ఆధ్వర్యంలో అన్ని గనులు డిపార్టు మెంట్ల సేఫ్టీ అధికారులు మరియు ఇతర ఉన్నతాధికారులతో సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎల్లప్పుడు రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించాలని అధికారులకు సూచించారు. పని స్థలాలను నిషితంగా పరిశీలించిన అనంతరమే విధులు నిర్వహించడం మంచిదని అన్నారు. సూపర్వైజర్లు పక్కాగా పని స్థలాలను పరిశీలించాలని అన్నారు. అంతేకాకుండా గత సంవత్సరంలో జరిగిన యాక్సిడెంట్ మీద, ఎస్.ఏం.పి మీద ప్రిపరేషన్ అండ్ ప్లాన్, ఐ.ఎస్.ఓ ప్రిపరేషన్, పి.ఎం.ఈ టార్గెట్ గత సంవత్సరంలో పెండింగ్ లో ఉన్న వాటి గురించి చర్చించారు. డైరీ రెగ్యులర్ గా వ్రాయడం గూర్చి ఇంకా రక్షణ విషయాలను గురించి క్షుణ్ణంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఒ.టూ.జి.ఎం విజయ ప్రసాద్, మందమర్రి ఏరియా అన్ని గనుల సేఫ్టీ ఆఫీసర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మిస్సైన బాలుడిని ఇంటికి చేర్చిన పోలీసులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 28:** మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముండే నారాయణరెడ్డి కుమారుడు తంగిళ్ళ సాత్విక్ పదవ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సాయంత్రం సమయంలో ట్యూషన్ కి వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లిన సాత్విక్ తిరిగి రాకపోవడంతో. తల్లిదండ్రులు భయాందోళనలకు గురై సోమవారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా తక్షణమే పోలీసు అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి మరియు బ్లూ కోర్స్ సిబ్బందితో వెతికాసాగారు. పోలీస్ అధికారులు బాబు వివరాలతో సోషల్ మీడియాలో వాట్సాప్ గ్రూపులో పంపించగా. మంచిర్యాల పట్టణంలోని ఆటో యూనియన్ సోషల్ మీడియాలోని వచ్చిన కథనాన్ని చూసి బాబుని గుర్తుపట్టి సోమవారం రోజు సుమారు రాత్రి 2 గంటలకు పోలీస్ అధికారులకు అప్పగించడంతో వారి తల్లిదండ్రులకు బాబుని క్షేమంగా అప్పగించినట్లు ఎస్.ఐ శివనీతి రాజశేఖర్ తెలిపారు.

# సామాజిక కార్యకర్త ముసుగులో బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న సాబీర్ ఆలిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 28** సామాజిక కార్యకర్త ముసుగులో అనేక బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న సాబీర్ ఆలీ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో గల ప్రెస్ క్లబ్ భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ సాబీర్ అలీ బ్లాక్మెయిల్ చేస్తూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నీరుగారిస్తున్నారని అన్నారు. దళితులకు రక్షణ కవచంగా ఉన్న చట్టాన్ని బ్లాక్ మెయిల్ చేసే వ్యక్తులు వల్ల నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో క్లినికల్ ట్రయల్స్ పేరుతో కంపెనీ వారిని బ్లాక్మెయిల్ చేసి లక్షల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. దళితులకు గిరిజనులకు రక్షణగా ఉన్న చట్టం ను బ్లాక్ మెయిలర్ సాబిర్ ఆలీ లాంటి వ్యక్తులు బ్లాక్ మెయిల్ చేసి బాధితులకు అన్యాయం చేస్తున్నారని వీరిపై కూడా ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఉన్నత అధికారులను కోరారు. ఈ సమావేశంలో కెపిహెచ్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ నాయకులు కనకం చందు, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్యాపేట ప్రజాబలం ప్రతినిధి** సూర్యాపేటలో కొత్త బస్టాండ్ వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. అభినయ్ మాట్లాడుతూ ... ఇందిరాగాంధీ పై, తెలంగాణ గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బ్యాంకుల వద్ద పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు ఉండాలి:: అదనపు ఎస్పీ డి.చంద్రయ్య

### బ్యాంకు బ్రాంచీలు, ఏటిఎం భద్రతా ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు ఎస్పీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి- 28: (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే బ్యాంకు బ్రాంచీలు, ఏటిఎం సెంటర్ లో వద్ద భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలని అదనపు ఎస్పీ డి.చంద్రయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు ఎస్పీ డి.చంద్రయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో బ్యాంకు బ్రాంచీలు, ఏటిఎం భద్రతా ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ డి.చంద్రయ్య మాట్లాడుతూ, బ్యాంకులు ,ఏటీఎం కేంద్రాల వద్ద ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ఉత్తమం అని అన్నారు. బ్యాంకు బ్రాంచ్, ఏటిఎం కేంద్రాలు నిర్దేశిత భద్రత ప్రమాణాల పాటించాలని సూచించారు.

ప్రతి బ్యాంక్ బ్రాంచ్ వద్ద ఎలక్ట్రానిక్ అలారం సిస్టం అందుబాటులో ఉండాలని, బ్యాంకు కార్యాలయాలు, ఏటిఎం సెంటర్ వద్ద తప్పనిసరిగా పని చేసే సీసీ కెమెరాలు ఉండాలని ఎస్పి పేర్కొన్నారు. ఏటీఎం సెంటర్ లోపల మాత్రమే కాకుండా బయట కూడా సీసీ కెమెరాలు ఉండాలని అన్నారు . ఏటిఎం సెంటర్ వద్ద సెక్యూరిటీ గార్డ్ లను అప్రమత్తంగా ఉండాలని, చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని అదనపు ఎస్పీ తెలిపారు.బ్యాంకుకు సంబంధించి క్యాష్, గోల్డ్ లాకర్స్ తాళాలు డూప్లికేట్ ఉండకుండా చూడాలని అన్నారు. బ్యాంకు కార్యాలయంలో స్టేషనరీ రూమ్, డైనింగ్ మొదలగు అన్ని రకాల రూమ్ లను క్లోజ్ చేయాలని అన్నారు. బ్యాంకు వద్ద భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అతను భద్రత వ్యవహారాలు తప్ప మిగిలిన ఎటువంటి పనులు చేసేందుకు వీలు లేదని అన్నారు.బ్యాంకులలోకి ఎటువంటి ప్రమాదకరమైన వస్తువులు, ఆయుధాలు అనుమతించడానికి వీలులేదని అన్నారు. హెల్మెట్, మాస్క్ వంటివి బ్యాంకులలో నిషేధించాలని అన్నారు. బ్యాంకు వద్ద ఏదైనా సమస్య వస్తే అలారం సిస్టం నుంచి నేరుగా పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తామని అదనపు ఎస్పీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, బ్యాంక్ కంట్రోలర్స్, బ్యాంక్ మేనేజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి లో ఛైర్మెన్ గా తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న రాజేశ్వరరావు - ఘనంగా సన్మానించిన స్థానిక ప్రజలు.



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి** జనవరి 28జమ్మికుంట పట్టణంలోని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలకు స్పందించి సకాలంలో పరిష్కరించి పట్టణ అభివృద్ధికి తోడ్పడి, ప్రజల మనసులో జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మెన్ గా తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న తక్కల్లపెల్లి రాజేశ్వరరావు ను మంగళవారం తన నివాసంలో ప్రజలు, సన్నిహితులు,అభిమానులు, పలు వార్డుల పెద్దమనుషులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు చైర్మెన్ గా సేవలందించి ప్రజల మన్ననలు పొందారాని పట్టణ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నాడని కొనియాడారు.పట్టణంలోని ముప్పై వార్డులో ప్రతి గల్లీలో సిసి రోడ్లు,డ్రైనేజీలు నిర్మించి, త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటింటికి నల్ల కలెక్షన్ ఇచ్చి నీటి సౌకర్యం కల్పించారని తెలిపారు.ఐదు సంవత్సరాలుగా పట్టణ ప్రజలకు ఎంతో సేవ చేశారాని ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో భూపతి సంతోష్, నరసన్న, రాజగోపాల్, సతీష్, చందు, రమేష్,ఋషి, సాగర్, సంపత్,గంగన్న,అశోక్, కిరణ్,చారి,రమేష్,జగదీశ్వర్, రామ్మూర్తి, రామన్న, ఎల్లయ్య,చిరంజీవి,రవి,మహేష్ మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉప కేంద్రం సందర్శించి వైద్యజిల్లాఆరోగ్యశాఖ అధికార



**రాజన్న సిరిసిల్ల జిల్లా,జనవరి 28, (ప్రజాబలం ప్రతినిధి)** కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత జిల్లాలోని ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించినారు రాజన్న సిరిసిల్ల జిల్లాలో బొప్పాపూర్ ఆరోగ్య ఉప కేంద్రం సందర్శించి వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ఆరోగ్య కార్యక్రమాలలో లక్ష్యాలను సాధించి జిల్లాని ముందు భాగంలో ఉంచాలని సూచించినారు. వీర్న పల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఆరోగ్య శిబిరము నిర్వహించి బాలికలకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగినది. బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేస్తూ వ్యక్తిగత పరిశుభ్రతలో భాగంగా దుస్తులు శుభ్రంగా ధరించాలని,తడి ఆరిన బట్టలను మాత్రమే ధరించాలని, ఒకవేళ తడి బట్టలు ధరించినచో దురద అంటువ్యాధి సోకే ప్రమాదం ఉందని,ఈవ్యాధి ఒకరి నుంచి ఒకరికి వచ్చే అవకాశం ఉందని, అలాగే తలను శుభ్రంగా దువ్వ కొననియెడల పేను లాంటి(పెడిక్లోసిస్) అంటువ్యాధి ఒకరి నుంచి ఒకరికి ప్రజలునని, బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతలో భాగంగా బహిష్టు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.కౌమార దశలో వయసు ప్రకారము శరీరక బరువు, పెరుగుదల ఉండాలని, రక్తహీనత లేకుండా సమతుల ఆహారం భుజించాలని ఈ సందర్భంగా బాలికలకు అవగాహన కల్పించినారు. వసతి గృహ పరిసరాలను వంటగదిని, ఆహార పదార్థాలను పరిశీలించినారు. ఈ సందర్భంగా వంట మనుషులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించినారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సారియా, డీడియం కార్తీక్, సూపర్వైజర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# కొలువుదీరిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం

### ఫలించిన ప్రణవ్ వ్యూహం,కమిటీ నియామకంపై తనదైన శైలిలో వ్యూహరచన

### - కమిటీకి సహకరించిన మంత్రులు

### ఉత్తమ్,పొన్నం,తుమ్మల,ఇంచార్జి ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపిన పాలకవర్గం.

### - రైతులకు,ప్రభుత్వానికి వారధిగా ఉండాలని ప్రణవ్ సూచన.



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజా బలం ప్రతినిధి** జనవరి 28ఎప్పుడు ఎప్పుడా అనీ ఎదురుచూస్తున్నటువంటి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం మంగళవారం రోజున పదవి బాధ్యతలు స్వీకరించారు.ఆసియా లో రెండవ అతిపెద్ద మార్కెట్ గా పేరుగాంచిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం కొలువుదీరింది.జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి డి.ప్రకాష్ ఈ కార్యక్రమానికి హాజరై పదవీస్వీకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.అనంతరం మార్కెట్ చైర్మన్ గా పుల్లూరి స్వప్న-సదానందం,వైస్ చైర్మన్ ఎర్రంరెడ్డి సతీష్ రెడ్డి,డైరెక్టర్లుగా కామిడి శ్రీపతి రెడ్డి,నల్లగోని సతీష్,మాదాసి సునీల్,నాయినేని రాజేశ్వరరావు,తాళ్లపల్లి శ్రీనివాస్,ఎగ్గేటి సదానందం, మనుపటి సురేష్,గడ్డం దీక్షిత్, ఉప్పల శ్రీనివాస్ రెడ్డి,ఎండి రషీద్ పాష,కందల తిరుపతి,దొడ్డ శ్యామ్ కుమార్,కటంగూరి శ్రీకాంత్ రెడ్డి నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీకి ప్రణవ్ అభినందనలు తెలియజేశారు.రైతులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ,రైతు సమస్యలే ప్రధాన అజెండాగా ముందుకు వెళ్లాలని,మార్కెటింగ్ వ్యవస్థ పై మరింత నమ్మకం కలిగించేలా పాలకవర్గం పనిచేయాలని మార్కెట్ కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.



రైతుల సంక్షేమానికి కృషి చేస్తా పుల్లూరి స్వప్న సదానందం

తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు మరింత సేవ చేస్తానని నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న-సదానందం తెలిపారు. భాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ లో న్యాయం చేస్తారని,నాపై నమ్మకం ఉంచి ఈ పదవీ బాధ్యతలు ఇచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా అద్యక్షుడు మానకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేషం గ్రేడ్ టూ కార్యదర్శి రాజా,మార్కెట్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలిలిప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి.

### 10వ తరగతి విద్యార్థుల ప్రేరణ, శిక్షణ కార్యక్రమంలో. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





**పజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని పరీక్షలకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో ఎస్సీ, బీసీ వసతి గృహాల పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ, శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పదవ తరగతి విద్యార్థులు భయం వీడి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. పరీక్షలకు రానున్న రెండు నెలలు కీలకమని,సమయం వృధా చేయకుండ మీ కలలను నిజం చేసుకోవడానికి కృషి చేయాలనీ కోరారు. ఇప్పటికే సిలబస్ పూర్తయినందున ప్రత్యేక తరగతులకు వందశాతం విద్యార్థులు హాజరు కావాలని అన్నారు. సబ్జెక్టుల వారిగా విద్యార్థుల సందేహాలను సంబంధిత ఉపాధ్యాయులు నివృత్తి చేయాలని సూచించారు.గత సంవత్సర 10వ తరగతి ప్రశ్నాపత్రాలను పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయడం, చదవడం ప్రాక్టీస్ చేయాలని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మీకు అండగా ఉంటారని, చదువులో క్రమశిక్షణను పాటిస్తూ నిబద్ధతతో లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.ఆరోగ్యాన్ని, మానసిక శక్తిని కాపాడుకోవాలని, ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి, జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని సూచించారు.పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా యంత్రాంగం ప్రోత్సకాలను అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.

అంతకుముందు విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల తీరును అధికారులు, ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు,ఎస్సీ,బీసీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, రాజేశ్వర్ గౌడ్, వార్డెన్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

# కడియం శ్రీహరి అంతు చూస్తా ఎమ్మెల్యే రాజయ్య

జనగామ స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. నా నోటికాడి బుక్కను గుంజుకొని తిన్న వ్యక్తి కడియం శ్రీహరి. కడియం శ్రీహరి అంతు చూసే వరకు నిద్రపోను. నియోజకవర్గంలో అభివృద్ధి ఏమాత్రం లేదు. ఉన్నది అవకాశవాదం మాత్రమే ఉంది. పార్టీ మారిన పదిమంది కుక్కిన పేనులా ఉంటే. కడియం మాత్రం కుమ్మరి పురుగుల తిరుగుతున్నాడు.

కడియం పప్పులు కాంగ్రెస్ లో ఉడకవు. పాత రోజులు మర్చిపో.. అక్రమ కేసులు పెడితే సహించేది లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిమయమైంది. మంత్రులు ఎవరికి వారే దుకాణాలు తెరుచుకున్నారు. బట్టి విక్రమార్క సతీమణి సైతం..వసూళ్లు కొనసాగిస్తుంది. క్యాబినెట్ మొత్తం తోడుదొంగలై.. రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని అన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు
సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర అభినందనీయం
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
గత ప్రభుత్వంలో ఉద్యోగులకు న్యాయం
నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత రెడ్డి
మెరుగైన పిఆర్సి ఇచ్చిన ఘనత కేసీఆర్ దే
శాసన మండలి సభ్యులు సేరి సుభాష్ రెడ్డి
ప్రజల ఆకాంక్షల మేరకు పోరాడిన ఏకైక సంఘం టీఎన్జీవో
టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవి ప్రసాద్
మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలి
టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్







**మెదక్ నియోజకవర్గం జనవరి 28 ప్రజాబలం ప్రతినిధి :-** ఉద్యోగుల అన్ని రకాల సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించాలని పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం మరియు డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక ఎంతో మనోవేదనకు గురవుతున్నారని వారి పట్ల కనికరంతో ప్రభుత్వం వ్యవహరించాలని, ఉద్యోగుల వయోపరిమితి పెంపు అని ఊహాగానాలు వస్తున్న తరుణంలో పెంపు ఆలోచన ఉన్నట్లయితే తక్షణమే విరమించుకోవాలని, పాత పెన్షన్ విధానం అమలు కోసం, ఆదాయపు పన్ను పరిమితి పెంపు కోసం కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పార్లమెంటులో గళం విప్పి నా వంతు ప్రయత్నిస్తానని అన్నారు. అంతకుముందు కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వర్గాల ఉద్యోగులు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని ఉద్యోగుల చేయుతతోనే జిల్లా అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతుందని జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో ఓటింగ్ శాతం రాష్ట్రంలోనే మెదక్ జిల్లా అగ్రా స్థానంలో నిలిచిందని అన్నారు, ఉద్యోగులు ఎవరి ఒత్తిడికి తలవగ్గని విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలవుతున్నాయని అందుకు కారణమైన ఉద్యోగులను అభినందించారు. మునుముందు కూడా జిల్లా యంత్రాంగానికి సహకరించుకుంటూ జిల్లా అభివృద్ధికి దోహదపడాలన్నారు, నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీతా రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో టీఎన్జీవో కీలక పాత్ర పోషించిందని గత ప్రభుత్వంలో ఉద్యోగులకు అన్ని రకాల న్యాయం జరిగిందని, సచివాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో స్వయంగా కెసిఆర్ గారి టీఎన్జీవో సంఘాన్ని కీర్తించిన సంఘటన గుర్తు చేశారు. శాసనమండలి సభ్యులు శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి అందజేసి ముఖ్యమంత్రి ఉద్యోగులను కడుపులో పెట్టుకొని చూసుకున్నారని అన్నారు. అంతకుముందు టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవి ప్రసాద్ మాట్లాడుతూ టీఎన్జీవోల సంఘం ఉద్యోగుల హక్కుల పరిరక్షణ సంక్షేమమే కాకుండా ప్రజల ఆశయాల ఆకాంక్షల మేరకు పోరాడిన ఏకైక సంఘం టీఎన్జీవో అన్నారు. జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఉద్యోగుల,నిరుద్యోగుల, విద్యార్థుల మరియు ప్రజల ఆకాంక్షల మేరకే జిల్లాకు సంబంధించి స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో మెదక్ జిల్లాను రాజన్న జోన్ నుండి చార్మినార్ జోన్ కు మార్చాలని, నీటిపారుదల శాఖ సర్కిల్ కార్యాలయాన్ని ఈ ఎన్ సీ ఇరిగేషన్ గజ్వేల్ యూనిట్ నుండి సి ఈ ఇరిగేషన్ సంగారెడ్డి యూనిట్కు అదేవిధంగా గత సంవత్సరం జిల్లా నుండి సిద్దిపేట జిల్లాకు తరలి వెళ్లిన ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ కార్యాలయాన్ని తిరిగి వెనక్కు తేవాలని ప్రధాన మూడు తీర్మానాలు రాష్ట్రానికి సంబంధించి నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని, 317 జీవో ప్రకారం సుదూర ప్రాంతానికి బదిలీ అయిన ఉద్యోగులను న్యాయం చేకూర్చాలని, పెండింగ్ బిల్లులు, కరువు భత్యం ఇతర బకాయిలు మరియు ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగుల జీతభత్యాలు వెంటనే చెల్లించాలని, ఆదాయపు పన్ను పరిమితి 10 లక్షలకు పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఏడు తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదింపజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మినికే రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, పూర్వపు మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నూతన మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు శ్యామ్ రావు, జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఫణి రాజ్, ఫజలుద్దీన్, ఎం కె టి అర్షద్, రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు, పోతురాజు శంకర్, శివాజీ, కిరణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి నర్సింలు, క్రీడల కార్యదర్శి గోపాల్, కార్యవర్గ సభ్యులు మరియా, సతీష్, సలావుద్దీన్, మెదక్ నర్సాపూర్ రామయంపేట్ తూప్రాన్ అల్లాదుర్ ఏడుపాయల వనదుర్గ మరియు చేగుంట యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు రామా గౌడ్, శేషాచారి, ప్రభాకర్, శంకర్ గౌడ్, ధర్మాచందర్, సూర్య శ్రీనివాస్, రాకేష్, నిఖిల్ శ్రీనివాస్, ప్రశాంత్, విజయ్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ కార్యదర్శి శేఖర్, వెటర్నరీ ఫోరం కార్యదర్శి లింగమూర్తి, మెడికల్ ఫోరం కార్యదర్శి మంజుల, గ్రంథాలయ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు శంకర్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఫోరం జిల్లా అధ్యక్షులు సాయి యాదవ్, ప్రణయ్ శివరాం, తులసి రామ్, మహేందర్, విక్రమ్ స్వామి, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## మెదక్ నియోజకవర్గం లోని రోడ్ల మరమ్మత్తులకు 15కోట్లు మంజూరు కు కృషి చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ గారికి ధన్యవాదములు.

హాఫిజ్ మొల్సాబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మెదక్.



**మెదక్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి:**మెదక్ నియోజకవర్గం లోని రోడ్లు మరమ్మత్తులకు 15కోట్లు మంజూరు కు కృషి చేసిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు గారికి మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ ధన్యవాదములు తెలియ చేశారు, అయన విలేకరుల సమావేశం లో మాట్లాడు తు మెదక్ నియోజకవర్గం అభివృద్ధి కి ఎమ్మెల్యే గారు ఎంత గానో కృషి చేస్తున్నారని అయన తెలిపారు దానికి నిదర్శనం మే 15కోట్లు మంజూరే అని అయన అన్నారు, నిధులు మంజూరు చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి, పంచాయతీ రాజ్ శాఖ కు కృషి చేసిన రోహిత్ రావు గారికి అలాగే నిధులు మంజూరికి సహకారం చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు శ్రీమతి కొండ సురేఖ గారికి జిల్లా మంత్రి వర్యులు దామోదర్ రాజానర్సింహ గారికి బ్లాక్ కాంగ్రెస్ తరపు హాఫిజ్ మొల్సాబ్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, రాబోయే 4సంవత్సరాల కాలం లో ఎమ్మెల్యే రోహిత్ రావు గారి ఆధ్వర్యంలో మెదక్ నియోజకవర్గం అభివృద్ధి పథం లొ దూసుకు పోతుందని హాఫిజ్ మొల్సాబ్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల రవి, అశోక్ రెడ్డి, మంగ మోహన్ గౌడ్, ముజీబ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడుతున్న ఏఈ ని ప్రశ్నించిన జర్నలిస్టుపై దురుసు ప్రవర్తన

ఏఈ ని సస్పెండ్ చేయాలనీ జర్నలిస్ట్ ల డిమాండ్





**ప్రజాబలం కొల్చారం మండలం జనవరి 28** కొల్చారం మండలంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ అవినీతికి అడ్డు అదుపులేకుండా పోయింది.స్థానికంగా పనిచేసే అధికారులు కూడా ఆయనకే ప్రాధాన్యం ఇస్తు న్నారు. దీనికితోడు ఆ ఏఈ రెండేళ్ల ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేయడం బాగా కలిసిస్తోంది. ప్రతి పనికి రేటు కట్టి వసూలు చేస్తున్నాడు. ఏ పని అయినా ఈయన రేటు కుదిరించిన జరుగుతుందన్న ఆరోపణలున్నాయి.అందుకను గుణంగానేఇదే మండలంలో పనిచేస్తున్న మరో లైన్మన్ను ఇటీవల బదిలీ చేశారు. అయితే అతను అక్క డికీ వెళ్లకుండా పాత స్థానంలోనే పనిచేస్తూ అవినీతి అక్ర మాలకు పాల్పడుతున్నాడు.ఈయనతో ఓ అధికారి కుమ్మక్కైవినియోగదారుల నుంచి వసూళ్లకు పాల్పడుతు న్నట్టు సమాచారం. ఆ లైన్మన్ ఓ రైతు నుంచి ట్రాన్స్ ఫార్మర్ కోసం రూ.15 వేలు తీసుకున్నట్టు తెలిసింది. అయితే ఆ సొమ్ము సరిపోదని రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్టు సమాచారం. అంత సొమ్ము ఇచ్చుకోలేని రైతు స్థానిక ప్రజాప్రతినిధి వద్దకు వెళ్తానని చెప్పడంతో రైతు దగ్గర నుంచి లైన మన్ జారుకున్నట్టు తెలిసింది.ఇంత జేస్తు అవినీతికి పాల్పడుతున్న ఈ అధికారి ఏఈ అహ్మద్ అలీ రెండు రోజుల క్రితం ఉన్న తాధికారుల నుండి ఉత్తమ అవార్డు అందుకున్నాడు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ అక్రమాలకు పాల్పడుతు ఆఫీస్ లోనే దర్జాగా నిద్రిస్తున్న ఏఈ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.విషయం తెలుసుకుని న్యూస్ కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్ట్ రామకృష్ణ ను బూతులు తిడుతూ చేయి చేసుకున్న ఏఈ పై చట్టపరమైన చర్య తీసుకోవాలని పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## అక్రమ వలసదారులపై భారత్‌తో చర్చలు: డొనాల్డ్ ట్రంప్



వాషింగ్టన్ జనవరి 28 : అక్రమ వలసదారులపై భారత్‌తో చర్చలు సాగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలియజేశారు. 'ఏది సరైన పనో' ప్రధాని నరేంద్ర మోడీ అదే చేస్తారని అన్నారు. ఫ్లోరిడా నుంచి జాయింట్ బేస్ ఆండ్రూస్‌కు తిరుగు ప్రయాణంలో ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడినప్పుడు ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో వైట్ హౌస్‌ను సందర్శించే అవకాశం ఉందని కూడా ఆయన ప్రకటించారు. విడిగా ఉభయ అధినేతల మధ్య ఫోన్ కాల్ గురించిన ఒక నివేదికను వైట్ హౌస్ చదువుతూ, మోడీతో ట్రంప్ 'ఉత్పాదక' ఫోన్ కాల్ చేశారని, భారత్, యుఎస్ మధ్య 'న్యాయమైన' ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు, ప్రగాఢ సహకారం దిశగా సాగాలని ట్రంప్ కోరారని తెలియజేసింది.కాగా సోమవారం ఫ్లోరిడా రిట్రీట్‌లో హౌస్ రిపబ్లికన్లతో అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ, అమెరికాకు 'హాని కలిగించే' దేశాలపై యుఎస్ టారిఫ్‌లు విధించగలదని చెప్పారు. ఆయన ఈ సందర్భంగా అధిక టారిఫ్ దేశాలుగా చైనా, ఇండియా, బ్రెజిల్‌లను ప్రస్తావించారు. 'మనకు నిజంగా హాని కలిగిస్తున్నారని భావించే బాహ్య దేశాలు, బాహ్య వ్యక్తులపూ మనం టారిఫ్‌లు విధించబోతున్నాం. ఇతరులు ఏమి చేస్తున్నారో చూడండి. చైనా భారీగా టారిఫ్‌లు విధిస్తుంటుంది. భారత్, బ్రెజిల్, అనేక ఇతర దేశాలు కూడా. కనుక మనం అమెరికా ఫస్ట్ అనే విధానాన్ని పాటించబోతున్నందున దానిని ఇక ఎంత మాత్రం జరగనివ్వం' అని ఆయన చెప్పారు. ఇది ఇలా ఉండగా, తమ ఫోన్ కాల్‌తో ఉభయ అధినేతలు మోడీ యుఎస్ పర్యటన ప్లాన్ల గురించి కూడా చర్చించారని వైట్ హౌస్ ఆ నివేదికలో తెలియజేసింది. ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడినప్పుడు 'అక్రమ వలసదారులను తిరిగి తీసుకోవడానికి ఆయన (మోడీ) అంగీకరించారా' అని ట్రంప్‌ను ప్రశ్నించారు. 'ఆయన (మోడీ) ఏది సరైనదో అదే చేస్తారు.మేము చర్చించుకుంటున్నాం' అని ట్రంప్ తెలిపారు. 'నేను ఆయనతో సోమవారం ఉదయం సుదీర్ఘ ఫోన్ కాల్ జరిగింది. ఆయన వచ్చే నెల, బహుభా ఫిబ్రవరిలో వైట్ హౌస్‌కు రానున్నారు. మాకు భారత్‌తో ఎంతో మంచి అనుబంధం ఉంది' అని ట్రంప్ ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో చెప్పారు. సోమవారం మోడీతో జరిపిన ఫోన్ కాల్‌పై ఒక ప్రశ్నకు అధ్యక్షుడు ఆ విధంగా సమాధానం ఇచ్చారు. ప్రధానితో ఫోన్ కాల్ వివరాల గురించి విలేకరులు ప్రశ్నించినప్పుడు 'మోడీతో ఫోన్ కాల్‌లో) ప్రతిదీ ప్రస్తావనకు వచ్చింది' అని ట్రంప్ సమాధానం ఇచ్చారు. ట్రంప్ 2.0 సమయంలో యుఎస్‌కు ప్రధాని మోడీ తొలి పర్యటన ఆ ఫోన్ కాల్‌లో ఖరారైంది. అధ్యక్షుడుగా ట్రంప్ చివరి విదేశీ పర్యటన ఆయన మొదటి హయాంలో భారత్‌లో జరిగింది.

## స్నేహితుల ప్రాణాలు తీసిన ఓవర్ స్పీడింగ్

హైదరాబాద్ కొత్త ప్లైఓవర్ పై రోడ్డు ప్రమాదం

ఎలక్ట్రిక్ పోల్ ను ఢి కొట్టి......ఢీవైడర్ ను ఢీ కొట్టిన బైక్

హైదరాబాద్ బహదూర్ పూరా ప్లై ఓవర్ పై రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన బైకు అదుపు తప్పి విద్యుత్ పోల్ ను ఢీకొంది. తరువాత డివైడర్ ను ఢీకొంది. ఘటనలో ఇద్దరు మైనర్లు స్పాట్ లో ప్రాణాలు కోల్పోయారు. మరో మైనర్ బాలుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. అతడిని హుటాహుటిన ఆసుపత్రి తరలించారు. మార్గ మద్య లో ప్రాణాలు విడిచాడు. బహదూర్ పూరా కు చెందిన మైనర్లు గా గుర్తించారు. మాస్ ఖాద్రీ, మహ్మద్ అహ్మద్ ఇంట్లో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి. చెట్టంత ఎదిగిన కొడుకులను కోల్పోవడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. బహదూర్ పూరా నుండి ఆరంఘర్ వైపు కొత్త ప్లై ఓవర్ పై బైక్ పై వెళుతున్న సమయంలో ఘటన జరిగింది. శివరాంపల్లి సమీపంలోకి రాగానే ఎలక్ట్రిక్ ఫోల్ ను ఢి కొట్టింది. మితిమీరిన వేగం......ట్రిబుల్ రైడింగ్ గే ప్రమాదానికి కారణమని పోలీసులు అంటున్నారు. అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com